


ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16

ఆదివారం 7 జనవరి 2018

నేడే రాజమహేంద్రవరంలో ముత్యాల ముగ్గుల పోటీ

"ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు"... రాజమహేంద్రవరంలో ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభమవుతాయి. సంకాంత్రి సందర్భంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీకి మహిళలందరూ ఆహ్వానితులే.. **- వివరాలకు.. (16వ పేజీలో చూడండి..)**



కాకినాడలో శనివారం జరిగిన ముగ్గులపోటీలో ప్రథమబహుమతి పొందిన ముగ్గు ..చిత్రమాలిక..8లో

ముగ్గులు..సంస్కృతికి ప్రతిబింబాలు!

ఏబీఎన్,ఆంధ్రజ్యోతి సంక్రాంతి ముత్యాలముగ్గుల పోటీల్లో కాకినాడకార్పొరేషన్ కమిషనర్ శివపార్వతి

కాకినాడ (ఆంధ్రజ్యోతి) జనవరి 6: ముగ్గులు భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలని, ముగ్గు వేయడంలోనే మహిళ సహనం, ఓర్పు తెలుస్తుందని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.శివపార్వతి అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు.. ఆధ్వర్యంలో కాకినాడలో శనివారం ఘనంగా జరిగాయి. కాకినాడ మెక్లారిన్X హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన పోటీలకు కమిషనర్ శివపార్వతి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే ధైర్యంగా బయటకు వచ్చి ఆయా పోటీల్లో తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించాలన్నారు. అప్పుడే వారిలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభ బయటపడుతుందన్నారు. ఆంధ్రజ్యోతి కాకినాడ బ్రాంచిX మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు **(మిగతా 15లో)**



ముగ్గులపోటీలో ప్రథమబహుమతి సాధించిన పి.ఆదిశ్రీకి బహుమతి అందజేస్తున్న కార్పొరేషన్ కమిషనర్ శివపార్వతి

సీఎం పడే కష్టానికి..

మీ ఓటుతో మద్దతివ్వండి

అధికారుల చుట్టూ ప్రజలు తిరగక్కర్లేదు ☆ భూగర్భ డ్రైనేజీలో 'తూర్పు' పైలట్ ప్రాజెక్టు

జనవరి నెలాఖరునాటికి 'తూర్పు'లో 3.5 లక్షల ఎల్ఈడీ బల్బులు



ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ

రాష్ట్రం కోసం, ప్రజల కోసం అహర్నిశలూ కష్టపడుతున్న సీఎం చంద్రబాబును మళ్లీ సీఎం చేయాలని పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు కష్టానికి తగిన ప్రతిఫలం.. మళ్లీ ఓటు వేయడమేనన్నారు. శనివారం ప్రత్తిపాడులో జరిగిన జన్మభూమి-మా ఊరు బహిరంగ సభలో లోకేష్ మాట్లాడారు. గతంలో మాదిరిగా సమస్యలపరిష్కారానికి ప్రజలు అధికారుల చుట్టూ తిరగక్కర్లేదని, ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్నారన్నారు. జిల్లాలో అధికారులు కూడా బాగా పనిచేస్తున్నారని కితాబిచ్చారు. రాష్ట్రం విడిపోయాకా, పరిపాలనకు ఆఫీసుకానీ, ఉండటానికి ఇల్లుకానీ లేకపోయినా ఆరు నెలలు బస్సులోనే బసచేసి పట్టుదలగా పాలన సాగించిన చంద్రబాబు కష్టాన్ని అందరూ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 3.5 లక్షల ఎల్ఈడీ బల్బులను ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమన్నారు. 2019కి రాష్ట్రంలో పంచాయతీలకు డంపింగ్ యార్డుల సౌకర్యం కల్పిస్తామన్నారు.రాష్ట్రంలో నెలాఖరునాటికి జిల్లాలో **(మిగతా 15లో)**





ప్రత్తిపాడులో జరిగిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న మహిళలు ☆మాట్లాడుతున్న మంత్రి లోకేష్ ☆ కాకినాడ రూరల్‌లో 16గ్రామాల ప్రజలకు మంచినీటి పథకం ప్రారంభం

- ☆ మంత్రి లోకేష్ ఉదయం 9 గంటలకు కాకినాడ రూరల్ మండలం పండూరులో తాగు నీటి పథకాన్ని ప్రారంభించారు. దీని ద్వారా 16 గ్రామాల ప్రజలకు తాగునీరు అందనుంది.
- ☆ 9.30కి పెద్దాపురంలో రూ.500 కోట్లతో నిర్మించిన అపర్ణ టైల్స్ ఫ్యాక్టరీని ప్రారంభించారు.
- ☆ గండేపల్లి మండలం నాయకంపల్లిలో జన్మభూమి గ్రామ సభ, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ
- ☆ జెడ్.రాగంపేటలో హౌసింగ్‌బోర్డు డైరెక్టర్ కందుల కొండయ్యదొర ఇంట్లో భోజనం
- ☆ 4.15కి ప్రత్తిపాడులో జన్మభూమి..మాఊరు గ్రామసభలో పాల్గొని 5.30కి వైజాగ్ వెళ్లారు.

ప్రజా ఉత్సవాల్లో.. ప్రముఖులకు సన్మానం





ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంలను సన్మానిస్తున్న పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి. నారాయణసామి, మంత్రి మల్లాడికృష్ణారావు , వేదికపై సన్మానగ్రహీతలు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, కవిశిఖామణి

యానాం, జనవరి 6: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో 16 ఏళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా ఉత్సవాలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పుదుచ్చేరి ముఖ్యమంత్రి, మంత్రి మల్లాడి కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, ఉన్నతాధికారులు హాజరైన ఈకార్యక్రమంలో ప్రతి ఏడాదిలాగే ఈసారి వివిధరంగాల్లో ప్రముఖులను ఘనంగా సన్మానించారు. వారిలో గాన గంధర్వుడు ఎస్పీబాలసుబ్రహ్మణ్యం, ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, సినీ డైరెక్టర్ సుకుమార్, ప్రముఖ కవి శిఖామణి, ఘంటశాల కోడలు పార్వతిరవి తదితర ప్రముఖులను సన్మానించారు. **వివరాలు..9లో**

అటు సంప్రదాయం, ఇటు అందం



కాకినాడలో ఘనంగా 'తెలుగు ప్రిన్సెస్' ఫైనల్ పోటీలు.. వివరాలు 2లో

సమాచారం

అన్నవరం



అన్నవరం సత్యదేవుని సన్నిధిలో శనివారం 570 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.6లక్షల50వేలు ఆదాయం లభించగా అన్నదానపథకానికి రూ.50వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

సత్రంవివరం	గదులు	ఖాళీలు
సీతారామసత్రం	93	14
ఓల్డ్‌సీసీ	47	8
న్యూసీసీ	47	19
ప్రకాశ్ సదన్	86	22
ఎస్‌జీహెచ్	59	10
హరిహరసదన్	140	45
సత్యనికేతన్	60	38
వనదుర్గ	12	04

- అన్నవరం

అంతర్వేది



శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్యాన్నదానానికి శనివారం 1010మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.82,345 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.19,654 వచ్చినట్టు ఆలయ ఇన్ చార్జి సహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

-అంతర్వేది

మధురపూడి విమానాశ్రయం



● **జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● **స్పైస్‌జెట్ సర్వీస్**

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.
విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

చికెన్ ధరలు

వెన్‌కాబ్(రూ.)

ఫారం	84
రిటైల్	106
విత్‌స్కిన్	154
స్కిన్‌లెస్	175

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.93
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.93

గుర్రపు పరుగు పందేలకు

సర్వం సిద్ధం



తుని/తుని రూరల్ జనవరి 6: రాష్ట్రస్థాయి గుర్రపు పరుగు, అందాల పోటీలకు తూర్పుగోదావరి జిల్లా తుని మండలం వేదికైంది. ఆదివారం ఉదయం జరిగే పోటీలకు సర్వం సిద్ధమైంది. వైఆర్‌కే స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్, యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్కెట్‌యార్డు చైర్మన్ యనమల కృష్ణుడు, ఏరియా ఆస్పత్రి కమిటీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 60 అశ్వాలు పోటీ ప్రాంగణానికి చేరుకున్నాయి. నిర్వాహకులు వీటికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. పరుగు పోటీలకు తిమ్మాపురం చెరువు గట్టుపై కిలోమీటర్ల మేర ట్రాక్‌ను తీర్చిదిద్దారు. దీనిపై ఇప్పటికే గుర్రాల యజమానులు ట్రయిల్‌రన్‌లు నిర్వహించారు.

అందాల పోటీకి ఏర్పాటు

పరుగు పందేల పోటీతోపాటు అందాల పోటీ కూడా ఇక్కడ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. దీనికిగాను చెరువు గట్టు పైభాగంలో వేదికను ఏర్పాటు చేశారు. స్టేజీ సమీపంలో చెరువులో అందాల పోటీలకు ఏర్పాట్లు జరిగాయి. అందాల పోటీల్లో పాల్గొనే అందం, ఠీవీ, రాజసాలను పోటీల్లో పరిగణనలోకి తీసుకుంటారు. 200మంది పోలీసులు, డీఎస్పీ, సీఐల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత మధ్యపోటీలు జరగనున్నాయి.

జిల్లా నుంచి భారీస్థాయిలో ప్రజాప్రతినిధులు పోటీలను తిలకించేందుకు తరలిరానున్నారు. ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, హోంమంత్రి చినరాజప్ప, ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు రానున్నారు. శనివారం సాయంత్రం పోటీల ఏర్పాట్లను మార్కెట్ యార్డు చైర్మన్ యనమల కృష్ణుడు, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పోల్నాటి శేషగిరిరావు యనమల ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు యనమల శివరామకృష్ణన్ పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.

» తరలివచ్చిన అశ్వాలు **»** తిమ్మాపురం వేదికగా పోటీలు

తరలివచ్చిన వివిధ జాతులు అశ్వాలు

పోటీల్లో పాల్గొనేందుకు లక్షలాది విలువచేసే వివిధ జాతులు, రకాల అశ్వాలు తరలివచ్చాయి. మార్వాడీ, కట్వాడికి చెందిన జాతులున్నాయి. వీటిలో పంచకల్యాణి, జెడ్‌బ్లాక్, బ్లాక్ అబ్లిక్, రెడ్ అబ్లిక్, సమన, కుమ్మేద అబ్లిక్ గర్రాబూజ, సంజాబీ రకాలున్నాయి.

వేదం అశ్వనాథం

పోటీలకు తరలివచ్చిన గుర్రాల్లో హైదరాబాద్ గండిపేట వేద పాఠశాల నుంచి వచ్చిన ఆచార్యతైజస్సు ప్రత్యేక ఆకర్షణగా లిచారు. ఒకవైపు వేదపాఠశాల నడుపుతూ మరోవైపు గుర్రపు పోటీలకు వచ్చిన ఆయన్ను పలువురు ఆశక్తిగా చూస్తున్నారు. ఆయన 9లక్షల విలువైన రెండు గుర్రాలను తీసుకురాగా ఒకటి అందాల పోటీలోను, మరొకటి పరుగుపోటీలోను పాల్గొననున్నాయి. పోటీలో గుర్రం నడిపేది కూడా వేదపాఠశాల విద్యార్థే కావడం విశేషం.

తెలుగు ప్రిన్సెస్-2018 విన్నర్ అపర్ణ

» ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్



నాగమల్లితోట జంక్షన్, జనవరి 6: మిస్‌వరల్డ్ ఆస్ట్రేలియా, మిసెస్ ఆసియా పసిఫిక్ ఆధ్వర్యంలో తెలుగు ప్రిన్సెస్ ఆధ్వర్యంలో గతనెలలో ఆడిషన్స్ నిర్వహించి 25మందిని ఎంపిక చేశారు. తెలుగు ట్రెడిషనల్ ఈవెంట్‌లో భాగంగా ఎన్‌ఎఫ్‌సీఎల్ రోడ్డు జి.కన్వెన్షన్ లో శనివారం నిర్వహించిన ఫైనల్స్ ఎంతో ఉత్కంఠగా సాగింది. ఈ కార్యక్రమానికి మిస్ వరల్డ్ ఆస్ట్రేలియా ఎష్మా వోలోడర్, మిసెస్ ఆసియా పసిఫిక్ సుధాజైన్ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ముందుగా వీరిద్దరూ ర్యాంప్‌పై క్యాట్‌వాక్ చేశారు. యాంకర్ వీజే రాకి అందరినీ ఉత్సాహపరుస్తూ ఫైనల్లో పాల్గొన్న మోడల్స్‌ను ప్రోత్సహించాడు. ఉత్కంఠకు తెరదీస్తూ ప్రకటించిన ఫైనల్స్‌లో తెలుగు ప్రిన్సెస్-2018 విన్నర్‌గా టీఎన్ఎస్ అపర్ణ టైటిల్ కైవసం చేసుకున్నారు. సెకండ్ విన్నర్‌గా వి.సంజన, మూడో విన్నర్‌గా ఎం.సాయిశ్రేష్ట, టైటిల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన అపర్ణ ఎంతో ఆనందంతో మానాన్నగారు ప్రసాద్ ఎంతోగానో ప్రోత్సహించి అన్ని విషయాలు ముందు ఉండి నడిపించడంతో నాకు ఈ విజయం సాధించగలిగానన్నారు. ఈ సందర్భంగా తెలుగు ప్రిన్సెస్ సీఈవో శిరీష మాట్లాడుతూ సేవాదృక్పథంతో చేసిన ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

జీజీహెచ్‌లో రోగి ఆత్మహత్య

» సాధారణ మరణంగా చిత్రీకరించిన సిబ్బంది

జీజీహెచ్ (కాకినాడ) జనవరి 6: కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి మనోవేదనతో తీవ్ర మనస్తాపానికి గురై శనివారం మేడపైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆసుపత్రి అధికారులకు కూడా తెలియనివ్వకుండా సిబ్బంది సాధారణ మరణంగా చిత్రీకరించి గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఇందుకు సంబంధించి మృతుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తొండంగి మండలం చోడిపల్లిపేటకు చెందిన మునసా సుబ్బారావు(44) కొంతకాలంగా పచ్చకామెర్లతో బాధపడుతున్నాడు. జబ్బు ముదిరిపోవడంతో కుటుంబీకులు అతడిని జీజీహెచ్‌కు తరలించారు. ముందుగా మెడిసిన్ విభాగ వైద్యులు సుబ్బారావును పరీక్షించి శస్త్రచికిత్స చేయాలని చెప్పి సర్జరీ విభాగానికి తరలించారు. గతనెల 19 నుంచి ఎస్2 వార్డులో అతడు చికిత్స పొందుతున్నాడు. అతడికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఈనెల 5న శస్త్రచికిత్స చేస్తామని తెలిపారు. శస్త్ర చికిత్సకు తయారు చేశాక అవసరం లేదని వైద్యులు తెలిపారు. అనంతరం సుబ్బారావు తన పరిస్థితి ఇక ఇంతేనని, మరణమే శరణ్యం అనుకుని చనిపోయేందుకు నిర్ణయించుకున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం చికిత్స పొందుతున్న వార్డు నుంచి మేడపైకి ఎక్కి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనంతరం ఎస్-2 వార్డుసిబ్బంది ఈ ఘటనను పైకి పొక్కనీయకుండా సాధారణ మరణంగా చిత్రీకరించి గుట్టుచప్పుడు కాకుండా బంధువులకు అప్పగించారు.

కిడ్నీ వ్యాధితో గిరిజన విద్యార్థిని మృతి

వై.రామవరం, జనవరి 5: రెండు కిడ్నీలు పాడై గిరిజన విద్యార్థిని మృతి చెందింది. గంగవరం మండలం బర్రిమామిడికి చెందిన సారపు అమృత సంధ్య(16) వై.రామవరం మండలం పి.యర్రగొండ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ ఏడాది(బైపీసీ) చదువుతోంది. గతేడాది నవంబరు 15న కళాశాలలో అస్వస్థతకు గురైన ఆమెను కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించామని ప్రిన్సిపాల్ ఎన్‌వీఎస్‌ఎన్.మూర్తి తెలిపారు. డిసెంబరు 1న తిరుపతి సిమ్స్ ఆసుపత్రికి తరలించామని, పరిస్థితి విషమంగా మారి మళ్లీ కాకినాడలో చేర్చినట్లు తెలిపారు. శనివారం ఆమె మృతి చెందింది. మృతదేహాన్ని అంబులెన్స్‌లో బర్రిమామిడికి తరిలించారు.

ఖననం చేసిన మృతదేహం వెలికితీత

గొల్లప్రోలు రూరల్, జనవరి 6: పదిరోజుల క్రితం ఖననం చేసిన మృతదేహాన్ని రెవెన్యూ పోలీసు అధికారుల సమక్షంలో శనివారం వెలికితీశారు. రంగరాయ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు పోస్టుమార్టం నిర్వహించారు. గొల్లప్రోలు మండలం ఏ.విజయనగరం గ్రామానికి చెందిన శివకోటి చందు ఏడేళ్ల వయస్సులోనే శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస మండలం కుప్పిలపల్లి వెళ్లిపోయాడు. అక్కడ ఉన్న డ్యాన్స్‌మాస్టర్ ఫినాయిల్ రాజువద్ద అసిస్టెంట్‌గా 25 ఏళ్ల నుంచి పనిచేస్తున్నాడు. అతడికి వివాహం కాలేదు.



ఖననం చేసిన మృతదేహాన్ని వెలికితీస్తున్న దృశ్యం

గత డిసెంబరు 25న ఇంటికి ఫోన్ చేసి డబ్బుల కోసం గొడవ అయిందని, తాను ఇంటికి వచ్చేస్తున్నానని తెలిపాడు. అదేరోజు అర్ధరాత్రి దాటిన తర్వాత చందు చనిపోయినట్లు రాజు ఫోన్ చేసి చెప్పి మృతదేహాన్ని తీసుకువచ్చాడు. 26వతేదీ సాయంత్రం మృతదేహాన్ని ఖననం చేశారు. తదనంతరం ఫినాయిల్ రాజు చందు సోదరి కాటూరి దుర్గకు ఫోన్ చేసి అభ్యంతకరంగా మాట్లాడడంతోపాటు చందు గురించి చెడుగా చెప్పడంతో అనుమానించింది. ఇదే విషయంపై జనవరి 2న గొల్లప్రోలు పోలీసులకు ఫిర్యాదు చేయగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. శనివారం ఏ.విజయనగరం శ్మశానవాటికలో ఖననం చేసిన చందు మృతదేహాన్ని గొల్లప్రోలు తహసీల్దారు వై.జయ, బంధువుల సమక్షంలో పోలీసులు వెలికితీశారు. రంగరాయ వైద్యకళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ రాజేష్ పోస్టుమార్టం నిర్వహించారు. వారిచ్చే నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని గొల్లప్రోలు ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌పోటీల్లో చినజగ్గంపేట ఉపాధ్యాయుడికి ప్రథమస్థానం

గొల్లప్రోలు రూరల్, జనవరి 6: రాష్ట్రస్థాయి సైన్స్ పోటీల్లో గొల్లప్రోలు మండలం చినజగ్గంపేట మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పిల్లి గోవిందరాజులు ప్రదర్శించిన కైటిన్ తయారు చేసి ప్రయోగం ప్రథమస్థానం పొందింది. నెల్లూరులో జరిగిన సైన్స్, మేథమెటిక్స్, అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఫర్ చిల్డ్రన్ రాష్ట్రస్థాయి పోటీల్లో పీతగుల్లల చెత్త నుంచి ప్రోటీన్(కైటీన్) సేకరించే విధానాన్ని ప్రదర్శించారు. రిసోర్స్‌మేనేజ్‌మెంట్, ఫుడ్‌ఫ్యాక్టరీ విభాగంలో ఈ ప్రాజెక్టుకు పలువురు ప్రముఖుల ప్రశంసలు అందడమేగాక తొలిస్థానంలో నిలిచింది. ప్రథమస్థానం పొందిన గోవిందరాజులకు రాష్ట్ర మునిసిపల్‌శాఖా మంత్రి పి.నారాయణ, నెల్లూరు డీఈవో శామ్యూల్, ఎన్‌సీఈఆర్‌టీ ప్రొఫెసర్ వనజాక్షి ద్వారా అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. హైదరాబాదులో ఈ నెల 7 నుంచి జరగనున్న దక్షిణభారత స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. అతడిని పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.



గోవిందరాజులకు అవార్డు అందజేస్తున్న మంత్రి నారాయణ

యానాంకు పర్యాటక వనరులు ఒక వరం: పుదుచ్చేరి సీఎం

యానాం, జనవరి 6: యానాం నియోజకవర్గానికి ఉన్న పర్యాటక వనరులు ఒక వరమని పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి అన్నారు. యానాం ప్రజాఉత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన పర్యాటకశాఖ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ బీచ్‌లోని బోట్‌హౌస్ వద్ద ఏర్పాటు చేసిన బోటును సీఎం ప్రారంభించారు. అనంతరం సహచర మంత్రులు, అధికారులతో కలిసి గౌతమి గోదావరిలో బోటుపై విహరించారు. యానాం నియోజకవర్గానికి సంబంధించి గౌతమి గోదావరి, గోదావరి మధ్యలోని ఐలాండ్ ప్రాంతాలు, మడ అడవులు పర్యాటకంగా ఒక వరమని అన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వం పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో రాష్ట్రపరంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఐలాండ్ ప్రాంతంలో విందు ఆరగించి తిరిగి ప్రభుత్వ అతిథిగృహానికి చేరుకున్నారు. పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సాంఘిక సంక్షేమశాఖామంత్రి కందస్వామి, ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్ , డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరుష్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్, పర్యాటకశాఖ డైరెక్టర్ మునుస్వామి, ఎస్పీ నితిన్ గోహ్వాల్ ఇతర అధికారులు ఉన్నారు.



పర్యాటకబోటును ప్రారంభిస్తున్న సీఎం నారాయణస్వామి

రూ.12 వేల కోట్లతో రైల్వే లైను

ఈశాన్య సరిహద్దు రైల్వే నిర్మాణ విభాగం ఇంజనీర్ సాయిబాబా

రాజానగరం, జనవరి 6: మణిపూర్‌లో నిర్మితమవుతున్న రైల్వే లైను జాతీయ అఖండతను పెంపొందిస్తుందని ఈశాన్య సరిహద్దు రైల్వే నిర్మాణ విభాగం ప్రధాన ఇంజనీర్ అంకాల సాయిబాబా పేర్కొన్నారు. గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) కళాశాలలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గైట్ అటానమస్ కళాశాల సివిల్ విభాగ అధిపతి డాక్టర్ డి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రపంచంలోని ఎత్తైన రైలు వంతెన రూపకల్పన, సవాళ్లు అనే అంశంపై శనివారం నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రూ.12 వేల 336 కోట్ల వ్యయంతో, 111 కిలో మీటర్లు పొడవు కలిగిన ఈ రైల్వే లైనులో అతిపొడవైన సొరంగం, అతి ఎత్తైన వంతెన ఉంటుందన్నారు. 53 సొరంగాలతోపాటు, 125 బ్రిడ్జిలు ఉన్న ఈ రైల్వే లైను నిర్మాణ పనులు ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఇది ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెనని, ఒకటే పొడవు ఉండే సొరంగ మార్గంలో 12 కిలోమీటర్లు దూరం రైలు ప్రయాణిస్తుందన్నారు. దీని నిర్మాణంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. 70 శాతం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, 2020 సంవత్సరం నాటికి దీనిని పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ రైల్వే లైను వల్ల భద్రతతోపాటు పర్యాటకాభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. భూకంపాలు, వర్షపాతం, ఎత్తైన పర్వత శ్రేణులు కలిగి ఉన్న ఆ ప్రాంతంలో విభిన్న పరిస్థితులను తట్టుకునే రీతిలో దీనిని డిజైన్ చేశామని చెప్పారు. అనంతరం విద్యార్థులు సందేహాలకు సాయిబాబా సమాధానాలిచ్చారు. ఉత్తమ ప్రశ్నలు అడిగిన ఇద్దరు విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కళాశాల తరపున అధ్యాపకులు, విద్యార్థులు సాయిబాబును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గైట్ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీవీ రామ్మూర్తి, డాక్టర్ పీఆర్‌కే రాజు పాల్గొన్నారు.

నేడు మంత్రి ఆనంద్‌బాబు పర్యటన

ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

రాజవొమ్మంగి, జనవరి 6: ఆదివారం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్ బాబు రాజవొమ్మంగి మండలంలో పర్యటించనున్నడంతో ఈ ప్రాంతాలను రంపచోడవరం సబ్ కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పరిశీలించారు. జడ్డంగిలోని రూ.2కోట్ల 75లక్షలతో మడేరు వాగుపై నిర్మించిన ఎన్టీఆర్ వారధి ప్రాంతం, రాజవొమ్మంగిలో జరగనున్న 'జన్మభూమి- మా ఊరు గ్రామసభ' ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఏర్పాట్లపై తహశీల్దారు శ్రీనువాసు, మండల ప్రత్యేకాధికారి రాబర్ట్‌పాల్‌ను అడిగి తెలుసుకున్నారు. సభకు హాజరయ్యే ప్రజలకు తాగునీరు, అత్యవసర వైద్యం తదితర సమస్యలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు.

రామకృష్ణా మిషన్‌ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

గంగవరం, జనవరి 6: మండలంలోని జడేరులో రామకృష్ణామిషన్‌ గిరిజన సంచార వైద్యశాల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. తెలిపారు. శిబిరంలో వైద్య నిపుణులు డాక్టర్‌ కోనా జగన్నాధరావు వైద్య సేవలందించారు. 147మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు రామకృష్ణామిషన్‌ కార్యదర్శి స్వామి కపాలీసానందాజీ తెలిపారు. గర్భిణులు, బాలింతలు, స్కూల్‌ పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమం మెడికల్‌ క్యాంప్‌ కోఆర్డినేటర్‌ కె.శ్రీనివాస్‌, జడేరు ఉపసర్పంచ్‌ నాగిరెడ్డి, రామకృష్ణామిషన్‌ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కాంగ్రెస్‌ ప్రభుత్వం హయాంలో జడ్డంగి బ్రిడ్జి మంజూరు

రాజవొమ్మంగి, జనవరి 6: మండలంలోని జడ్డంగి వద్ద మడేరు వాగుపై బ్రిడ్జి కాంగ్రెస్‌ ప్రభుత్వం హయాంలో మంజూరైందని కాంగ్రెస్‌, వైసీపీ నాయకులు అన్నారు. ఈబ్రిడ్జిని కాంగ్రెస్‌ ప్రభుత్వం ప్రారంభించిన విషయం మరిచి, ఎన్టీఆర్‌ వారధిగా నామకరణం చేయడం తగదని వారు విమర్శించారు. 2016లో పూర్తయి వాడకలో ఉన్న బ్రిడ్జికి ప్రారంభోత్సవం ఏమిటని వారు ప్రశ్నించారు. దీనిపై రెండు పార్టీల ఆధ్వర్యంలో న్యాయ పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు బొడిరెడ్డి త్రిమూర్తులు, రాష్ట్ర గిరిజన సెల్‌ అధ్యక్షుడు కట్టు సుధాకర్‌బాబు, వైసీపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి రామకృష్ణ, జడ్డంగి సర్పంచ్‌ కొంగర మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పరిపక్వతలేని వారు విమర్శలు చేయడమా?

టీడీపీ మండల అధ్యక్షుడు

రాజవొమ్మంగి, జనవరి 6: మండలంలోని జడ్డంగి వద్ద మడేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి నేటికి ప్రారంభం కాలేదన్న కనీస విజ్ఞత లేకుండా, రాజకీయ పరిపక్వత లేని విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని టీడీపీ మండల అధ్యక్షుడు గణజాల తాతారావు ఎద్దేవా చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పిల్ల కాంగ్రెస్‌, తల్లి కాంగ్రెస్‌ నాయకులకు సూరంపాలెం ప్రాజెక్టు టీడీపీ ప్రభుత్వ హయాంలో 99శాతం పూర్తి అయిందని, ఒక శాతం అప్పటి కాంగ్రెస్‌ ప్రభుత్వ పూర్తిచేసి ఈప్రాజెక్టు తామే చేశామని గొప్పలు చెప్పుకున్న పరిస్థితి మరిచిపోయారని ఆయన ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు మొదలు పెట్టి వదిలేస్తే ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల కోసం పూర్తి చేస్తోందన్నారు. మడేరు వాగుపై వంతెనను అర్ధాంతరంగా వదిలేస్తే సీఎం చంద్రబాబు హయాంలో పూర్తిచేసి గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు ప్రారంభిస్తుంటే చేస్తుంటే, గిరిజనుల సమస్యల పరిష్కారానికి మీరు ఏమేరకు సహకరిస్తున్నారో తెలుస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి దంతులూరి శివరామచంద్ర రాజు, జిల్లా ఎస్టీ సెల్‌ అధ్యక్షుడు తమ దాల సత్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి తోలాటి దుర్గాప్రసాద్‌ తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై బైండోవర్‌ కేసు

వై.రామవరం, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా ఎటువంటి అల్లర్లు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలో నలుగురిపై బైండోవర్‌ కేసులు నమోదుచేసినట్టు ఎస్‌ఐ సతీష్‌బాబు తెలిపారు. రావిపాలెంకు చెందిన అల్లంకుల పాపారావు, బండిగడ్డకు చెందిన చింతా వీరబాబు, దప్పమామిడికి చెందిన బబ్బా ఎర్రయ్య, బబ్బా సత్తిబాబుల వద్ద కోళ్లకు కట్టే కత్తులు ఉండటంతో వార్ని బైండోవర్‌ చేసి తహసీల్దార్‌ కోర్టుకు తరలించామన్నారు. సొంత పూచికత్తుపై వార్ని విడుదల చేశామని ఎస్‌ఐ తెలిపారు.

సమస్యలు పరిష్కరించేందుకే 'జన్మభూమి'



వి.ఆర్‌.పురంలో రేషన్‌ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే రాజేశ్వరి

వరరామచంద్రాపురం, జనవరి6: ప్రజా సమస్యలు పరిష్కారం కోసం జన్మభూమి మావూరు గ్రామసభలు ప్రతి ఆరు నెలలకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. శనివారం విఆర్‌.పురం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. ఈప్రాంత గిరిజన, గిరిజనేతరుల సమస్యలు తనకు తెలుసునన్నారు. కొన్ని అభివృద్ధి పనులు పోలవరం ముంపు కారణంగా చేయలేక పోతున్నామని, అయినా సీఎంతో మాట్లాడి ఈప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విఆర్‌. పురం మండలానికి 196పింఛన్లు ఆన్‌లైన్‌ చేశారన్నారు. తెల్లరేషన్‌ కార్డులు అర్హులందరికీ మంజూరు చేస్తామన్నారు. సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సామరస్యంగా పరిష్కరించు కోవాలని గ్రామస్థులకు సూచించారు. అయినా సమస్య పరి ష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకువస్తే సకాలంలో సమస్య పరిష్కరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. గత జన్మభూమిలో పరి ష్కారం కాని సమస్యలు, ఈజన్మభూమిలో వచ్చే సమస్యలు వెం టనే పరిష్కరించాలని ఆమె అధికారులకు సూచించారు. అనం తరం ఆమె కొత్త తెల్లరేషన్‌ కార్డులు లబ్ధిదారులకు అంద చేశారు. మరుగుదొడ్ల బిల్లులు అందజేయడం లేదని ఎంపీడీవోను గ్రామ స్థులు ప్రశ్నించారు. విఆర్‌పురం బీసీ కాలనీలోని రెండు వీధులకు తాగునీటి సౌకర్యం లేదని మహిళలు ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ శ్యామ్‌ ప్రసాద్‌ను నిలదీశారు. వారంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తా మని అధికారులు హామీ ఇచ్చారు. ఎంపీపీ మాట్లా డుతూ పోలవరం ముంపు పేరుతో అభివృద్ధి పనులు ఆపాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు వివరించారు. విద్యార్థులు నృత్యప్రదర్శనలు నిర్వహించారు.విద్యార్థులకు ఎమ్మెల్యే రూ.1000, వడ్డిగూడెం సర్పంచ్‌ రూ.500 బహుమతిగా అంద జేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కారం శిరమయ్య, జన్మభూమి స్పెషల్‌ అధికారి నారాయణరాజు, జడ్పీటీసీ సభ్యురాలు ముత్యాల కుసుమాంబ, తహసీల్దార్‌ జీవీఎస్‌ ప్రసాద్‌, సీడీపీవో శంశాద్‌ బేగమ్‌, రేఖపల్లి పీహెచ్‌సీ వైద్యులు సుందర్‌ ప్రసాద్‌, ఎంఈవో లక్ష్మీనారాయణ, ఏపీఎం కిషోర్‌బాబు, ఎంపీటీసీ సభ్యురాలు సోడి మహాలక్ష్మి, సర్పంచ్‌ సోంది రత్నకుమారి, నాయకులు జె.మల్లి కార్జునరావు, గొంది చంద్రయ్య, ముత్యాల రామారావు, బొర్ర దుర్గారావు, సూర్యప్రకాశరావు, అధికారులు పాల్గొన్నారు.

పాతకోట, గుర్తేడులో జన్మభూమి

వై.రామవరం, జనవరి 6: మండలంలోని ఎగువ ప్రాంతం పాతకోట, గుర్తేడు పంచాయతీల్లో శనివారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు గురించి అధికారులు గ్రామసభల్లో వివరించారు. పలు పథకాల్లో లబ్ధిదారుల జాబితా వివరాలు ఎంపీడీవో బాపన్నదొర, పలుశాఖల అధికారులు వెల్లడించారు. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు గిరిజనులకు సూచించారు. పింఛన్లు, రేషన్‌ కార్డులు, రుణ ఉపశమనా పత్రాలు అందజేశారు. పలు సమస్యలపై గిరిజనులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమాలలో తహసీల్దార్‌ జిలాని, ఎంఈవో ప్రసాద్‌ బాబు, సర్పంచ్‌ లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి అర్జీలు నెలరోజుల్లో పరిష్కరించాలి

గంగవరం, జనవరి 6: జన్మభూమి కార్యక్రమంలో వచ్చే ప్రతీ అర్జీని రిజిస్ట్రేషన్‌ చేసి నెలరోజుల్లో పరిష్కరించాలని జిల్లా అటవీ శాఖాధికారిని నందిని అధికారులను ఆదేశించారు. శనివారం మండలంలోని లక్కొండలో సర్పంచ్‌ కోమరి సత్యవతి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మావూరు గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేనిదీ అడిగి తెలుసుకున్నారు. రైతులు సాగులో ఉన్న భూమిని అటవీ శాఖకు అప్పగించడంతో రైతులు నష్టపోతున్నారని మాజీ ఎమ్మెల్యే కోసూరి కాశీవిశ్వనాథ్‌ ఆమె దృష్టికి తీసుకువచ్చారు. నష్టపోయిన రైతులకు వేరేచోట భూమి ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. వాల్మీకులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఉన్నత పిల్లల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉందని, వాల్మీకులకు గృహాలు మంజూరు చేయాలని వాల్మీకులు కోరారు. ఈసమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులకు ప్రత్యేక నివేదిక ఇస్తామని ఆమె హామీ ఇచ్చారు. అటవీశాఖ అనుమతులు రాకపోవడంతో ఏజెన్సీలోని పలు రహదారుల నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచిపోయ్యాయని మాజీ ఎమ్మెల్యే విశ్వనాథ్‌ సభ దృష్టికి తీసుకువెళ్లారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అనుమతులు ఇచ్చేందుకు తక్షణం చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఎస్టీ సెల్‌ అధ్యక్షుడు కోసూరి కాశీవిశ్వనాథ్‌ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రతీ పథకానికి కేంద్ర ప్రభుత్వం వాటాగా అధికంగా నిధులు ప్రధాని నరేంద్రమోదీ కేటాయిస్తున్నారన్నారు. గర్భిణులకు డీఎఫ్‌వో నందిని, ఎంపీడీవో సుభాషిణి, ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యాకాంతం సామూహిక సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి టీవీఎస్‌ నాయుడు, ఎంపీటీసీ బుల్లియమ్మ, డి



గంగవరం మండలం లక్కొండ జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖాధికారిని నందిని



చింతూరు మండలం చట్టిలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో ప్రమాణం చేస్తున్న పీవో, అధికారులు

ప్యూటీ తహసీల్దార్‌ సత్యనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు నగేష్‌, తనిగిరి రాంబాబు, పీసా ఉపాధ్యక్షుడు బుద్రి, వివిధ శాఖల అధికారులు మల్లేశ్వరరావు, రామకృష్ణ, అబ్బాయిదొర, అరుణ కుమారి, సరళ, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్లతో క్రీడా స్టేడియం

జన్మభూమిలో ఐటీడీఏ పీవో అభిషిక్త్‌ కిషోర్‌

చింతూరు, జనవరి 6: విలీన మండలాల్లోని గిరిజన యువత ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడంతో పాటు క్రీడల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారని చింతూరు ఐటీడీఏ పీవో అభిషిక్త్‌ కిషోర్‌ పేర్కొన్నారు. శనివారం చట్టిలో నిర్వహించిన జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో పీఓ పాల్గొన్నారు. గిరిజన యువతను క్రీడారంగంలో మరింతగా ప్రోత్సహించే దిశగా రూ.2 కోట్లతో క్రీడా, ఇన్‌డోర్‌ స్టేడియం ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దీంతో వారి ప్రతిభను మరింత వెలుగులోకి తీసుకొచ్చే అవకాశం ఉందన్నారు. ముంపు పేరుతో అభివృద్ధి ఆపేస్తున్నారన్న వాదన ఉందని, ఐతే ముంపు పేరుతో ఎటువంటి అభివృద్ధి ఆపడం లేదన్నారు. చింతూరులో సోలార్‌ ప్యానల్‌ యూనిట్‌ ఏర్పాటు చేయనున్నట్లు పీవో తెలిపారు. గిరిజనులు ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. వి.ఆర్‌.పురంలో బస్‌షెల్టర్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు మరమ్మతులు చేయిస్తామన్నారు. చట్టిలో మెటల్‌ రహదారి ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో జన్మభూమి - మాఊరు నోడల్‌ అధికారి వెంకటరత్నం, సర్పంచ్‌ వెంకటలక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నీరు వృథా కాకుండా ప్రత్యేక చర్యలు

రూ.5 కోట్లతో భూగర్భ మార్గాల ద్వారా ప్రత్యేక పైపులైన్లు



మోతుగూడెం, జనవరి 6: ఎగువ దిగువ సీలేరులోని జల విద్యుత్‌ కేంద్రాల్లో ఉన్న నీరు వృథా కాకుండా నిల్వ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికల ద్వారా చర్యలు తీసుకున్నామని జెన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్‌ నాగేశ్వరరావు, జెన్‌ కో అడ్వజర్‌ ఆదిశేషు తెలిపారు. శనివారం వారు మోతుగూడెంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీలేరు ప్రాంతాల్లోని జలవిద్యుత్‌ కేంద్రాలకు గుంటివాడ రిజర్వాయర్‌ నుంచి సీలేరుకు చేరుకుని అక్కడ జల విద్యుత్‌ ఉత్పత్తి జరిగి అనంతరం డొంకరాయికి చేరుకుంటుందన్నారు. అక్కడి నుంచి ఉపకాల్వ ద్వారా వచ్చే నీరు ప్రమాదంగా ఉంటుందని, ఈనీటికి ఎత్తిపోతల పథకానికి మరలించేందుకు కొత్తగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందుకోసం విశాఖ జిల్లా సీలేరు నుంచి మంగంపాడు వరకు సర్వే చేసినట్లు తెలిపారు. ఈనీటిని రూ.5 కోట్లతో ఏర్పాటుచేసి సోలార్‌ పవర్‌ ద్వారా భూగర్భ మార్గాల ద్వారా ఏర్పాటుచేసిన పైప్‌లైన్ల ద్వారా మళ్లించి విద్యుత్‌ ఉత్పత్తి చేస్తామన్నారు. ఈపనులు త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మోతుగూడెం సీఈ ఎల్‌ మోహనరావు, ఎస్‌ఈ గోపాలకృష్ణ, ఈఈలు రమేష్‌, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా చింతూరు నాయకులు



చింతూరు, జనవరి 6: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా కుంజా సీతారామయ్య, చిచ్చడి మురళి, పల్లపు వెంకట్‌లు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. రాజమహేంద్రవరంలో జరిగిన సీపీఎం జిల్లా మహా సభల్లో ఎంపిక జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మూడేళ్ల కాలంలో ప్రజా సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం ముంపు మండలాల ప్రజల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందన్నారు. పోలవరంతో నష్టపోతున్న ప్రజలకు పూర్తి న్యాయం చేసేంత వరకు పోరాటం సాగుతుందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకుండా అటవీ, రెవెన్యూ శాఖలు గిరిజనుల నుంచి భూములను స్వాధీనం చేసుకుంటున్నారని, ఇది తగదన్నారు.

సోమవారం గ్రీవెన్సు రద్దు

రంపచోడవరం జనవరి 6: సోమవారం నిర్వహించనున్న గ్రీవెన్సును ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం సందర్భంగా రద్దు చేశామని ఐటీడీఏ పీవో ఏఎస్‌ దినేష్‌కుమార్‌ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

'ప్రజలు కష్టాలు పడుతున్నా పట్టించుకోరా!'

కూనవరం, జనవరి 6: ముంపు మండలాల్లో ప్రజలు అనేక కష్టాలు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అన్నారు. శనివారం ఆయన కూనవరంలో మాట్లాడుతూ పోలవరం ముంపుకు గురవుతున్న ప్రజలకు పూర్తిగా న్యాయం జరిగేంత వరకు సీపీఐ పోరాటం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రికి ప్రాజెక్టుపై ఉన్న ప్రేమ నిర్వాసితులపై లేదన్నారు. సీపీఐ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా గుజ్జా మోహనరావు, సహాయ కార్యదర్శిగా కురసం జోగారావు, ధర్మల కన్నారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రావులపల్లి రాంప్రసాద్‌, నక్కా కిశోర్‌, డివిజన్‌ కన్వీనర్‌ మండా దుర్గాప్రసాద్‌, మాజీ ఎంపీపీ పొడియం అప్పారావు, ఎంపీటీసీ సభ్యురాలు సోడె కృష్ణవేణి, ఇంటి పూర్ణయ్య, లంబు శ్రీనివాస్‌, కర్నాటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

'చట్టాలపై అవగాహన ఉండాలి'

రంపచోడవరం జనవరి 6: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రంపచోడవరం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ బి.బాబానాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.వి.సాయిరామ్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మేజిస్ట్రేట్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. న్యాయవాదులు ముక్కా సంతోష్‌కుమార్, యాళ్ల శ్రీనివాసరావు, ఆత్రం నవీన్‌కుమార్, ఇల్లా చిన్నారెడ్డి, ఏఎస్‌ఐ జీవీఎస్‌వి ప్రసాద్, పారాలీగల్ లలంటీర్లు కారం శేషాయమ్మ, కారకోడి పూజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఐకేపీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వరరామచంద్రాపురం, జనవరి 6: స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో 20మంది మహిళలు పాల్గొన్నారు. విజేతలకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అందచేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ముత్యాల కుసుమాంబ, ఎంపీపీ కారం శిరమయ్య, ఎంపీడీవో, తహసీల్దార్, వెలుగు ఏపీఎం కిషోర్‌బాబు, సీసీ సోమినాయుడు, ఏపీడీ రాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా మండల నాయకులు




వరరామచంద్రాపురం, జనవరి 6: సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా సీపీఎం మండల నాయకులు పూనెం సత్యనారాయణ, బొప్పెన కిరణ్‌కుమార్ ఎన్నికయ్యారు. 1995లో పార్టీ సభ్యత్వం తీసుకున్న సత్యనారాయణ 2008 నుంచి 2017 వరకు సీపీఎం మండల కార్యదర్శిగా పని చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా పనిచేసిన కిరణ్ అనంతరం పార్టీ సభ్యత్వం తీసుకుని ప్రస్తుతం సీపీఎం మండల కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

గంగవరం, జనవరి6: బాలికలు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దినేష్‌కుమార్ అన్నారు. మూడు రోజులుగా మండలంలోని కొత్తాడ కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జరుగుతున్న జిల్లా స్థాయి ఆటల పోటీలు శనివారంతో ముగిశాయి. విజేతలకు శనివారం రాత్రి పీవో దినేష్‌కుమార్, సర్వ శిక్షాభియాన్ పీవో శేషగిరి రావు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. కస్తూర్బా పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఆల్‌రౌండ్ చాంపియన్ షిప్‌ను కొత్తాడ పాఠశాల ప్రథమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానం మారేడుమిల్లి పాఠశాల కైవసం చేసుకుంది. కార్యక్రమంలో ఎంపీపీ తీగల ప్రభ, ఎంపీటీసీ బుల్లియ్యమ్మ, సర్వశిక్షాభియాన్ ఏపీవో దేముడు, సీఎంవో వెంకట్రావు, ఎంపీడీవో సుభాషిణి, జీసీడీవో దుర్గాదేవి, ప్రత్యేకాధికారిణి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌కవేటర్ స్వాధీనం

వరరామచంద్రాపురం, జనవరి 6: మండలంలోని అడవివెంకన్నగూడెం గ్రామ సమీపంలోని పొలాల్లో శుక్రవారం రాత్రి తవ్వకాలు నిర్వహిస్తున్న ఎక్స్‌కవేటర్‌ను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

నందిగామ జన్మభూమి గ్రామసభలో రగడ!



నందిగామ సభలో ఆందోళన చేస్తున్న వైసీపీ నాయకులు

ఎటపాక, జనవరి 6: మండలంలోని నందిగామలో శనివారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో రగడ చోటుచేసుకుంది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతుండగా వైసీపీ నాయకులు అడ్డుకునే యత్నం చేశారు. దీంతో సభలో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. ఈనేపథ్యంలో గత మూడు జన్మభూముల్లో గ్రామంలోని అర్హులు వృద్ధాప్య, వికలాంగ పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నా ఎందుకు మంజూరు చేయలేదని సభలో కొందరు వైసీపీ నాయకులు ప్రశ్నించారు. ఆ సమయంలో ఎమ్మెల్యే రాజేశ్వరి మైకు తీసుకుని మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు విశేష కృషి చేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో పింఛన్లు, రేషన్‌కార్డులు ఎక్కువ మంజూరు చేయాలని సీఎం చంద్రబాబును కోరడంతో నియోజకవర్గానికి 4 వేల పింఛన్లు సీఎం మంజూరు చేశారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు, రేషన్‌కార్డులు ఇస్తామన్నారు. ఈక్రమంలో వైసీపీ నాయకులు కలుగజేసుకుని గ్రామంలో ఎంత మందికి పింఛన్లు, రేషన్‌కార్డులు ఇచ్చారో సభా ముఖంగా తెలియజేయాలని పట్టుబట్టారు. సర్పంచ్, జన్మభూమి కమిటీ సభ్యులు అర్హులకు కాకుండా, కేవలం అనుకూలురికే పింఛన్లు, రేషన్‌కార్డులు మంజూరు చేస్తున్నారని మండిపడ్డారు. దీంతో కొద్ది సేపు టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులు రెండు వర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వారు శాంతించలేదు. దీంతో ప్రసంగం అయిన తర్వాత ఎమ్మెల్యే రాజేశ్వరి అక్కడ నుంచి వెళ్లిపోయారు. తర్వాత సభ గందరగోళంగా సాగింది. వైసీపీ నాయకులు కొందరు సభ జరగకుండా అడ్డుకున్నారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. అయినా వారు ఆందోళన చేశారు. చివరకు ఎంపీపీ శ్యామలత కలుగజేసుకుని అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు ఇప్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో 15 మంది పింఛన్లు, 16మందికి రేషన్ కార్డులు మంజూరయ్యాయని ఆమె వెల్లడించారు. దీంతో జన్మభూమి సభ జరగకుండానే ముగిసింది. సభ ముగిసే సమయంలో కొందరు పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు అందజేశారు.

జన్మభూమి పేరుతో మభ్య పెడుతున్నారు

ఎంపీపీ చిచ్చడి మురళి

చింతూరు, జనవరి 6: జన్మభూమి - మాఊరు పేరిట పాలకులు ప్రజలను మభ్యపెడుతున్నారని ఎంపీపీ చిచ్చడి మురళి అన్నారు. శనివారం పెద్దసీతనపల్లిలో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడారు. గత జన్మభూమిలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన దరఖాస్తుల్లో కొద్ది శాతం మాత్రమే పరిష్కారమయ్యాయని, మళ్లీ జన్మభూమి అంటూ ప్రజల కాలం వృథా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజా సమస్యలు పరిష్కరించలేని జన్మభూమి ఎందుకని ఆయన ప్రశ్నించారు. పలు గ్రామాల్లో అంతర్గత రహదారులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, తాగు, సాగు నీరు లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడం లేదని, తునికాకు బోనస్ కూడా చెల్లించడం లేదన్నారు. సర్పంచ్ వంజం సూరమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

రంపచోడవరం జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం ప్రభుత్వం నిర్వహిస్తోందని శాసనసభ్యురాలు టి.రత్నాబాయి అన్నారు. శనివారం మండలంలోని ఊట్ల గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈసందర్భంగా గ్రామంలోని సమస్యలను అడిగితెలుసుకున్నారు. గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ఎంపీడీవో సరస్వతి, ఎంపీటీసీ మడకం నాగదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ఎమ్మెల్యే నిధులు రూ.40 లక్షలు

గ్రామ సభలో ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి ప్రకటన

కూనవరం, జనవరి 6: కూనవరం పంచాయతీ టేకులబోరు గ్రామంలోని ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారం కోసం తన నిధుల నుంచి రూ.40 లక్షలు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తెలిపారు. శనివారం కూనవరంలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో ఆమె మాట్లాడారు. తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలియజేయడంతో కూనవరానికి రూ. 15 లక్షలు, టేకులబోరుకు మరో రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జన్మభూమి కార్యక్రమాలు ముగిసిన అనంతరం పనులు ప్రారంభించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఎంపీపీ కొమరం పెంటయ్య, ఎంపీటీసీ మేకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాజెక్టు పరిహారంపై స్థానికులకు అనేక అనుమానాలు ఉన్నాయని, పరిహారం ఎన్ని గ్రామాలకు ఇస్తారు, ఎన్ని గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని పోలవరం అధికారులను నిలదీశారు. దీంతో పోలవరం ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ మాట్లాడుతూ అన్ని గ్రామాలకు పరిహారం ఇస్తామని, క్రమ పద్ధతిలో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈవిషయమై ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ తాను కూడా రంపచోడవరం ఐటీడీఏ పీవోతో మాట్లాడతానని ప్రజలకు హామీఇచ్చారు. గతజన్మభూమిలో మంజూరైన వారికి నేటికీ రేషన్‌కార్డులు ఇవ్వలేదని తెలియజేయడంతో ఈసారి అందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేస్తామని తహసీల్దార్ రవీంద్రకుమార్ తెలిపారు. జన్మభూమి ప్రత్యేక అధికారి గౌతమీ, ఎంపీపీ కొమరం పెంటయ్య, జడ్పీటీసీ సభ్యురాలు యడవల్లి కన్యకాపరమేశ్వరి, ఎంపీటీసీలు మేకల నాగేశ్వరరావు, కొయ్యల అనూష, సర్పంచ్ కట్టం సునీత, కోఆప్షన్ సభ్యుడు ఎండీ షరీఫ్, ఎంపీడీవో కె.సత్యనారాయణమూర్తి, వైద్యా. ధికారులు డాక్టర్ రాములు, కిరణ్ ప్రసాద్, ఏపీఎం స్వామి, ఏపీవో శ్రీకాంత్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామారావు, ఎంఈవో ఎస్.వెం కటరావు స్థానిక నాయకులు యడవల్లి భాస్కర్, ముత్యాల శ్రీనివాస్, ప్రేమ్‌చంద్, బి.ప్రకాష్, సత్తిబాబు, హరిబాబు, కిశోర్ పాల్గొన్నారు.



చింతూరు మండలం పెద్దసీతనపల్లి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ చిచ్చడి మురళి



రంపచోడవరం మండలం ఊట్ల జన్మభూమి గ్రామసభలో గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే రత్నాబాయి



కూనవరం జన్మభూమి గ్రామ సభలో విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు మంజూరు చేస్తున్న దృశ్యం

నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇప్పిస్తాం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వరి

ఎటపాక, జనవరి 6: విలీన మండలాల్లోని పోలవరం ముంపు నిర్వాసితులకు మెరుగైన ఆర్‌ఆర్ ప్యాకేజీ పరిహారం, ముంపు భూములకు పశ్చిమ గోదావరి జిల్లా తరహాలో పరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని నందిగామలో ఆమె విలేకరులతో మాట్లాడారు. నాలుగు మండలాల్లో ప్రాజెక్టు ప్రభావంతో మునిగే భూముల రైతులకు ఎటువంటి అన్యాయం జరగదని, పశ్చిమగోదావరి జిల్లాలో ఇచ్చిన విధంగానే పరిహారం ఇస్తామన్నారు. సీఎం చంద్రబాబు కూడా నిర్వాసితుల, ముంపు రైతుల విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. కొన్నిచోట్ల ముంపు గ్రామాల్లో అధికారుల సర్వేల్లో లోపాలు తలెత్తాయని, వాటిని అధిగమించి సరి చేస్తామన్నారు. కొన్ని చోట్ల ముంపు భూముల గుర్తించే విషయంలో చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని, ఆ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా మన్నారు. ముంపు గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, సీసీ రహదారులు, మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించామన్నారు. పోలవరం ముంపు రైతుల సమస్యలపై అవసరమైతే ముంపు ప్రాంత రైతు లను తానే స్వయంగా సీఎం చంద్రబాబు వద్దకు తీసుకువెళ్తానని స్పష్టం చేశారు. విలేకరుల సమావే శంలో టీడీపీ మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, ఎంపీపీ శ్యామలత, ఎంపీటీసీ సభ్యురాలు పాలకుర్తి సరోజిని, జిల్లా తెలుగుయువత కార్యదర్శి నలజాల శ్రీకాంత్, రైతు సంఘం వైస్ ప్రెసిడెంట్ కిలారు వెంకన్న, బొల్లా నర్సింహారావు, కొపెల్లి శ్రీను, పెనుబల్లి సాయిబాబు, సుందరయ్య, యడ్లపల్లి ప్రసాద్, ఏలూరి వెంకన్న, వేణు పాల్గొన్నారు.

'కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు'

రాజవొమ్మంగి, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, గుండాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని జడ్డంగి ఎస్ఐ కెవిన్ నాగార్జున హెచ్చరించారు. శనివారం జడ్డంగి రామాలయం వద్ద సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. తహసీల్దార్ శ్రీనివాసు మాట్లాడుతూ కోర్టు ధిక్కారానికి పాల్పడితే కుటుంబాలు వీధిన పడతాయని, ఈనేపథ్యంలో అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు అడపా రామేష్, ఊర కామేశ్వరరావు, గొంతిరెడ్డి సత్యనారాయణ, సింగిరెడ్డి రామకృష్ణ, వీఆర్వో అన్నిక విజయ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

రెండు వాహనాల ఢీ: ఇద్దరికి గాయాలు

చింతూరు, జనవరి 6: టాటా మ్యాజిక్, ఆటో ఢీకొన్నాయి. చిడుమూరు నుంచి చింతూరు వస్తున్న ఆటోను చింతూరు నుంచి భద్రాచలం వైపు వెళుతున్న టాటా మ్యాజిక్ చింతూరు వైను షాపు ప్రాంతంలో ఢీకొట్టింది. చిడుమూరుకు చెందిన ఆటో డ్రైవరు పొద్దర్, ఆటోలో ప్రయాణిస్తున్న రాజమహేంద్రవరం వాసి నారాయణ గాయపడ్డారు. వీర్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఆకట్టుకున్న దింసా నృత్యం

గంగవరం, జనవరి 6: లక్కొండలో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో గంగవరం ఆశ్రమ బాలికోన్నత పాఠశాల విద్యార్థినుల దింసా నృత్యం ఆకట్టుకుంది. డీఎస్‌వో నందిని, ఎంపీపీ తీగల ప్రభ, జడ్పీటీసీ సభ్యురాలు పాము సూర్యాకాంతం విద్యార్థినులను అభినందించారు.

ఘటన

వివాహిత అదృశ్యం



బిక్కవోలు, జనవరి 6: కొంకుదురుకు చెందిన వివాహిత అమలదాసు మంగ (32) డిసెంబరు 31 నుంచి కనిపించడంలేదని ఆమె తండ్రి గోపిరెడ్డి ఈశ్వరరావు శనివారం ఫిర్యాదు చేసినట్టు బిక్కవోలు ఎస్‌ఐ బి. వినయ్ ప్రతాప్ తెలిపారు. మంగ కాకినాడలోని అమ్మగారి ఇంటికి వెళ్తున్నానని చెప్పి కొంకుదురు నుంచి వెళ్లిందని, కాకినాడ రాకపోవడంతో బంధువుల ఇంట వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.



సీజ్ చేసిన ఎద్దుల లారీ

పశువుల అక్రమ తరలింపు అడ్డగింత

రావులపాలెం రూరల్, జనవరి 6: పశువులను అక్రమంగా కబేళాకు తరలిస్తుండడాన్ని తెలుసుకుని రావులపాలెం పోలీసులు అడ్డుకున్నారు. జాతీయరహదారిపై శనివారం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయనగరం, తుని నుంచి ఎద్దుల లోడుతో ఓ లారీ, గేదెల లోడుతో ఓ లారీ కబేళాకు తరలిస్తున్నట్టు సమాచారం రావడంతో వాటిని నిలుపుదల చేశారు. విజయనగరం, తుని నుంచి తమిళనాడు ప్రాంతానికి కబేళాకు పశువులు తరలిపోతున్నట్టు గుర్తించారు. లారీడ్రైవర్లు, క్లీనర్లను అదుపులోకి తీసుకుని విచారించారు. సీఐ బి.పెద్దిరాజు మాట్లాడుతూ కోర్టు ఉత్తర్వులు వచ్చే వరకు సీజ్ చేసిన 40 ఎద్దులు, 35 గేదెలను గో సంరక్షణశాలకు తరలిస్తామని, కోర్టు ఉత్తర్వులు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. తనిఖీల్లో ఎస్‌ఐ సీహెచ్ విద్యాసాగర్, ఏఎస్‌ఐ ఆర్‌వీ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జీడీఏ కోర్సుల్లో ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం రూరల్, జనవరి 6: ఏపీఎస్‌ఎస్‌డీసీ, బొల్లినేని మెడిస్కిల్స్ సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతీ యువకులకు జీడీఏ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు గిరిజన శిక్షణా కేంద్రం మేనేజర్ సుదీష్ తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 30 సంవత్సరాలలోపు ఉండి, గ్రామీణ ప్రాంతానికి చెందిన వారై ఉండాలన్నారు. 10వ తరగతి, ఇంటర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులధ్రువీకరణ ప త్రం 3 కలర్ పాస్‌పోర్టు సైజు ఫొటోలతో బొల్లినేని హాస్పిటల్ రాజమహేంద్రవరం నందు సంప్రదించాలన్నారు. శిక్షణాకాలం 3నెలలు ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. సమాచారం కోసం 73373 62530లో సంప్రదించాలన్నారు.

మంత్రి లోకేష్ పర్యటన విజయవంతం

గండేపల్లి, జనవరి 6: గండేపల్లి మండలంలో ఐటీ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన విజయవంతమైంది. మంత్రి లోకేష్‌ను కోటపాడు నుంచి గండేపల్లి మండలం కె.నాయంకపల్లి వరకు టీడీపీ కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీతో తీసుకువచ్చారు. ఆయనను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ కందుల కొండయ్యదొర పూర్ణకుంభంతో స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. సర్పంచ్ గోలి వరలక్ష్మి కొండలరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరులో హోంమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కె.నాయకంపల్లిలో రెండు పంటలు పండుతున్నాయన్నారు. ఎంపీ తోట నరసింహం మాట్లాడుతూ కె.నాయకంపల్లివాసుల 30ఏళ్ల కల ఇప్పటికి నెరవేరిందన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం మంత్రి లోకేష్‌ను నిధులు అడిగిన వెంటనే కేటాయించారన్నారు. అనంతరం రూ.2.40కోట్లతో నిర్మించే రోడ్డుకు శంకుస్థాపన, రూ.1.10కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. జెడ్.రాగంపేటలో కూడా ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కందుల ఇంట్లో విందు స్వీకరించి ప్రత్తిపాడు భారీ బహిరంగ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్యదొర, ఆత్మ చైర్మన్ కందుల చిట్టిబాబు, జడ్పీటీసీలు యర్రంశెట్టి వెంకటలక్ష్మిబాబ్జి, వీరంరెడ్డి కాశీబాబు, పాలూరి బోసుబాబు, ఎంపీపీలు దారా సుశీల, గుడేల రాణి, కంచుమర్తి రాఘవరామలక్ష్మి, కుంచే రాజా, కొత్త కొండబాబు, ఎంపీటీసీ చందు, సర్పంచ్ ఉండవిల్లి నారాయణమూర్తి, పాలకుర్తి ఆదినారాయణ, గజ్జి లక్ష్మిగంగరాజు, ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఉపాధి పీడీ రాజకుమారి, సీడీవో డేవిడ్‌రాజు, ఎంపీడీవో కె.రమేష్, తహసీల్దార్ గీతాంజలి, సీడీపీవో లక్ష్మి, ఈసీ రమేష్, అత్తులూరి సాయిబాబా, గుర్రయ్య, డేగల సత్తిబాబు, రాయి సాయి, సాంబత్తుల చంద్రశేఖర్, గణపతి, కుంచే చినబాబు, వివిధ శాఖాలాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి లోకేష్



టైల్స్‌ను పరిశీలిస్తున్న మంత్రులు, ఎంపీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు

పరిశ్రమల ఖిల్లాగా 'పెద్దాపురం': హోంమంత్రి

సామర్లకోట జనవరి 6: పెద్దాపురం నియోజకవర్గం పరిశ్రమల ఏర్పాటుకు అన్ని విధాల అనుకూలంగా ఉన్నందున అన్ని మంజూరులు ప్రభుత్వం జారీ చేస్తుందని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. అపర్ణటైల్స్ సంస్థ ప్రారంభోత్సవం పురస్కరించుకుని శిలాఫలక ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన సభలో హోంమంత్రి రాజప్ప మాట్లాడారు. నిరంతరం విద్యుత్ సరఫరా, నీరు, రవాణా సదుపాయాలు అందుబాటులో ఉన్నందున రాబోయే కాలంలో మరిన్ని పరిశ్రమల ఏర్పాటుతో ముందుకురావడం పెద్దాపురం నియోజకవర్గం పరిశ్రమల ఖిల్లా గా రూపొందుతుందన్నారు. ఎంపీ తోటనరసింహం మాట్లాడు తూ రాష్ట్రంలో 9లక్షల 75వేల చదరపు అడుగుల టైల్స్ ఉత్పత్తి పరిశ్రమ ఏడీబీ రోడ్డులో నెలకొల్పడం శుభపరిణామమన్నారు. సహజవాయువు సైతం ఇక్కడ అందుబాటులో ఉన్నందున దినసరి టైల్స్ ఉత్పత్తి, 15వేల చదరపు మీటర్ల నుంచి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, పులపర్తి నారాయణమూర్తి, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, గంథ్రాలయ సంస్థ చైర్మన్ ఎస్.వీర్రెడ్డి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, కందుల కొండయ్యదొర, రాజాసూరిబాబురాజు, ఎస్వీఎస్ అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ యువత ప్రతిభ నిరూపించుకోవాలి

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ

ముమ్మిడివరం, జనవరి 6: ఎస్సీ, ఎస్టీ వర్గాల యువత తమ ప్రతిభను చాటుకుంటే ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ అన్నారు. ముమ్మిడివరం మండలం అనాతవరం ప్రసిద్ధ ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ కమిషన్, కౌశల్ గోదావరి, వికాస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉద్యోగమేళాలో శివాజీ మాట్లాడారు. మేళాను ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ప్రారంభించారు. ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగిన సభలో శివాజీ మాట్లాడారు. ఎస్సీఎస్టీ యువత గ్రామీణప్రాంతాలకు పరిమితం కావడం వల్ల వారి ప్రతిభ వెలుగులోనికి రావడం లేదన్నారు. ప్రైవేటు కార్పొరేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుచేయాలని పోరాడుతున్న తరుణంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ కమిషన్ ద్వారా ఉద్యోగమేళాను నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ మేళాను ముమ్మిడివరంలో నిర్వహించడానికి ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు ముందుకు రావడం అభినందనీయమన్నారు. మేళాలో ఉద్యోగాలు రానివారు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పొంది ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు మాట్లాడుతూ ఉద్యోగాలు పొందినవారంతా తమ ప్రతిభను నిరూపించుకుంటే మరిన్ని కార్పొరేట్ సంస్థలు ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకు వస్తాయన్నారు. ఉద్యోగాలు రానివారికి నైపుణ్యశిక్షణ ఇచ్చి ఫిబ్రవరిలో మళ్లీ ఉద్యోగమేళా నిర్వహిస్తామన్నారు. ఉద్యోగమేళాకు 34 ప్రముఖ కంపెనీలు పాల్గొనగా వివిధ ప్రాంతాలకు చెందిన 1321మంది అభ్యర్థులు హాజరయ్యారు. 667 మందిని ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఎస్సీఎస్టీ కమిషన్ డీడీ నాన్‌రాజు, వికాస ప్రాజెక్టు డైరెక్టర్ వీఎస్ రావు, ప్రసిద్ధ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మిండగుదిటి మోహన్, ప్రిన్సిపాల్ మేడిద వీరభద్రరావు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, నాయకులు చెల్లి అశోక్, దాసరి నాగేశ్వరరావు, తాడి నరసింహారావు, మిమ్మితి చిరంజీవి, గొల్లపల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ పేదవాడి సొంతిటి కల నెరవేరాలి: లోకేష్

పెద్దాపురం రూరల్, జనవరి 6: ప్రతీ పేదవాడి సొంతింటి కల నెరవేరాలని పంచాయతీరాజ్ శాఖామంత్రి నారా లోకేష్ అన్నారు. వాలుతిమ్మాపురంలో నిర్మిస్తున్న అందరికీ ఇళ్లు గృహ సముదాయాలను హోంమంత్రి నిమ్మకాయాల చినరాజప్పతో కలిసి శనివారం ఆయన పరిశీలించారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదరికం లేని సమాజానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా సుమారు 1728 ఇళ్ల నిర్మాణం చేపట్టామని అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తోట నరసింహం, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, మున్సిపల్ చైర్మన్ రాజ సూరిబాబురాజు, వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి), ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు, తదితరులు పాల్గొన్నారు.



వాలుతిమ్మాపురం రహదారిలో అందరికీ ఇళ్లు గృహ సముదాయాలను పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

కాపులకు బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం

అమలాపురం(ఆంధ్రజ్యోతి), జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగవిరుద్ధమని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణరావు ఆరోపించారు. కాపులను బీసీలుగా గుర్తిస్తూ ఇచ్చిన జీవోపై లక్షలాది సంతకాలతో అత్యున్నత న్యాయస్థానాల్లో పిటిషన్ వేయనున్నట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు నాయకత్వంలోనే తుని విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. తునిలో రైలుదహనంతోపాటు పోలీస్‌స్టేషన్, జీపుల దహనం కేసులను మాఫీ చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని తక్షణం బర్తరఫ్ చేయాలని బీసీ జేఏసీ సమావేశం డిమాండ్ చేసింది. మూడేళ్ల క్రితం తునిలో జరిగిన విధ్వంసం కేసులను మాఫీ చేయడాన్ని సవాల్‌చేస్తూ త్వరలో ప్రధాని, రాష్ట్రపతులను కలవనున్నట్టు సూర్యనారాయణరావు ప్రకటించారు. కేసుల మాఫీపై సుప్రీంకోర్టును ఆశ్రయించేందుకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అమలాపురం శెట్టిబలిజ గ్రంథాలయంలో బీసీ జేఏసీ అత్యవసర సమావేశం కుడుపూడి సూర్యనారాయణరావు అధ్యక్షతన జరిగింది. సూర్యనారాయణరావు మాట్లాడుతూ కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వం చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రతిపక్షం లేకుండా ఏకపక్షంగా కాపులకు బీసీ బిల్లును ప్రవేశపెట్టడం రాజ్యాంగ ద్రోహమన్నారు. యువజన విభాగం అధ్యక్షుడు గుత్తుల శ్రీనివాసరావు మాట్లాడుతూ కాపులకు బీసీ రిజర్వేషన్లపై ఈ నెల 10న సీఎం చంద్రబాబు కోనసీమ పర్యటనను బ్లాక్ డేగా బీసీలంతా పాటిస్తారన్నారు. అదేరోజున మోటారుసైకిల్ ర్యాలీతో నల్లజెండాలతో ఊరేగింపు నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలుపుతామన్నారు. సమావేశంలో కుడుపూడి వెంకటేశ్వర(బాబు), మట్టపర్తి నాగేంద్ర, చెల్లుబోయి న శ్రీనివాసరావు, కుడుపూడి త్రినాథరావు, గుబ్బల సత్యనారాయణ, దొమ్మేటి పరశురాముడు, రాయుడు శ్రీనివాసరావు, చప్పిడి శోభన్‌బాబు, వై.కరుణాకరరావు, సత్యనారాయణ, వాసంశెట్టి చినబాబు, కె.శ్రీనివాస్, బొక్కా విష్ణుబ్రహ్మయ్య, రెడ్డి గోపాలకృష్ణ, దూనబోయిన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుడుపూడి సూర్య నారాయణ రావు

సీపీఎస్ రద్దు కోసం పోరాటం: ఎమ్మెల్సీ

ఐ.పోలవరం, జనవరి 6: సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం చేస్తానని పశ్చిమ, రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి అన్నారు. ఐ.పోలవరం మండలం మురమళ్లలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. మొదటి సంతకం సీపీఎస్ రద్దు కోరుతూ చేశారన్నారు. తద్వారా గ్రాడ్యుటీ ఫ్యామిలీపెన్షన్ సాధించినట్టు తెలిపారు. ఉద్యోగుల హెల్త్‌కార్డులను ఎలక్ట్రానిక్ చిప్‌నకు అనుసంధానం చేసి షరతులు లేకుండా నగదురహిత వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యను సంక్షేమ దిశగా నడిపించాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంతోపాటు స్టాఫ్ ప్యాట్రిన్ ప్రకటించాలన్నారు. సర్వీసు నిబంధనలు అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సమస్యలపై ఎమ్మెల్సీకి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఎస్‌టీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డిని సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ సభ్యులు కేవీవీ సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ సభ్యులు యు.వెంకట్రావు, మహిళా కార్యదర్శి మేరీగ్రేస్, ఎం.బాలయోగి, సాకా బాలసుందర్, దంగుడుబియ్యం నారాయణరావు, సీహెచ్‌ఎస్‌ఎస్ రామకృష్ణ, గుత్తుల వెంకటేశ్వరరావు, జి.రాంబాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదుర్రు బౌద్ధస్థూపాన్ని సందర్శించిన ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్

మామిడికుదురు, జనవరి 6: ఆదుర్రు బౌద్ధస్థూపాన్ని ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ శనివారం కుటుంబ సమేతంగా సందర్శించారు. వారిని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు మర్యాద పూర్వకంగా కలుసుకుని బౌద్ధస్థూపం విశిష్టతను వివరించారు. ఆయనను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో డెల్టా నీటిసంఘం అధ్యక్షుడు భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, పులపర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
– మేనేజర్

పోరాటంతోనే మతోన్మాదులకు అడ్డుకట్ట

▸▸ హర్షకుమార్ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష

అమలాపురం టౌన్, జనవరి 6: బీజేపీ పాలనలో దేశవ్యాప్తంగా మతోన్మాద శక్తులు రెచ్చిపోతూ దళితులపై దాడులకు తెగబడుతున్నాయని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ఆరోపించారు. మతోన్మాద శక్తులను ఐకమత్యంగా ఎదుర్కొనాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలోని బీమాగోరేగావ్ సంఘటనలో దళితులపై జరిగిన దాడులకు నిరసనగా శనివారం స్థానిక గడియారస్తంభం సెంటర్‌లో మాజీ ఎంపీ హర్షకుమార్ ఆధ్వర్యంలో దళితనేతలు ఒకరోజు నిరాహార దీక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా హర్షకుమార్ మాట్లాడుతూ బీజేపీ హ యాంలో ఆర్ఎస్ఎస్, భజరంగదళ్ మతోన్మాద శక్తుల ఆగడాలు అదుపు లేకుండా పోయాయని ఆరోపించారు. రాష్ట్రంలోని గరగపర్రు, సూధాపాలెం, పెందుర్తిలో జరిగిన దాడులు ఇందుకు అద్దం పడుతున్నాయని వివరించారు. దీక్షా శిబిరంలో రాష్ట్ర కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపకుడు నల్లా విష్ణుమూర్తి, కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీలు పాల్గొని దళితుల దీక్షకు సంఘీభావం తెలిపారు. పలువురు బీసీ ప్రముఖులు మద్దతుగా నిలిచారు. నిరాహార దీక్షలో దళిత నాయకులు డీబీ లోక్, జంగా బాబూరావు, పెయ్యల శ్రీనివాసరావు, రామినీడి మురళి, శ్రీరాజ్, పి.జయబాబు, మోర్త వెంకటేశ్వరరావు, సాధనాల వెంకట్రావు, నూకపెయ్యి చిన్నా, ఉండ్రు బాబ్జీ, నెల్లి ప్రసాద్, మోకా సత్యం, నక్కా సంపదరావు, రేవు తిరుపతిరావు, గెడ్డం శ్రీనివాస్, యర్రా రామకృష్ణ, దుక్కిపాటి సత్యనారాయణ, వి.కిరణ్, పొలమూరి మోహన్, అంగర సరళాదేవి, మద్దా కృష్ణమూర్తి, యార్లగడ్డ రవీంద్ర, గెడ్డం తులసీభాస్కర్, అశోక్, ములపర్తి సత్యనారాయణ, బి.కామేశ్వరరావు, ఈతకోట బాలాస్వామి, ఉల్లింగి సత్తిబాబు పాల్గొన్నారు.



హర్షకుమార్ ఆధ్వర్యంలో దళితుల నిరాహార దీక్ష

ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధి

▸▸ జన్మభూమి కార్యక్రమంలో విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కళా వెంకట్రావు

ద్రాక్షారామ, జనవరి 6: ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు కృషి చేస్తున్నారని మంత్రి కిమిడి కళావెంకట్రావు పేర్కొన్నారు. రామచంద్రపురం మండలం చోడవరంలో శనివారం జన్మభూమి కార్యక్రమం వేడుకగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులు మంత్రి కిమిడి కళావెంకట్రావు, ఎమ్మెల్యే తోట త్రిమూర్తులకు సర్పంచ్ బిక్కిన వరలక్ష్మి, గ్రామస్థులు శనివారం ఘనస్వాగతం పలికారు. జోడుగుర్రాల రథంపై భారీ ఊరేగింపుతో వారిని గ్రామసభకు తీసుకువెళ్లారు. అనంతరం చోడవరంలో రూ.1.36కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రి కిమిడి కళా వెంకట్రావు ప్రారంభించారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో కళావెంకట్రావు, ఎమ్మెల్యేతోట, ఎంపీపీ వినకోటి శ్రీనివాస్‌లను సర్పంచ్ బిక్కిన వరలక్ష్మి, ఆమె భర్త వెంకటేశ్వరావు గజమాలలతో సత్కరించారు. మంత్రి సమక్షంలో పలువురు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ వినకోటి శ్రీనివాస్, ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ వైవీఎన్ ప్రసాద్, డీఈ సురేష్‌బాబు, ఏడీఈ ఏవీ రామారావు, ఏఈ శాస్త్రి పాల్గొన్నారు. పీఏసీసీఎస్ అధ్యక్షుడు బిక్కిన నీలయ్య, టీడీపీ నేతలు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి కళా వెంకట్రావు

అనుమానాలుంటే నివృత్తి చేసుకోండి

▸▸ మౌజన్ హత్య కేసులో ఆధారాలతోనే అరెస్టు ▸▸ అర్బన్ ఎస్పీ రాజకుమారి

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 6: గత నెల 29న రాజమహేంద్రవరం లాలాచెరువు మసీదులో మౌజన్ ఫరూఖ్ హత్యకేసును సాంకేతికపరమైన ఆధారాలతోనే చేధించామని అర్బన్ ఎస్పీ రాజకుమారి స్పష్టం చేశారు. ఆర్ అండ్ బీ అతిథి గృహంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మౌజన్ ఫరూఖ్‌ను హత్య చేసిన ఆరుముగం మణిరత్నం రూ.600 కోసం, రిస్టువాచీ కోసం మరోసారి, సెల్‌ఫోన్ కోసం ఒకసారి హత్యలు చేశాడని చెప్పారు. ఎవరికైనా అనుమాలుంటే తన ఫోన్ నెం 9440796502 ఫోన్ చేయవచ్చని చెప్పారు. ఖురాన్ విడి ప్రతులు పాక్షిక దగ్ధానికి మౌజన్ ఇంటి కర్టెన్‌కు నిప్పు పెట్టడానికి అతడి భార్యే కారణమని ఎస్పీ రాజకుమారి తెలిపారు.



కాకినాడలో ముగ్గులు వేస్తున్న మహిళలు

రంగవల్లుల హరివిల్లు

కాకినాడలో ఉత్సాహంగా ఏబీఎన్ -ఆంధ్రజ్యోతి ముగ్గులపోటీ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతున్న కాకినాడ కమిషనర్ శివపార్వతి



ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు




ద్వితీయ బహుమతి రూ.3వేలు అందుకుంటున్న డీఎస్ వీ లక్ష్మి(కాకినాడ).. పక్కనే ఆమె వేసిన ముగ్గు




మొదటి బహుమతి విజేత పి.ఆదిశ్రీ(రాజమహేంద్రవరం)ను అభినందిస్తున్న దృశ్యం.. పక్కన ఆమె వేసిన ముగ్గు




తృతీయ బహుమతి రూ.2వేలు అందుకుంటున్న పి.విజయవరలక్ష్మి(యానాం) పక్కన ఆమె వేసిన ముగ్గు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి మంగేష్



ముగ్గులను పరిశీలిస్తున్న కమిషనర్ శివపార్వతి







కన్సొలేషన్ బహుమతులు అందుకుంటున్న అమలాపురానికి చెందిన ఎస్.సుజాత, రావులపాలేనికి చెందిన సీహెచ్ సృజన, పి.మంగాదేవి, కాకినాడకు చెందిన కె.రమణకుమారి, పిఠాపురం మండలం విరవాడ గ్రామానికి చెందిన జి.దుర్గ

ఫల,పుష్ప ప్రదర్శన ప్రారంభం



యానాం, జనవరి 6: స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో 19 ఏళ్లుగా వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న 19వ ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభయ్యాయి. స్థానిక క్రీడాప్రాంగణంలో జరుగుతున్న ప్రజాఉత్సవాలకు హాజరైనపుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సాంఘిక సంక్షేమశాఖామంత్రి కందస్వామి, ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్‌తోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్, డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరుష్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్, పర్యాటకశాఖ డైరెక్టర్ మునుస్వామి, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, ఎస్పీ నితిన్ గోహ్వాల్ తదితరులు హాజరై ఈ ఫలపుష్ప ప్రదర్శన ప్రారంభించారు. ఈ ప్రదర్శన శనివారం నుంచి సోమవారం వరకూ మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఈ ఫలపుష్ప ప్రదర్శన యానాం, పరిసర ప్రాంత ప్రజలకు మంచి ఆహ్లాదకర వాతావరణాన్ని చేకూరుస్తుంది. వీటిలో తూర్పుగోదావరి జిల్లాలోని కడియం, రాజమండ్రి, బెంగళూరు, పూనే తదితర ప్రాంతాల నుండే కాకుండా యానాం వ్యవసాయ శాఖ, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పెంచుతున్న వివిధ రకాల జాతులు ఫలపుష్పాలను ప్రదర్శనకు ఉంచారు. ఇప్పటికే వివిద నర్సరీల నుంచి అనేక రకాల పూలమొక్కలు యానాం చేరుకున్నాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఫలపుష్ప ప్రదర్శనలో స్థానిక వ్యాపార సంస్థలకు సంబంధించి స్టాల్స్‌ను ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్పీ నితిన్‌గోహ్వాల్ నేతృత్వంలో సీఐ గిడ్ల సత్యనారాయణ, ఎస్సై శివకుమార్‌లు గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు.







యానా ప్రజా ఉత్సవాలకు హాజరైన అతిరథ మహారథులు



సినీ డైరెక్టర్ సుకుమార్‌కు సన్మానం

అట్టహాసంగా ప్రారంభమైన

యానాం ప్రజాఉత్సవాలు



పుదుచ్చేరి సీఎం నారాయణస్వామిని జ్ఞాపికతో సత్కరిస్తున్న మంత్రి మల్లాడి

యానాం, జనవరి 6: కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో కొన్నేళ్లుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడామైదానంలో ఇందుకు సంబంధించిన వేదిక ఎంతో కనులవిందుగా తయారుచేశారు. పుదుచ్చేరి పర్యాటకశాఖా, యానాం ప్రజల స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం పుదుచ్చేరి ఆరోగ్య, పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, సాంఘిక సంక్షేమశాఖామంత్రి కందస్వామి, ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్‌తోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్, డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరుష్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్, పర్యాటకశాఖ డైరెక్టర్ మునుస్వామి, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, ఎస్పీ నితిన్ గోహ్వాల్‌లు హాజరై ఉత్సవాలను లాంచనంగా ప్రారంభించారు. పదిహేనేళ్లుగా యానాం ప్రజాఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ సంవత్సరం అదే తరహాలో కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, ఎస్పీ నితిన్ గోహ్వాల్, వ్యవసాయశాఖ డీడీ శివశంకరమురుగన్ హాజరయ్యారు. ఈసందర్భంగా వీరు సభనుద్దేశించి మాట్లాడారు. అనంతరం వీరిని మంత్రి మల్లాడి కృష్ణారావు, ప్రజాఉత్సవాల కమిటీ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

సత్కారాలు: ప్రజాఉత్సవాలను పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం సినీ రంగ, వివిధ రంగాలలో ప్రముఖులను గౌరవంగా సత్కరించడం ఆనవాయితీగా వస్తుంది. ఈసందర్భం గా అతిథుల చేతులమీదుగా వివిధ రంగాల్లోని ప్రముఖులైన ప్రముఖ గాయకుడు పద్మభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, కేంద్రీయ హిందీ సమితి సభ్యులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆంధ్రజ్యోతి ఎడిటర్ డాక్టర్ కె.శ్రీనివాస్, ఘంటశాల కోడలు పార్వతిరవి ఘంటశాల, ప్రముఖ డైరెక్టర్ సుకుమార్, ప్రముఖ కవి కర్రి సంజీవరావు(శిఖామణి), పెనల గంగయ్య, నున్న రామకృష్ణారావు, మల్లిపూడి ఉదయశ్రీరామ్‌వినయ్ ఐఆర్‌ఎస్, ఇండియన్ ఆర్మీకి చెందిన లెఫ్టనెంట్ కల్నల్ ఓలేటి వీరనరేష్‌లను సత్కరించారు. అనంతరం సన్మాన గ్రహీతలు ప్రసంగించారు.



ఆంధ్రజ్యోతి ఎడిటర్ శ్రీనివాస్‌కు సన్మానం



రవిపార్వతి ఘంటశాలను సత్కరిస్తున్న సీఎం నారాయణస్వామి

అలరించిన సాంస్కృతిక సంబరం

యానాం, జనవరి 6: ప్రతీ ఏటా యానాం ప్రజాఉత్సవాలకు, ఇతర రాష్ట్రాల నుంచి, స్థానికంగా ఉన్న కళాకారులతో వివిధ నృత్య, సంగీత ప్రదర్శనలు ఏర్పాటుచేస్తుంటారు. ఈనేపథ్యంలో తొలిరోజు విశాఖపట్నానికి చెందిన విక్టరీ ఈవెంట్స్ అధినేత మెడిద విక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యంగా రవిపార్వతి ఘంటశాల బృందంచే భరతనాట్యం, ఒడిశా కళాకారులచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, ఏషియన్ విన్నర్ అక్తర్‌చే మ్యాజిక్, డ్యాన్స్‌షో ఆహూతులను కనువిందు చేశాయి. అలాగే విశాఖపట్నం కళాకారులచే ఆర్ట్ స్టెప్పర్స్ డ్యాన్స్ ప్రొగ్రామ్ తోపాటు ఆఫ్రికన్ సఫారీ కోబ్రా డ్యాన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.





సాంస్కృతిక కార్యక్రమాల్లో యువతుల ప్రదర్శనలు

ఆహా ఏమి రుచి..!



వంటల పోటీలను పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు, వివిధ రకాల వంటకాల



యానాం, జనవరి 6: యానాంలోని వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఫలపుష్ప ప్రదర్శనలో భాగంగా పలువురు మహిళలకు వంటల పోటీలను నిర్వహించారు. స్థానిక జీఎంసీ బాలయోగి క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు జరిగాయి. వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు మహిళలు వివిధ రకాల కాయగూరలు, పప్పు దినుసులతో ప్రత్యేకమైన వంటకాలను తయారు చేసి అందరిని ఆకర్షించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ నిర్ణేతలు ఈ వంటల పోటీలను పరిశీలించి ఉత్తమ వంటకాలను ఎంపిక చేశారు. ప్రజాఉత్సవాల ముగింపు రోజున గెలుపొందిన వారికి బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖా డీడీ శివశంకర మురుగన్ పర్యవేక్షించారు.

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్ సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్ డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్ రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్ (1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి..
1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకఛ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి...
1. ప్రాథమిక వనరులు(Primary Sources),
2. ద్వితీయ వనరులు(Secondary Sources).
ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్ లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్ డ్యూయీ, అగస్టన్
3) యశ్ పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
   a) Who is the speaker of these lines ?
   Ans: Mr. Henry slater
   b) Whom does 'they' denote?
   Ans: Elizabeth and Ben Jordan
   c) Why did the speaker doubt about their arrival ?
   Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier
2) They'll Stretch, won't they?
   a) Who is the speaker ?
   Ans: Mrs.Slater
   b) Who are these words addressed ?
   Ans: Mr. Slater
   c) What does 'they' denote ?
   Ans: Abel's slippers
3) What are they coming for? They have not been here for ages.
   a) What does 'for ages' mean?
   Ans: for so long
   b) 'They refer to ? '
   Ans: Mr and Mrs Jordan
4) Are you planning to pinch it ?
   a) Who is the speaker ?
   Ans: Victoria
   b)It refers to _______?
   Ans: Abel's bureau
5) I told him to put them on to stretch them; they were that new and hard
   a) Which phrase gives the meaning to wear ?
   Ans: put on
   b) Who is the speaker ?
   Ans: Amelia Slater
   c) Who had to put them on?
   Ans: Mr. Slater
6) Oh, grandpa, I'm so glad your are not dead!
   a) Who said this ?
   Ans: Victoria
   b) Why was the speaker happy?
   Ans: Because her grandpa was not dead
   c) Why was it assumed that grandpa was dead?
   Ans: Because grandpa was not moving
7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
   a) Who shared the things between them?
   Ans: Amelia ad Elizabeth
   b) Why did they share things?
   Ans: Because they thought that their father died
   c) Whose mother died ?
   Ans: The mother of Amelia and Elizabeth
8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
   a) Who is the speaker ?
   Ans: The potter
   b) Whom did he want to catch ?
   Ans: The donkey
   c) What did he want to do with him?
   Ans: He wanted to tie him up under the tree all night
9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
   a) Who is tall ?
   Ans: The horse
   b) Why did the potter sigh ?
   Ans: Because he found that the horse was tall and he couldn't climb it.
10) "Look how humble he is !" they said to each other
    a) Who does 'they' refer to ?
    Ans: People
    b) Who is humble ?
    Ans: The Potter
    c) Why did they think that he is humble?
    Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
   I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
   He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
   She hasn't come her for ages
4) Set foot : Enter
   He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
   She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
   They get their eye on money
7) Give away : Give without expecting anything in return
   He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
   He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
   Her might is nothing short of a lion's
10) For certain : Surely
    For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.
ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.
ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.
అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.
ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్‌ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్
కాల వ్యవధి: మూడు సంవత్సరాలు
ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.
విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.
అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.
చివరి తేదీ: 2018 జనవరి 25
చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.
ఇమెయిల్: fellowship.ncri@gmail.com
వెబ్‌సైట్: http://www.ncri.in/

అలరించిన వేషదారణలు

శంఖవరం, జనవరి6: జన్మభూమి-మాఊరులో నిర్వహిస్తున్న పల్లె సిరులు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కత్తిపూడి హైస్కూల్ విద్యార్థులు పలు వేషదారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యు.రామకృష్ణకుమారి, సునీత, జ్యోతి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, లోవరాజు, సుబ్బారావు, గిరి, విజయలక్ష్మి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



సమాచారం



ప్రభుత్వ వైఫల్యాలను చాటి చెప్పాలి: వైసీపీ

ఏలేశ్వరం,జనవరి6: జన్మభూమి గ్రామ సభల పేరుతో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అధికార, ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతుందని వైసీపీ కో-ఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ విమర్శించారు. శనివారం ఏలేశ్వరంలో నిర్వహించిన వైసీపీ శ్రేణుల సమావేశంలో పర్వత ప్రసంగించారు. జన్మభూమిలో ప్రభుత్వ పథకాల పంపిణీ పేరుతో పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, వైస్ ఎంపీపీ కొప్పుల బాజ్జి, పార్టీ మండల కమిటీ కన్వీనర్ కాశపు నూకాపతిరావు, శిడగం వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్, వాగు బలరాం, కర్రోతు గాంధీ, యిజ్జనగిరి శివప్రసాద్,పైల శ్రీధర్ పాల్గొన్నారు.

అన్నదానం

ఏలేశ్వరం,జనవరి6: సామంతుల చంద్రశేఖరరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన కుటుంబసభ్యులు దిబ్బలపాలెం కాలనీ లోనిఎయిమ్ ఫర్ సేవా బాలుర ఛాత్రాలయంలో అనాధ, పేదవిద్యార్థులకు అన్నదానం చేశారు. కౌన్సిలర్ మూది నారాయణస్వామి, భువనేశ్వరి,సుశీలాదేవి,స్వప్న, కోరాడ కృష్ణ, సామంతుల సత్యనారాయణ, సాయిపర్ణిక, సీతా రామ్,శైలజా, చరణ్ పాల్గొన్నారు.



● ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శంఖవరం మండలం

ఎంపీడీవో	8333003334
తహసీల్దారు	9849903906
వైద్యురాలు	9849517636
ఎస్ఐ అన్నవరం	9440796571
ఎంఈవో	9000896987
వ్యవసాయాధికారి	8886613615
ఏఈ గృహనిర్మాణశాఖ	7093930467
ఏపీవో ఉపాధిహామీ	9100973299
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	9100121123

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఎంసీఏ
జయశ్రీ	హలో

కత్తిపూడి:

సత్యనారాయణ	ఒక్కక్షణం

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	ఒక్కక్షణం

రూ.156కోట్లతో ప్రత్తిపాడు నియోజక అభివృద్ధి



ప్రత్తిపాడులో ప్రసంగిస్తున్న ఘంత్రి లోకేష్

ప్రత్తిపాడు ,జనవరి6: ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాన్ని రూ.156 కోట్లతో అభివృద్ధి పరిచామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రత్తిపాడులో శనివారం సాయంత్రం జరిగిన జన్మభూమి-మాఊరు సమావేశానికి స్థానిక సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం అభి వృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్నామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు రహదారులు, మంచి నీటికి సంబంధించి రూ.90కోట్ల ప్రతిపాదనలు అందజేశారని, ఒకసారి సమీక్షించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా,

పంచాయతీరాజ్ శాఖమంత్రి లోకేష్

పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజాతో కలిసి డ్వాక్రా మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. అలాగే రైతులకు రైతు రథం పథకంలో భాగంగా ట్రాక్టర్లు అందజేశారు. రానున్న మూడు నెలల్లో వాటర్‌గ్రిడ్ పథకాన్ని ప్రారంభించి ప్రతీ ఇంటికి వ్యక్తిగత కుళాయిలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఎంపీపీ బత్తుల లోవకుమారి, టీడీపీ నాయకులు గొంతిన సురేష్, పర్వత రాజబాబు, పర్వత సురేష్, తోట నగేష్, పోతుల విశ్వం, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు జ్యోతుల పెదబాబు, చెన్నాడ సత్తిబాబు, ఎంపీపీలు ఇటంశెట్టి భాస్కరబాబు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ సభ విజయవంతం

మంత్రి నారా లోకేష్ శనివారం పాల్గొన్న ప్రత్తిపాడు జన్మభూమి-మాఊరు సభ సూపర్ సక్సెస్ అయింది. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. 20 వేలమంది అంచనాతో సభాస్థలిని సిద్ధం చేశారు. అయితే మధ్యాహ్నం రెండు గంటలకే సభా ప్రాంగణం మహిళలు, డ్వాక్రామహిళలు, పార్టీ



డ్వాక్రా సంఘులకు రుణాలు మంజూరు చేస్తున్న ధృశ్యం

కార్యకర్తలు,ప్రజలతో నిండిపోయింది. ప్రత్తిపాడులో మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు,డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా ఘన స్వాగతం పలికారు. సమా వేశంలో అరగంటకు పైగా మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎంపీ తోట నరసింహం, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, చిక్కాల రామచంద్రరావు, జడ్పీచైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, టీడీపీ నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు తది తరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రిబాయి పూలే సేవలు ఆచరణీయం

రౌతులపూడి,జనవరి6: సావిత్రిబాయి పూలే సేవలు ఆచరణీయమని విద్యా వికాస వేదిక కో-కన్వీనర్ కేవీ రమణ అన్నారు. మల్లవరం, ఎంపీపీ పాఠశాలలో పంపన రమాదేవి అధ్య క్షతన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేవీ రమణ మాట్లాడారు. సాంఘిక దురాచారాలను రూపుమాపడంలో మహిళలకు విద్య చాలా ముఖ్యమన్నారు. విద్యతోనే అన్ని విజ యాలు సాధించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వై. ఎల్లయ్య కొరుప్రోలు చిట్టిబాబు, జి. నూకరాజు, జీవై పద్మ, కె. శ్రీను, పి.నాగచాందిని పాల్గొన్నారు.

ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

శంఖవరం,జనవరి6: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన రసీదును పాఠశాలలో అంద జేయాలన్నారు. అడ్మిషన్లకు ఏప్రియల్ 16న పరీక్ష జరుగుతుందన్నారు. వివరాలకు 991214 2611, 8008319578లో సంప్రదించాలన్నారు.

శంఖవరంలో నేడు 5కె రన్

శంఖవరం,జనవరి6: ఈనెల 7వతేదీన స్థానిక హైస్కూల్ నుంచి 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్డీ శ్రీనివాసు తెలిపారు. జన్మ భూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటలకు రన్ ప్రారంభమవుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఎస్. అగ్రహారంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

రౌతులపూడి,జనవరి6: ఎస్.అగ్రహారంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -2 క్యాంపు నిర్వహిస్తు న్నారు.ఎన్ఎస్ఎస్ పీవో ఎన్ఎల్ఎం మాణిక్యాంబ ఆధ్వర్యంలో ఆరు నుంచి 12 వరకూ గ్రామంలో క్యాంపు జరుగుతుంది. ఈ క్యాంపును శనివారం సాయంత్రం అన్నవరం దేవస్థానం ఈవో ఎం.జితేంద్ర ప్రారంభించి మాట్లాడారు. పారిశుధ్యంపై అవగాహనతో పాటు బహిరంగ మల విసర్జన వలన కలిగే అనార్థాలు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.గిరి, సర్పంచ్ చిందాడ రాజారత్నం, ఎంపీటీసీ సభ్యుడు సర్నం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాం బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నవరం దేవస్థానం ఈవో జితేంద్ర



ప్రత్తిపాడులో జనసందోహం

ప్రత్తిపాడు జనవరి6:: మంత్రి లోకేష్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ప్రత్తిపాడుకోలాహలంగా మారింది. చినశం కర్లపూడి నాయకులు పిల్లా పద్మరాజు, పిల్లా చిన్న ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ధర్మవరంలో దాట్ల అప్పన్నబాబు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. మంత్రి నారా లోకేష్‌కు డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా సమావేశం అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. సీఆర్పీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సీఆర్పీల అసోసియేషన్ మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేసింది. కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.సభ ప్రాంగ ణంలో శిశు సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, వెలుగు, పండ్ల తోటల పెంపకం శాఖలు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. వీటిని మంత్రి లోకేష్ తిలకించారు. సభా ప్రాంగణంలో ఎన్టీఆర్ వైద్యసేవల ఆరోగ్య మిత్రలు త్రిమూర్తులు, గంగాధర్, రాంబాబు, చంటి తదితరులు పుష్పాలతో అలంకరించిన చిత్రం ఆకట్టుకుంది.

మంత్రి లోకేష్ సభకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

ఏలేశ్వరం,జనవరి6: ప్రత్తిపాడులో శనివారం జరిగిన మంత్రి నారా లోకేష్ బహిరంగ సభకు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి వేలాది మంది కార్యకర్తలు వాహనాలపై ర్యాలీలో పాల్గొన్నారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పైల సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో సుమారు 1000 మంది టీడీపీ నాయకులు, యువత ర్యాలీ నిర్వహించారు. యర్రవరం జాతీయ రహదారిపై మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెద బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, ఎస్‌జీవీ సుబ్బారాజు, పైల సత్యనారాయణ, సుంకర రాంబాబు, జువ్విన వీర్రాజు, బస్వాప్రసాద్, బీర అరవిందు కుమార్, బూర్లు సత్తిబాబు పాల్గొన్నారు.

తరలివెళ్లిన నాయకులు

రౌతులపూడి, జనవరి 6: ప్రత్తిపాడులో మంత్రి నారా లోకేష్ పాల్గొనే బహిరంగ సభకు మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. రౌతులపూడి నుంచి సర్పంచ్ పైల సాంబ శివరావు, ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు, ఎ.మల్లవరం పీఏసీఎస్ అధ్యక్షులు పల్లి సూరిబాబు,సర్పంచ్ నాకిరెడ్డి అప్పలనాయుడు, ములగపూడి టీడీపీ అధ్యక్షుడు అంకంరెడ్డి సతీష్‌కుమార్, తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో గుమ్మరేగుల, ఎస్. పైడిపాల, శృంగవరం, రాపర్తి రామకృష్ణ, గొల్లు చిన దివాణం, యామన సురేష్‌బాబు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

బైక్‌ల ర్యాలీ

శంఖవరం, జనవరి6: ప్రత్తిపాడు జరిగిన మంత్రి లోకేష్ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. టీడీపీ నాయకులు వెన్నా ఈశ్వరుడు ఆధ్వర్యంలో భాబైక్‌లు, ఆటోలపై ప్రత్తిపాడు తరలివెళ్లారు. గౌతు నాగు ఆధ్వర్యంలో బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. శంఖవరం, నెల్లిపూడిలో



ఏలేశ్వరంలో మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పర్వత రాజబాబు, పర్వత సురేష్, బద్ది రామారావుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు

జగ్గంపేట నియోజకవర్గం

కళ్ళజోళ్ల పంపిణీ



కిర్లంపూడి, జనవరి 6: మండలంలోని వేలంకలో పెద్ద రామాలయం వద్ద గండే చెల్లారావు, కుమారుడు కాశీవిశ్వనాథ్ అధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి ఆపరేషన్ చేయించి మిగిలినవారికి తలకు సంబంధించిన వ్యాధు లకు, కళ్ళజోళ్లు 70 మందికి పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ గండే చినతమ్మన్న మాట్లాడుతూ నయనం ప్రధానమైనందున కంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కళ్ళజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో గండే రాయుడు, శీతాళ నారాయణమూర్తి, ఇంటి తమ్మాజీ, గండే రామలక్ష్మణమూర్తి, గండే గోపి, తాతీలు, బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

‘జన్మభూమి’తో సంక్షేమానికి బాటలు





జగ్గంపేట, కిర్లంపూడిలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో మాట్లాడుతున్న నాయకులు

గోకవరం, జనవరి 6: గ్రామాలలో సమస్యలను పరిష్కరించి ప్రజల సంక్షేమానికి బాటలు వేయడమే జన్మభూమి మా ఊరు ముఖ్య ఉద్ధేశ్యమని ఏంపీపీ ఈది రత్నజ్యోతి అన్నారు. మండలంలోని వెదురుపాక, రంపయర్రంపాలెంలో శుక్రవారం ఆయా సర్పంచ్‌లు బొట్టా రామకృష్ణ, కర్రి అరుణకుమారిశివరామకృష్ణ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభలు జరిగాయి. వెదురుపాకలో ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో మౌలిక సదు పాయాల కల్పనకు జన్మభూమి ఎంతగానో దోహదపడుతుంద న్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఆమె గ్రామస్థుల నుంచి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.వెం కట రమణారావు, తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణ, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జనభూమిలో ప్రజా సమస్యల స్వీకరణ

జగ్గంపేట రూరల్, జనవరి 6: మండలంలోని కాండ్రేగుల, మర్రిపాక గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. సర్పంచ్ లు బండారు వరలక్ష్మి, బచ్చల ఏసుబాబు ఆధ్వర్యంలో ఎంపీడీవో వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన గ్రామసభలకు మండల ప్రత్యేకాధికారి రమేష్‌బాబు హాజరయ్యారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, స్కాలర్‌షిప్‌లు అందించారు. అన్నప్రాసన, సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో రామిశెట్టి చంద్రరావు, వరుపుల రంగనాయకులు, గద్దే మారుతి, బండారు చిన్నయ్య, మేడిశెట్టి త్రిమూర్తులు, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పథకాల అందజేత

కిర్లంపూడి, జనవరి 6: మండలంలోని రామచంద్రపురం, తామరాడ గ్రామాల్లో సర్పంచ్ లు అనకుల శ్రీకాంత్, తాతపూడి అప్పయ్యమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభలు జరిగాయి. ఈ సభలకు మండల ప్రత్యేకాధికారి ఎం.రత్నప్రశాంతి హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, పింఛన్లు, స్కాలర్ షిప్‌లు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కంచుమర్తి రామలక్ష్మి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కిర్లంపూడిలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హెచ్ఎంను సన్మానిస్తున్న చిత్రం

విద్యతోనే సమాజాభివృద్ధి

జేఎన్టీయూకే వీసీ డాక్టర్ వీఎస్ఎస్ కుమార్

జగ్గంపేట/గండేపల్లి, జనవరి 6: గండేపల్లి మండలం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ ఎస్ఎస్ విద్యార్థి బృందం రంగంపేట మండలంలో గల దొడ్డిగుంటలో ఓడీఎఫ్ సర్వే వ్యక్తిగత మరుగుదొడ్డి వాడకం అవగాహన నిర్వహించినట్టు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను గ్రామంలో నిర్వహించే జన్మభూమి కార్యక్రమంలో అధికారులకు అందించినట్టు తెలిపారు. ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రామంలో గల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జేఎన్ టీయూకే వైస్‌ఛాన్సలర్ డాక్టర్ వీఎస్ఎస్ కుమార్, ఆదిత్య వైస్ చైర్మన్ ఎన్.సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డాక్టర్ టికె రామకృష్ణారావు, ప్రొఫెసర్ రమేష్, ఎన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి మెడల్ అందజేస్తున్న జేఎన్టీయూకే వీసీ



మంత్రి లోకేష్‌తో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ నవీన్ కుమార్

ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

గండేపల్లి, జనవరి 6: మండలంలోని కె.నాయకంపల్లిలో ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీరామారావు విగ్రహాన్ని రెండేళ్ల క్రితమే తయారు చేశారని, నారా లోకేష్‌తో ప్రారంభిం చేందుకు గ్రామంలోని యువకులు రెండేళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకోవడంతో జన్మభూమి-మా ఊరులో భాగంగా మంత్రి నారా లోకేష్ శనివారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామ పెద్దలు, యువకులు, జిల్లా, రాష్ట్ర మంత్రులు, నాయకుల ఆధ్వర్యంలో జరగడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు.



సమాచారం

‘8,9,10 తేదీల్లో రుణపరిష్కార పథకం సద్వినియోగం చేసుకోవాలి’

జగ్గంపేట, జనవరి 6: చిన్న, సన్నకారు రైతుల శ్రేయస్సు కోసం ఎస్‌బీఐ ఏర్పాటు చేసిన ఏకమొత్తం చెల్లింపు పద్ధతి కోసం రుణ సమాధాన్ (రుణపరిష్కార పథకం) ప్రవేశపెట్టామని ఆ బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈ నెల 8,9,10తేదీల్లో బకాయిదారులు ఎస్‌బీఐకు వచ్చి రుణ పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మంత్రి లోకేష్ పర్యటనకు తరలిన తెలుగు తమ్ముళ్లు

గోకవరం, జనవరి 6: గండేపల్లి మండలం కె.నాయకంపల్లిలో జరిగిన మంత్రి నారా లోకేష్ పర్యటనకు మండలంలోని పలు గ్రామాల నుంచి తెలుగు తమ్ముళ్లు బయలుదేరారు. గోకవరం, తంటికొండ, అచ్చుతాపురం, రంపయర్రంపాలెం, తిరుమలాయపాలెం, గాదెలపాలెం, మల్లవరం, కామరాజుపేట తదితర గ్రామాలనుంచి పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బయలుదేరారు.



‘ఆదిత్య’ విద్యార్థికి లైట్ మ్యూజిక్ పోటీల్లో ప్రథమస్థానం

జగ్గంపేట/గండేపల్లి, జనవరి 6: గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి కాకినాడ ఐడియల్ కళాశాలలో నిర్వహించిన యువ మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో లైట్ మ్యూజిక్ విభాగంలో ప్రథమ బహుమతి గెలుపొందినట్టు ఆదిత్య క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శ్రీస్వామి వివేకానంద జన్మదినం జనవరి 12న పురస్కరించుకుని నిర్వహిస్తున్న యువజనోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి లైట్ మ్యూజిక్ పోటీల్లో ఆదిత్య కళాశాల మెకానికల్‌కు చెందిన ఎండీ ఖాదర్ బుఖారి ప్రథమస్థానంలో నిలిచినట్టు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. వైస్ ప్రిన్సిపాళ్లు ప్రొఫెసర్ వి.శ్రీనివాసరావు, డాక్టర్ ఎస్.రమాశ్రీ అభినందించారు.

సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్ -1	ఎంసీఏ
స్క్రీన్ -2	హలో
రాజవేణి	ఆకలిపోరాటం
కృష్ణవేణి	మాతాంగి
వెంకటరత్నం	ఉన్నది ఒకటే జిందగీ
శ్రీ నాగేశ్వరా	ఇఈ



అవగాహన కల్పిస్తున్న ప్రత్తిపాడు జడ్జి శ్రావణ్‌కుమార్

యువత సామాజిక స్పృహతో మెలగాలి

ప్రత్తిపాడు జడ్జి శ్రావణ్‌కుమార్

కిర్లంపూడి, జనవరి 6: యువత విద్యలో రాణించి సామాజిక స్పృహతో మెలగాలని ప్రత్తిపాడు ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ అన్నారు. శనివారం జగపతినగరంలోని ఎస్‌వీఎస్ డిగ్రీ కళాశాలలో కరస్పాండెంట్ శ్వేత ఆధ్వర్యంలో జగపతినగరం సర్పంచ్ పెంటకోట నాగబాబు అధ్యక్షతన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథి జడ్జి జె.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ దేశ భద్రత నేటి యువతి, యువకులపై ఆధారపడి ఉందని, సమాజసేవ అలవరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ, పీ.శివ నాగేశ్వర రావు, వీ.ఆదినారాయణ, ఈ.రాంబాబు, పీ.నాగబాబు, బాలు, ఎం.నాగబాబు, పీఎల్‌వీఎస్, కె.దుర్గా, పోలారావు సంతోష్ పాల్గొన్నారు.



సోమవరంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

‘జనసేన సమన్వయకర్తల ఆత్మీయ సభ విజయవంతం చేయండి’

కిర్లంపూడి, జనవరి 6: మండలంలోని సోమవరం గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఈనెల 7 సాయంత్రం 3 గంటలకు జనసేన సమన్వయకర్తల ఆత్మీయసభ నిర్వహించ తలపెట్టినట్టు జనసేన నాయకులు తెలిపారు. దీనిలో భాగంగా శనివారం సాయంత్రం సభ ఏర్పాట్లను జనసేన నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఏనుగుపల్లి శ్రీనివాస్, మచ్చా శ్రీనివాస్, మంచికంటి వెంకటదుర్గారావు, సీరా ప్రభాకరరావు మాట్లాడుతూ జనసేన సమన్వయకర్తల ఆత్మీయ సభ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

వాకర్స్, హెల్త్‌క్లబ్‌లకు అవార్డులు

జగ్గంపేట, జనవరి 6: జగ్గంపేట వాకర్స్, హెల్త్ క్లబ్‌లకు డిస్ట్రిక్ట్ వాకర్స్ గవర్నర్ బహుమతులు అందజేశారని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొత్త కొండబాబు, కె.మంగన్న తెలిపారు. ఇంటర్నేషనల్ వాకర్స్‌క్లబ్ గుంటూరు వారు జగ్గంపేట వాకర్స్‌కు ప్రథమ, ద్వితీయ అవార్డులు అందించారన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ అధ్యక్షుడు సమ్మెట సాయిరాం, కార్యదర్శి చంద్రమౌళి వెంకటశాస్త్రి, వెత్సా నాగసత్యను అభినందించారు.

రేషన్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శికి మాతృవియోగం

జగ్గంపేట, జనవరి 6: రాష్ట్ర రేషన్ డీలర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంట్రా ప్రగడ రాంపండు మాతృవియోగానికి గురయ్యారు. రాంపండు తల్లి సీతామహాలక్ష్మి శుక్రవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర రేషన్ డీలర్స్ అధ్యక్షుడు, మండల నాయకులు, ఆర్యవైశ్యులు సంతాపం తెలిపారు.



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసేవారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాల పాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్ మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టుమొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.



అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.



పజిల్ పూరించండి

		9	
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.


భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి



sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(ప్రతి సంఖ్య 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)
జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు


దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం

నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి




జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి





గండేపల్లి మండలం కె.నాయకంపల్లిలో అభిమానులకు కరచాలనం చేస్తున్న మంత్రి లోకేష్



పండూరులో మంచినీటి పథకాన్ని స్విచ్చాన్ చేసి ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్

టెక్నాలజీతో గ్రామాల అభివృద్ధికి కృషి

పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్

జగ్గంపేట/గండేపల్లి, జనవరి 6: అధునాతన టెక్నాలజీతో గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పరుస్తానని రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం గండేపల్లి మండలం కె.నాయకంపల్లి గ్రామంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు లోకేష్, నిమ్మకాయల చినరాజప్ప, శాసనసభ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, కాకినాడ ఎంపీ తోట నరసింహం, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ కందుల కొండయ్యదొర ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయిన తరువాత ఆయనకు ఆఫీసు, ఇల్లు లేదన్నారు. రాజధాని ఎక్కడ పెట్టాలో తెలియక, దానికి కావలసిన నిధులులేని క్లిష్ట పరిస్థితుల్లో కూడా రాజధాని ఏర్పాటు జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 14వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు వేశామన్నారు. గతంలో సర్పంచ్ లకు సొంత భవనాలు ఉండేవి కావని టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 1628 పంచాయతీ భవనాలు, 584 మండల భవనాలు, 4200 అంగన్ వాడీ కేంద్రాలు నిర్మించామన్నారు. దోమలపై దండయాత్రలో భాగంగా 157 గ్రామ పంచాయతీల్లో 2700 కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి శ్రీకారం చుట్టామన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకర్లకు సెన్సార్లు పెడతామని, నాణ్యత ఉందా లేదా అన్నది అమరావతిలో కూర్చుని చూస్తానని నాణ్యత లేకుంటే ఇక్కడున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకుంటానన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రంలోని 12,918 పంచాయతీలను అభివృద్ధి పరుస్తానన్నారు. 2019లో భారీ మెజార్టీతో సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే నెహ్రూను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ అడిగిన పనులన్నీ చేస్తానని హామీ ఇస్తూ రూ.25కోట్ల పనులపై సంతకాలు చేశామన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ కోరిన మరో 20 అంశాలపై ఆయా శాఖల మంత్రులతో మాట్లాడి జగ్గంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

పారిశ్రామికవేత్తగా పురోభివృద్ధి సాధించారు

సామర్లకోట జనవరి 6: ఏడీబీ రహదారిలో రూ.500 కోట్లతో నిర్మించిన అపర్ణ టైల్స్ ఫ్యాక్టరీని శనివారం మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పేందుకు ప్రభుత్వం తరపున అధిక ప్రోత్సాహాన్ని కల్పించడం జరుగుతున్నట్లు చెప్పారు. అపర్ణ గ్రూపు సంస్థ చైర్మన్‌గా ఎస్ఎస్‌రెడ్డి అనూహ్య కాలంలో ఎంతో అభివృద్ధి సాధించి అపర్ణ టైల్స్ ఫ్యాక్టరీ ద్వారా పారిశ్రామికవేత్తగా ఎదగడం అభినందనీయమన్నారు. తొలిదశలో రూ.250 కోట్లతో అపర్ణ టైల్స్ సంస్థను ఏర్పాటు చేసిన అశ్విన్‌రెడ్డి ఇదే ప్రాంతంలో మరో రూ.250 కోట్లతో అభివృద్ధి చేసేందుకు సన్నాహాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా లోకేష్ అపర్ణ చైర్మన్ రెడ్డిని, డైరెక్టర్ ఎస్.అపర్ణరెడ్డిని అభినందించారు.

రూ.22 వేల కోట్లతో ప్రజలందరికీ రక్షిత తాగునీరు

కాకినాడ రూరల్, జనవరి 6: 2019 నాటికి రాష్ట్రంలో తాగునీటి సమస్య లేకుండా రక్షిత తాగునీరు అందించేందుకు రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. కాకినాడ రూరల్ మండలం పండూరులో నాబార్డు, ఆర్ఐడీఎఫ్-17 నిధులతో నిర్మించిన సూర్యారావుపేట సమగ్ర మంచినీటి పథకం రెండో దశను మంత్రి ప్రారంభించారు. పిఠాపురం బ్రాంచి కెనాల్ ద్వారా చిత్రాడ నుంచి గోదావరి జలాలను తరలించి నియోజకవర్గంలోని సూర్యారావుపేట, మరో 15 గ్రామాల్లోని 28 ప్రాంతాలకు రక్షిత తాగునీటిని ఈ పథకం ద్వారా అందిస్తున్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడకుండా రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. వాటిలో మొదటి దశ స్పెషల్ ప్యాకేజీ కింద ఇప్పటికే రూ.10 వేల కోట్లు వెచ్చించామన్నారు. మార్చి నాటికి రాష్ట్రంలో చేపట్టిన 240 తాగునీటి పథకాలను పూర్తి చేస్తామని, డిసెంబరు నాటికి అన్ని ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అందరికీ తాగునీరు అందించడంతో పాటు రాష్ట్రంలోని అన్ని ఓహెచ్ఆర్ ట్యాంకులను సెన్సార్‌లతో అనుసంధానం చేసి అమరావతి నుంచి నీటి నాణ్యతను పర్యవేక్షించే వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు.

మీ ఓటుతో మద్దతివ్వండి

(మొదటి పేజీ తరువాయి) ఇప్పటి వరకు 26 లక్షల మరుగుదొడ్డులు నిర్మాణం పూర్తయితే.. మార్చి 31 నాటికి మరో 14లక్షలు నిర్మించి కంప్లీట్ ఓడీఎఫ్ స్టేట్‌గా మార్చాలన్న లక్ష్యం పూర్తి కానుందన్నారు.

పొలాలకు గ్రావెల్ రోడ్లు:

వ్యవసాయ భూములకు రాకపోకల కోసం ప్రస్తుతం ఉన్న పుంతరోడ్లు, చిన్న చిన్న దారులను గ్రావెల్ రోడ్లుగా మారుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. మార్చి నెల నుంచి ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు.

తాగునీటి కోసం జిల్లాకు రూ 800 కోట్లు:

జిల్లాలో తాగునీటి అవసరాల కోసం రూ.800 కోట్లు మంజూరు చేయనున్నట్లు లోకేష్ తెలిపారు. నాయకంపల్లి, ప్రత్తిపాడు జన్మభూమి సభలలో ఈ హామీ ఇచ్చారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని.. దీని కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామన్నారు.

ఎమ్మెల్యే ఓడిపోవాలి.. చంద్రబాబు గెలవాలి.. సరికాదు..

గ్రామ, నియోజకవర్గాల స్థాయిలో సర్పంచ్, ఎమ్మెల్యే ఓడిపోవాలి.. పైన చంద్రబాబు సీఎం కావాలి.. అనే కాన్సెప్ట్ కొంతమందిలో ఉందని, ఈ పద్ధతి పోవాలని లోకేష్ పిలుపునిచ్చారు. ఇక్కడ సర్పంచ్‌నీ గెలిపించాలి.. ఎమ్మెల్యేనీ మెజార్టీతో గెలిపించుకోవాలి. ఇందుకోసం అంతా బాగా కష్టపడాలన్నారు. అరవై ఏడేళ్ల వయసులోనూ చంద్రబాబునాయుడు బాగా కష్టపడుతున్నారని.. అదే స్ఫూర్తితో మనమంతా కష్టపడి 2019లో అధికారంలోకి రావాలని లోకేష్ పార్టీ క్యాడర్‌కి పిలుపునిచ్చారు.

ప్రత్తిపాడు సభకు భారీ జనసందోహం

ప్రత్తిపాడులో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి-మా ఊరు సభకు భారీగా జనం తరలివచ్చారు. 30 వేలపైనే హాజరైనట్లు అంచనా. అధికారిక సభే అయినా.. ప్రత్తిపాడు టీడీపీ నాయకులు, ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా తదితరులు భారీ జనసమీకరణ చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు లోకేష్ వస్తారని ప్రచారం జరిగింది. అయితే 4.30 గంటల వరకు లోకేష్ రాకపోవడంతో వేలాదిమంది వెనుతిరిగి వెళ్లిపోయారు.

ముగ్గులు..సంస్కృతికి ప్రతిబింబాలు!

(మొదటి పేజీ తరువాయి)



మాట్లాడుతూ ఏబీఎన్, ఆంధ్రజ్యోతి అతి తక్కువ కాలంలో దినదిన ప్రవర్ధమానంగా ఎదిగి పాఠకుల అభిమానాన్ని సంపాదించిందన్నారు. కేవలం వార్తలకే పరిమితం కాకుండా మహిళలను ప్రోత్సహించి వారికి నచ్చిన ముగ్గులను ఒక వేదిక ద్వారా అందరికీ చూపాలనే ఉద్దేశంతో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ముగ్గుల పోటీ న్యాయ నిర్ణేతల్లో ఒకరైన బచ్చు ఉమా శ్రీదేవి(రాష్ట్ర ఉత్తమ మహిళ టీచర్ అవార్డీ) మాట్లాడుతూ రెండు గంటలు అదే పనిగా ధ్యాస పెట్టి మంచి ముగ్గు వేయడమనేది ఒక కళ అని అభివర్ణించారు. 60మంది ముగ్గులు వేశారని, ఏ ముగ్గు బాగుందో చెప్పడానికి తనకు చాలా సమయం పట్టిందన్నారు. కార్యక్రమానికి ఎడిషన్ ఇన్ చార్జి బీహెచ్ వీ మంగేష్ అధ్యక్షత వహించారు. మరో న్యాయనిర్ణేత, ప్రముఖ న్యాయవాది ఎల్.పద్మావతి, బ్యూరో ఇన్ చార్జి వి.శ్రీనివాస్, అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్ పి.కృష్ణారావు, సర్క్యులేషన్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, కాకినాడ స్టాఫ్ రిపోర్టర్ సరాకుల మోహన్ రావు, విలేకరులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్పాన్సర్స్

ముగ్గుల పోటీలకు ప్రధాన స్పాన్సర్స్‌గా టాటా జెమిని టీ, డిగి సెల్, గోల్డ్ డ్రాప్, అమృతబిందు సంస్థలు వ్యవహరించాయి. స్థానికంగా కాకినాడ చందన బ్రదర్స్, కిరణ్ విలాస్, ఉలవచారు హోటళ్ల యాజమాన్యం స్పాన్సర్ అందించాయి.

విజేతలు

రాజమహేంద్రవరం నుంచి వచ్చిన పి.ఆదిశ్రీ మొదటి బహుమతి సాధించారు. రూ.5వేలు అందుకున్నారు. కాకినాడకు చెందిన డీఎన్ వీ లక్ష్మి ద్వితీయ బహుమతి రూ.3వేలు, యానాంకు చెందిన పి.విజయవరలక్ష్మి తృతీయ బహుమతి రూ.2వేలు అందుకున్నారు. అమలాపురానికి చెందిన ఎన్ .సుజాత, రావులపాలేనికి చెందిన సీహెచ్ సృజన, పి.మంగాదేవి, కాకినాడకు చెందిన కె.రమణకుమారి, పిఠాపురం మండలం విరవాడ గ్రామానికి చెందిన జి.దుర్గ కన్సొలేషన్ బహుమతులు అందుకున్నారు.

దినఫలాలు

అదృష్ట సంఖ్యలు : 1, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





పసుపుమయంగా ప్రత్తిపాడు

- విజయవంతంగా మంత్రి నారా లోకేష్ బహిరంగ సభ
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి లోకేష్



మహిళలకు చీర సారె పంపిణీ చేస్తున్న లోకేష్




వేదికపై సాంస్కృతిక ప్రదర్శనలు



ప్రత్తిపాడులో ట్రాక్టర్ నడుపుతున్న మంత్రి నారా లోకేష్

కల్వర్టు నిర్మాణానికి ఎంపీపీ భూమిపూజ

రంగంపేట, జనవరి 6: ఈలకొలను గ్రామ పంచాయతీ పరిధిలోని సిమెంటు కల్వర్టు నిర్మాణానికి ఎంపీపీ ఎన్.వీరవేణి భూమిపూజ చేశారు. పంచాయతీ నిధులతో నిర్మించనున్న ఈ కల్వర్టు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, గ్రామస్థుల కోరిక మేరకు నిర్మాణం చేపట్టామని సర్పంచ్ సాయిబాబు తెలిపారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎన్.త్రిమూర్తులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



సమాచారం

జన్మభూమిలో నేడు 5 కె రన్

రంగంపేట, జనవరి 6: జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 5 కె రన్‌ను రంగంపేట ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభిస్తామని ఈవోపీఆర్డీ సురేష్‌బాబు తెలిపారు. ఈ రన్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఈ రన్‌లో మండలస్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు.

నేడు పాఠశాలలు తెరచి ఉంచాలి

రంగంపేట, జనవరి 6: జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నందున ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు తెరిచి ఉంచాలంటూ జిల్లా విద్యాశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేసారు. మండలంలోని పాఠశాలను తెరిచి ఉంచాలని, మధ్యాహ్న భోజనం పెట్టాలంటూ మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరావు ఉపాధ్యాయులకు ఉత్తర్వులు, సెల్‌ఫోన్ మెసేజ్‌లు పంపించారు. సెలవు రోజున పాఠశాల పెట్టాలంటే ముందుగా విద్యార్థులకు చెప్పాలని, పాఠశాలలు మూసివేసిన తర్వాత పంపితే ఎలా అంటూ పలువురు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు తెరచి ఉంచాలన్న ఆదేశాలను పాటించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కూడా పెడతామన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న అనపర్తి సీఐ శ్రీనివాస్

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

బిక్కవోలు, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా అనపర్తి, బిక్కవోలు, రాయవరం మండలాల పరిధిలో ఎవరైనా కోడిపందాలు ఆడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అనపర్తి సీఐ డి.శ్రీనివాస్ హెచ్చరించారు. బిక్కవోలు పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోడిపందాల నిర్వహణకు స్థలాలు ఇచ్చినా లేదా కత్తులు కట్టినా ప్రోత్సహించే వారిపైనా బైండోవర్, నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఇప్పటికే మూడు మండలాలలో ఆటోలలో కోడిపందాలు నిషేధమని విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. అద విధంగా జూదం, కోడిపందాలు, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈయన వెంట బిక్కవోలు ఎస్ఐ బి.వినయ్‌ప్రతాప్ వున్నారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ	అదిరింది
సత్యగౌరి	ఒక్కడు మిగిలాడు



బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామసభలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



రంగంపేట మండలం మర్రిపూడిలో చంద్రన్న సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



అనపర్తి మండలం పొలమూరు జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

బిక్కవోలు, జనవరి 6: ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని జెడ్‌పీటీసీ సభ్యురాలు కరుపోతు రాణి అన్నారు. ఊలపల్లిలో శనివారం సర్పంచ్ గేదెల సత్యనారాయణ అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. సభలో జెడ్‌పీటీసీ మాట్లాడుతూ అధికారులందరూ ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారన్నారు. అనంతరం సభలో చేనేత పింఛన్లు, జాబ్‌కార్డులు, విద్యార్థులకు చంద్రన్న ఉపకార వేతనాలను ఎంపీపీ బేరా వేణమ్మతో కలసి అందజేసారు. గ్రామంలో 91 మంది నుంచి ఫిర్యాదులు అందాయని ఇన్‌చార్జి ఎంపీడీఓ బి.అశోక్‌కుమార్ తెలిపారు. కార్యక్రమం లో మండల ప్రత్యేకాధికారి వి.సురేష్, బిక్కవోలు పీహెచ్‌సీ చైర్మన్ తొండాపు సురేష్‌రెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ టి.తేజోమణి, ఏవో సీహెచ్ శివశ్రీనివాస్, ఎంఈవో వై.శివరామకృష్ణయ్య, ఏపీవో అగస్టీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

రంగంపేట, జనవరి 6: రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ఉపాధి హామీ నిధులను వినియోగిస్తున్నారని అనపర్తి ఎమ్మెల్యే ఎన్.రామకృష్ణారెడ్డి తెలిపారు. జన్మభూమి మా ఊరులో భాగంగా మర్రిపూడిలో సర్పంచ్ కాదా నాగమణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం రూ.5 వేల కోట్లు కేటాయించిందని, త్వరలో అన్ని పాఠశాలలకు ప్రహరీలు, గదుల నిర్మాణం చేపడతారని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఐసీడీఎస్ పీడీ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి గర్భిణిలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పి.నళినీకాంత్, పీహెచ్‌సీ చైర్మన్ ఎన్.త్రిమూర్తులు, మండల ప్రత్యేకాధికారి నాగలత, ఎంపీటీసీ పి.కృష్ణవేణి, ఎంపీడీవో విజయభాస్కర్, తహసీల్దార్ కృష్ణమూర్తి, ఏఈలు భరత్‌రావు, శ్రీనివాసరావు, ఎంఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సంకాంత్రి కానుకల పంపిణీ

అనపర్తి, జనవరి 6: అన్ని వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పొలమూరు గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు గ్రామసభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలలో తాగునీరు, రోడ్లు వంటి అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తేతలి ఉమామహేశ్వరి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కర్రి వెంకటరామారెడ్డి, తహసీల్దార్ ఆదినారాయణ, ఎంపీడీవో మాలతి, మండల ప్రత్యేకాధికారి కాకి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి

అనపర్తి, జనవరి 6: వివేకానందుని జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేటితరం విద్యార్థులు పురోగతి సాధించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. శనివారం అనపర్తిలోని జీబీఆర్ విద్యా సంస్థల సెమినార్ హాల్‌లో జరిగిన యువజనోత్సవాలను ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మరో అతిథిగా పాల్గొన్న రామచంద్రపురం డీఎస్పీ సంతోష్ మాట్లాడుతూ వివేకానందుని భావజాలం వ్యాప్తికి శ్రీరామకృష్ణ సేవా సమితి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇటీవల స్వామి సాహిత్యంపై జరిగిన పోటీ పరీక్షలలో ప్రతిభ కనబరచిన ముగ్గురు విద్యార్థులకు వివేకానందుని పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు పడాల సుబ్బారెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గాప్రసాద్, న్యాయమూర్తి చెల్లయ్యబాబు, విద్యాసంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

బిక్కవోలు, జనవరి 6: బిక్కవోలు ఉన్నత పాఠశాలలో శనివారం యూటీఎఫ్ మండల మహిళా నేతల ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అరుణకుమారి, జిల్లా కార్యదర్శి వి.సోని, జిల్లా యూటీఎఫ్ మహిళా సబ్‌కమిటీ అధ్యక్షురాలు కె.మంగారాణి, ఎంఈఓ వై.శివరామకృష్ణయ్య, హెచ్‌ఎం డివి. రాఘవరెడ్డి, యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు యు. అంజనీకుమార్, డివివి సత్యనారాయణ, ఆఫీసు బేరర్లు పాల్గొన్నారు.

రంగంపేట, జనవరి 6: సావిత్రీబాయిపూలే జయంతిని పురస్కరించుకుని శనివారం యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు చదువులోపాటు సమాజంలో క్రమశిక్షణతో మెలగాలని జిల్లా యూటీఎఫ్ జిల్లా మహిళా ఉపాధ్యాయురాలు విజయగౌరి సూచించారు. రంగంపేట ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులు 181 మందికి యూటీఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను సమకూర్చగా ఈ మెటీరియల్‌ను రంగంపేట ఎంపీపీ ఎన్.నాగసత్యవీరవేణి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎన్.త్రిమూర్తులు పంపిణీ చేసారు. కార్యక్రమంలో పలువురు మహిళా ఉపాధ్యాయినులు యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌కు కోళ్ళఫారంవాసుల వినతిపత్రం



రంగంపేట, జనవరి 6: దివంగత ఎన్టీ రామారావు 1985లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించిన అంబేద్కర్ కోళ్ళఫారంలోని ఇళ్లకు మరుగుదొడ్లను నిర్మించి ఇవ్వాలని కోటపాడు శివారు ఏడీబీ రోడ్డులోని అంబేద్కర్ కోళ్ళఫారం వాసులు దాసరి నాగేశ్వరరావు, వారా ప్రసాద్ ఆధ్వర్యంలో మంత్రి లోకేష్‌కు వినతిపత్రం అందించారు. నాయకంపల్లి వెళుతున్న మంత్రి కాన్వాయికి ప్రక్కనే కోళ్ళఫారం వాసులు ప్లకార్డులలో రోడ్డు వెంట నిలుచున్నారు. మంత్రి లోకేష్ కాన్వాయ్‌ని ఆపి ఏమి కావాలంటూ అడిగారు. వారి సమస్యలపై స్పందించిన మంత్రి అదే కారులో ఉన్న కలెక్టర్ కార్తికేయ మిశ్రాను ఆదేశించారు. మరుగుదొడ్లను నిర్మించాలంటూ మంత్రిని కోరిన అరగంటలో అధికారులు అప్రమత్తం అయ్యారు. దీంతో ఈవోపీఆర్డీ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి కుమార్ కాలనీని సందర్శించారు. ఈ కాలనీలో ఎన్ని ఇళ్ళు ఉన్నాయి? ఎన్నింటికి మరుగుదొడ్లు కావాలో తక్షణం సర్వే చేసి రిపోర్టు ఇవ్వాలని ఎంపీడీవో విజయభాస్కర్ ఆదేశాలు జారీ చేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

మండపేట, జనవరి 6: మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కట్టుబడి వున్నామని మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్మన్ చాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో 134 మంది పారిశుధ్య కార్మికులకు నూతన యూనిఫాంలను చైర్మన్, ప్రకాష్, కమిషనర్ వీవీ కన్యాకుమారి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చుండ్రు రాంబాబు, వాసా రవికిరణ్ బండి గోవింద, టీడీపీ నాయకులు శిరగు ఈశ్వరరావు, చింతల శ్రీను, శానిటరీ సిబ్బంది, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య సిబ్బందికి యూనిఫామ్‌లను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, కమిషనర్ కన్యాకుమారి తదితరులు

రేపు వెంకటేశ్వరస్వామికి లక్ష తులసీ పూజ

ధవళేశ్వరం, జనవరి 6 : ధవళేశ్వరంలోని శ్రీదేవిభూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని సోమవారం లక్ష తులసీ పూజ నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కొప్పిశెట్టి కోటేశ్వరరావు, ఆలయ మేనేజర్ ఎన్.సుబ్బారావు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.



నగర వనంలో ఔషధ మొక్కలు

- 1997లో 250 రకాలు
- ఇప్పుడు రుద్రాక్షతో సహా 417 రకాలు
- బొటానికల్ గార్డెన్స్‌లో ఆరోగ్యానికి ఉపయోగపడే సమాచారం

• పర్యాటకం

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 6: మనం పిచ్చి మొక్కలు అనుకుని ఆరోగ్యానికి ఉపయోగపడే ఎన్నో రకాల మొక్కలను పీకి పారేస్తాం. పెరట్లో ఉన్నా మనకు వాటి ఔషధ విలువ తెలియదు. అందుకే ఔషధ మొక్కపై అవగాహన కల్పించడానికి, అవి ఎలా ఉంటాయి. ఉపయోగాలేమిటి అనే విషయాలు తెలపాలనే చక్కటి తలంపుతో అటవీశాఖ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలను ప్రత్యేకంగా పెంచుతున్నారు. లాలాచెరువుకు దగ్గరలో 250 ఎకరాల విస్తీర్ణంలోని ఉన్న నగరవనంలో ఈ ఎథ్నో బొటానికల్ గార్డెన్స్ ఉంది. ఎంట్రీ ఫ్రీ. కచ్చితంగా చూడాల్సిన గార్డెన్స్. దీనివల్ల మన చుట్టూ ఉన్న విలువైన మొక్కల గురించి అవగాహన వస్తుంది. ఆరోగ్యానికి అవి చేసే మేలు గురించి, ఏ మొక్క ఏఏ వ్యాధులకు పనిచేస్తుంది, ఏ విలువైన ఔషధం కలిగి ఉంది అనేవి కూడా తెలుసుకోవచ్చు.


ఎథ్నో బొటానికల్ గార్డెన్

మల్టీ విటమిన్ మొక్క తెలుసా...

అదేంటి.. మల్టీ విటమిన్ ట్యాబ్లెట్ ఉంటుంది. కానీ మొక్క ఏంటి.. అనుకుంటున్నారా.. ఈ గార్డెన్‌కు వెళ్తే మల్టీ విటమిన్ మొక్కను చూడవచ్చు. దీని ఆకులు మల్టీ విటమిన్ల ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. ఇదొక్కటే కాదు. ఆయుర్వేదంలో ఎంతో విలువైన ఎన్నో ఔషధ మొక్కలు ఇక్కడ ఉన్నాయి. పాముకాటుకు వాడే నల్ల, తెల్ల విసర, గిరిపుత్రులు విరివిగా వాడే, ఏజెన్సీ యాంటిబయాటిక్‌గా పిలిచే రాజుల దుంప(దుంపరాష్ట్రం) లతోపాటుగా కలబంద, వట్టి వేరు, సర్పాక్ష, అశ్వగంధ, పాపిడి, దవనం, నిమ్మ తులసి, సీమ చిత్రమాల, పగడం, నేల వేము, నల్లపులి, కచ్చోరం, ఉచ్చింత, కర్పూరవల్లి, జెండురుస.. ఇలా 417 రకాల మొక్కలు చూడవచ్చు.

30ఏళ్ల క్రితం నుండే..

2016, నవంబర్ 19న ఇక్కడ నగరవనాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. 1997 నుంచే ఇక్కడ ఔషధ మొక్కలను పెంచుతున్నారు. ఔషధ మొక్కల్లో పొదలు, గుబురు, చెట్లుగా ఉంటాయి. అన్నీ ఇక్కడ చూడవచ్చు. ప్రారంభ దశలో 250 రకాల మొక్కలతో ఉండగా ప్రస్తుతం రుద్రాక్షతో సహా 417 రకాలు ఉన్నాయి. వివిధ ప్రాంతాల నుంచి కూడా తీసుకువచ్చి ప్రదర్శన కోసం పెంచుతున్నారు. బెంగళూరు ధన్వంతరి నుంచి నల్లవావిలి, నల్ల పసుపు, మూడు పలకల నల్లేరు, వస, మారేడుమిల్లి అటవీ ప్రాంతం నుండి నేల గుమ్మడి, సర్పగంధ, దుంప రాష్ట్రం, ఎర్రచిత్రమాను వంటివి తీసుకువచ్చారు.

ఎనర్జీ కోసం ఆరోగ్యపచ్చ...

కేరళలో దాదాపు 4వేల రకాల చెట్లు, మొక్కలు ఉండగా, 1200కు పైగా ఔషధ గుణాలు కలిగిన మొక్కలు ఉన్నాయి. వాటిలో ఆరోగ్యపచ్చ ఒకటి. దీనికి కేరళకు మాత్రమే పేటెంట్ రైట్స్ ఉన్నాయి. దీన్ని అక్కడి కూలీలు అలసట రాకుండా ఉండడానికి వాడతారు. ఆరోగ్యపచ్చను కూడా కేరళ నుంచి తీసుకువచ్చి ఇక్కడ ప్రయత్నించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించక అది బతకలేదు.


మల్టీ విటమిన్ మొక్క


వివిధ రకాల ఔషధ మొక్కలు

వాహ్వాలీబాల్

• స్పోర్ట్స్

- పైకి జంప్ చేసి షాట్ కొడితే... ఆ మజాయేవేరు
- ఆటలో వేగం పెరిగిన వాలీబాల్
- అత్యంత ప్రాచుర్యం పొందిన గ్రామీణక్రీడగా పేరు

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 6: వాలీబాల్... గ్రామీణ ప్రాంతాల యువతకు పరిచయం అక్కరలేని ఆట ఇది. పట్టణ ప్రాంతాల్లోనూ చాలామంది యువత వాలీబాల్ ఆడకపోయినా దగ్గర్నుంచో, దూరం నుంచో చూసినవారు చాలామందే ఉంటారు. రాజమహేంద్రవరం, కాకినాడ వంటి నగరాల్లో చాలా మంది యువత వాలీబాల్ ప్రాక్టీస్‌ను నిరంతరాయంగా కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో సాయంత్రమైతే చాలు నెట్, వాలీబాల్ పట్టుకుని అక్కడి యువత పొలాల్లోని కోర్టులకు పరుగులు పెడుతుంటారు. చీకటిపడినా మ్యాచ్‌లు ఆడుతూనే ఉంటారు. గ్రామీణప్రాంతాల్లో ఉండే స్కూళ్లలోనూ వాలీబాల్ ప్రాక్టీస్ చేసుంటారు. ఇక, గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లోని ప్లే గ్రౌండ్సులో వాలీబాల్ ఆటకు తిరుగులేదు. ఏజెన్సీ ప్రాంతాల పోలీస్టేషన్లు, పోలీస్‌క్వార్టర్స్ గ్రౌండులో కచ్చితంగా వాలీబాల్ గ్రౌండు ఉంటుంది. వీరికి ఇదో డైలీ ఇదో ఎక్సర్‌సైజ్‌లా ఉంటుంది. ఇంతటి ప్రాచుర్యం పొందిన వాలీ బాల్.... పూర్తిగా గ్రామీణక్రీడ అంటే చాలామందికి నమ్మకం కుదరదు. జి ల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతో పాటు సీతానగరం, రాజానగరం, పిఠాపురం, గొల్లవల్లి ప్రాంతాల్లో పురుషుల వాలీబాల్ జట్లు బలంగా ఉన్నాయి. అమలాపురం సమీపంలోని ముంగండలో కొంతమంది బాలికలు వాలీబాల్ ఆటలో రాటుదేలి ప్రతిభ చూపుతున్నారు. ఇతర ప్రాంతాల్లోను యువత, విద్యార్థులు వాలీబాల్ ఆడుతున్నా ఆయా ప్రాంతాల్లో సరైన కోచ్‌లు, పీఈటీలు లేకపోవడంతో ఇలాంటివారు వెలుగులోకి రాలేకపోతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో మన జిల్లా వాలీబాల్ జట్టు నాలుగో స్థానంలో ఉన్నాయి. ఫస్ట్ ప్లేస్‌లో విశాఖపట్నం కొనసాగుతుంటే సెకండ్‌ప్లేస్‌లో కృష్ణా కొనసాగుతోంది.

ఐదు కేటగిరీలుగా మ్యాచ్‌లు ..

వాలీబాల్ పోటీలు మొత్తం ఐదు కేటగిరీల్లో మ్యాచ్‌లు నిర్వహిస్తుంటారు. మినీ, సబ్ జూనియర్స్, జూనియర్స్, యూత్, మెన్ విభాగాల్లో పోటీలు జరుగుతుంటాయి. పురుషులు/మహిళలు ఈ ఐదు విభాగాల్లోనూ వేర్వేరుగా పోటీపడుతుంటారు. జిల్లా వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారులను ఎంపిక చేసి టోర్నమెంట్లకు పంపిస్తుంది. మన జిల్లా నుంచి ప్రతి ఏటా 15 నుంచి 20 మంది వాలీబాల్ క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు వెళ్తుంటారు. జాతీయస్థాయికి వెళ్లగలిగినా అక్కడినుంచి వెనుదిరగాల్సి వస్తోంది. ప్రస్తుతం మన జిల్లా నుంచి అంత ర్జాతీయస్థాయి క్రీడాకారుడు ఒక్కరు కూడా లేరు. ఐదేళ్లక్రితం కాకినాడ-యానాం ప్రాంతానికి చెందిన శ్రీకాంత్ ఇండియా జట్టుకు కెప్టెన్‌గా అంతర్జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఇన్‌కంట్యాక్సు అధికారిగా ఉద్యోగం చేస్తున్నారు. అప్పటినుంచి ఒక్క ప్లేయర్ కూడా అంతర్జాతీయస్థాయికి ఎదగలేకపోయారు. ఇటీవల చిత్తూరు జిల్లా చిత్తూరులో జరిగిన మెన్ ఇంటర్ డిస్ట్రిక్టు ఛాంపియన్‌షిప్‌లో జిల్లా పురుషుల జట్టు మంచి ప్రతిభ చూపించి ద్వితీయ స్థానంసాధించింది.


చిత్తూరులో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్‌షిప్‌లో రన్నర్స్‌గా నిలిచిన క్రీడాకారులు

రైల్వే, పోస్టల్‌శాఖల్లో ఉద్యోగాలు



ప్రతిభ చూపిన వాలీబాల్ క్రీడాకారులకు రైల్వే, పోస్టల్‌శాఖల్లో ఉద్యోగాలు లభిస్తాయని జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి వై.బంగార్రాజు తెలిపారు. ఈ రెండు ప్రభుత్వశాఖలు క్రీడాకారులను బాగా ఎంకరేజ్ చేస్తున్నాయన్నారు. పోలీస్‌శాఖలోను ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. వాలీబాల్ గేమ్‌కు ప్రస్తుతం ఉన్న ఎంకరేజ్‌మెంట్ చాలదని, ఇంకా కావాలని అన్నారు. ఈ ఏడాది ఫెడరేషన్ కప్ ఛాంపియన్‌షిప్ పోటీలు మన రాష్ట్రానికి కేటాయించారని, మార్చిలో భీమవరంలో ఈ పోటీలు జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు.

జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి వై. బంగార్రాజు

వాలీబాల్ ఆడాలంటే ఇలా ఉండాలి..

నిజానికి వాలీబాల్ ఆట వైవిధ్యభరితంగా సాగుతుంది. సర్వీస్ అందుకున్న ఆటగాడు దాన్ని సెట్టర్‌కు అందించిన మరుక్షణమే అటాకర్ పైకి జంప్ చేసి ఆ బాల్‌ను వాయువేగంతో కోర్టులోకి కొడతాడు. ఈ దృశ్యం ఆటను చూసే వీక్షకుల్లో ఒక్కసారిగా మంచి ఊపునుతెస్తుంది. ప్రత్యర్థి కోర్టులోని అటాకర్ బాల్‌ను అడ్డుకునే ప్రయత్నంలో విజయం సాధించితే చప్పట్లతో ఆ ప్రాంతం మారుమోగుతుంది. ఇక, వాలీబాల్ ఆడేందుకు ఒక టీమ్‌కు 12మందిని ఎంపిక చేస్తారు. వీరిలో ఆరుగురు మాత్రమే మ్యాచ్ ఆడతారు. మిగిలినవారంతా సబ్‌స్టిట్యూట్‌లుగా ఉంటారు. వాలీబాల్ కోర్టులో సెటర్, అటాకర్, యూనివర్సల్, క్విక్ అటాకర్, లిబ్రో స్థానాల్లో ఆటగాళ్లు ఆడుతుంటారు. గతంలో అటాకర్‌కు బాల్ ఇచ్చేవారిని లిఫ్టర్ అనేవారు. ఈ లిఫ్టర్‌నే ఇప్పుడు సెట్టర్‌గా పిలుస్తున్నారు. మిగిలినవారంతా ఆయా స్థానాల్లో ఆడుతారు. లిబ్రో కేవలం డిఫెన్స్ మాత్రమే ఆడతాడు. ఇక కోర్టు 18 మీటర్ల పొడవు, 9 మీటర్ల వెడల్పుతో ఉంటుంది. నెట్ ఎత్తు పురుషులు, మహిళలు, జూనియర్స్-స్కూల్ లెవెల్స్‌కు వేర్వేరుగా ఉంటాయి. పురుషులకు నెట్ ఎత్తు 2.43 మీటర్లుగా ఉంటే, మహిళలకు 2.36 మీటర్లు, జూనియర్స్-స్కూల్ లెవెల్‌కు నెట్ ఎత్తు 2.24 మీటర్లుగా ఉంటుంది. బెస్ట్ ఆఫ్ ఫైవ్ తరహాలో ఈ మ్యాచ్ జరుగుతుంది. మ్యాచ్‌లో మొత్తం 25 పాయింట్లు ఉంటాయి. టైంతో పనిలేదు. ఎవరు ముందుగా ఎక్కువ పాయింట్లు సాధిస్తే వారే గెలుస్తారు. వరుసగా మూడు మ్యాచ్‌లు ఎవరు గెలిస్తే వారే విజేత అవుతారు. చెరో రెండు మ్యాచ్‌లు గెలిచి సమ ఉజ్జీలుగా నిలిస్తే విజేతను ఖరారు చేయడానికి ఐదో మ్యాచ్ 15 పాయింట్లకే నిర్వహిస్తారు.

నేడు, రేపు..

● నేడు శ్రీగౌతమీ స్మార్ట్ స్కూల్‌గ్రౌండ్స్‌లో ఉదయం 9.30కు ఆంధ్రజ్యోతి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.

● నేడు టింబర్ మర్చంట్ హాల్‌లో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ ప్రమాణ స్వీకారం జరుగుతుంది.

●నేడు ఆర్ట్స్ కళాశాల మైదానంలో రాత్రి స్టార్‌నైట్ కార్యక్రమాన్ని వైఎమ్‌వీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. .

దేవాదాయ భూములు ఉచితంగా ఇచ్చే పరిస్థితి లేదు

సమాచారం

సీపీఎస్ రద్దుకోరుతూ 9న ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 6: పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో నూతన పింఛను విధానం(సీపీఎస్) రద్దు కోరుతూ ఈనెల 9న రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నామని, ఈ ధర్నాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని రాజమహేంద్రవరం నగర ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బీసీహెచ్ జాన్సన్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం రాజమహేంద్రవరం నగర ఎన్జీవో సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ నూతన పింఛను విధానం రద్దుచేసి పాతపింఛను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 9వ తేదీ ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటలవరకూ ఈ ధర్నా జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బూరిగ ఆశీర్వాదం ఆధ్వర్యంలో జిల్లా తాలూకా కేంద్రాల్లోనూ ధర్నా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో నగర కార్యదర్శి వైవీ నారాయణ, కోశాధికారి పి.నాగేశ్వరరావు, సహాధ్యక్షుడు డి.వేణుమాధవరావు, ఉపాధ్యక్షుడు కేవీఎస్ రవికుమార్, సంయుక్త కార్యదర్శి ఎస్.ప్రవీణ్‌కుమార్, ఎం.సత్యనారాయణరాజు, వై.సుందరం, మంగతాయారు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనలో ఇద్దరిపై దాడి

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6 : రాజమహేంద్రవరంలో వేర్వేరుచోట్ల శనివారం ఇద్దరిపై దాడి జరిగింది. వివరాల్లోకి వెళితే ఆదెమ్మదిబ్బకు చెందిన గుత్తుల దుర్గాప్రసాద్ అనే వ్యక్తిపై అదే ప్రాంతానికి చెందిన భీమేష్, మరి కొంతమంది సీ-5 బ్లాక్ వద్ద కర్రలతో దాడిచేసి గాయపరిచారు. తీవ్రంగా గాయపడిన అతనిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అదేవిధంగా సుబ్బారావుపేటకు చెందిన కె.చిన్నారావు అనే వ్యక్తిని అతని కుమారుడు శ్రీను, కోడలు గొడవపడి కర్రతో తలపై కొట్టి దాడి చేశారు. ఇతనిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదుల మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రైండర్ షాక్ కొట్టి మహిళ మృతి



మృతి చెందిన వెంగల సునీత

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6 : స్థానిక తాడితోటలోని బ్రాడిపేటకు చెందిన వెంగలసునీత(34) అనే మహిళ పిండి రుబ్బుతుండగా గ్రైండర్‌షాక్‌కొట్టి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ సంఘటన శనివారం రాత్రి 9.30 గంటలకు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే అన్నపూర్ణంపేట రైల్వేగేటు సమీపంలో చిన్న హోటల్‌ల్లో పని చేస్తున్న వెంగలసునీత అనే మహిళ శనివారం రాత్రి గ్రైండర్‌లో పప్పు రుబ్బుతుండగా అది షాక్‌కొట్టింది. ఈ సంఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు వన్‌టౌన్‌పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.

- 2022 నాటికి అందరికీ ఇళ్లు మోదీ లక్ష్యం
- జన్మభూమి కార్యక్రమంలో సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల
- బీఎల్‌సీలో కామన్‌శ్లాబ్‌కు అనుమతించండి: కార్పొరేటర్



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 6: 2022 నాటికి పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది ప్రధాని మోదీ లక్ష్యమని, హౌసింగ్ ఫర్ ఆల్ పేరుతో ఈ బృహత్కర కార్యక్రమం జరుగుతోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. దేవాదాయశాఖ భూముల్లో అనధికారికంగా నివాసం ఉంటున్నవారికి ఆ భూములు ఉచితంగా దాఖలు పరిచే అవకాశంలేదని ఆయన స్పష్టం చేశారు. శనివారం స్థానిక 47వ డివిజన్ సిద్ధార్థనగర్ ఎలిమెంటరీ స్కూల్‌లో కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి అధ్యక్షతన జన్మభూమి-మా ఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలకు అందరికీ ఇళ్లు నిర్మించాలనే చిత్తశుద్ధి ఉన్నా స్థలం కొరతగా ఉందన్నారు. సొంత స్థలం ఉంటే బీఎల్‌సీ పథకంలో ఎన్ని ఇళ్లయినా మంజూరు చేస్తామని ప్రకటించారు. దేవస్థానం భూముల్లో నివాసం ఉంటున్నవారు వేరేచోట భూమి కొనుగోలు చేసుకుని దేవాదాయశాఖకు అప్పగిస్తే భూమికి భూమి కింద దాఖలుచేసే అవకాశం ఉందని వివరించారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ ఇళ్లపేరుతో కొంతమంది పబ్బం గడుపుకోవడానికి అమాయక ప్రజలను రెచ్చగొడుతున్నారని, ఇది మంచిపద్ధతి కాదన్నారు. ఏ పార్టీవారైనా పేదలకు న్యాయం కోసం పోరాడాలని, రాజకీయంతో ప్రభుత్వంపైకాదని స్పష్టం చేశారు. మేయర్ పంతం రజనీశేషసాయి మాట్లాడుతూ బీజేపీ, టీడీపీ మిత్రపక్షాలు రెండూ రాష్ట్రాభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయన్నారు. డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ, సంక్షేమ పథకాలను వివరించారు. కమిషనర్ వి.విజయ్‌రామరాజు మాట్లాడుతూ దేవాదాయభూముల్లో ఆక్రమణదారులకు సంబంధించి దేవాదాయచట్టంలో ఎలాంటి వెసులుబాటు లేదన్నారు. భూమికి భూమి ఇవ్వగలిగితేనే సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు.

మాది ఏరియాని అభివృద్ధి చేయండి: కార్పొరేటర్ శ్రీదేవి

47వ డివిజన్ మొత్తం స్లమ్ ఏరియా అని, ఇక్కడ కూలీనాలీ చేసుకునే పేద ప్రజలు అధికంగా ఉన్నారని, వీరి అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని స్థానిక కార్పొరేటర్ రేలంగి శ్రీదేవి కోరారు. గతంలో హౌసింగ్ ఫర్ ఆల్‌లో తమ డివిజన్‌కు అన్యాయం చేశారని, మళ్లీ అన్యాయం చేయకుండా రాబోయేరోజుల్లో ఎక్కువ ఇళ్లు, పింఛన్లు మంజూ రు చేయాలన్నారు. రూరల్‌లో మాదిరిగా అర్బన్‌లోనూ పేదలు నిర్మించుకునే బీఎల్‌సీ పథకంలో ఇళ్లకు కామన్‌శ్లాబు నిర్మించుకోవడానికి అనుమతివ్వాలని కోరారు. గుడా ఛైర్మన్ గన్నికృష్ణ, యర్రా వేణు, కాశి నవీన్‌కుమార్, రవియాదవ్, అడబాల రామకృష్ణారావు, హౌసింగ్, రెవెన్యూ, సోషల్ వెల్ఫేర్, నగరపాలక సంస్థ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇందిరా సత్యనగర్ పుంతవాసులు తమకు ఆ ప్రాంతంలోనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ జన్మభూమి సభ వద్ద తమ నిరసన తెలియజేశారు. 42, 44, 45, 46, 48, 49 డివిజన్లలోనూ జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఆయా డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు అధ్యక్షత వహించగా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతినెలా పింఛన్లు పంపిణీ చేస్తున్నాం: ఎంపీ

జన్మభూమి- మా ఊరు కార్యక్రమం శనివారం రాజమహేంద్రవరంలోని 43వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా వృద్ధాప్య పింఛన్లు రూ.200ల నుంచి రూ.1,000కు పెంచడంతోపాటు ప్రతి నెలా 7వ తేదీలోపు పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. చాలాచోట్ల గృహాలు కావాలని అడుగుతున్నారని, అయితే ప్రభుత్వ భూమి తక్కువగా ఉన్నందున లబ్ధిదారులకు ప్రభుత్వమే అపార్టుమెంట్స్ తరహాలో కట్టించి ఇస్తామని పేర్కొన్నారు. దీనివల్ల అర్హులైన వారందరికీ గృహసదుపాయం కల్పించినట్టవుతుందని తెలిపారు. ఇళ్లు లేని వారు తమపేర్లను రిజిస్టర్ చేయించుకుంటే వారిపేర్లనుకంప్యూటరీకరించి దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారులను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మభూమికార్యక్రమం చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు, పర్యాటకాభివృద్ధికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, వీటన్నింటినీ సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. గుడా ఛైర్మన్ గన్నికృష్ణ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం అంటే ప్రజలు ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడమేనని అన్నారు. డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యాలయాలు వదలి ప్రజల మధ్యకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. కార్పొరేటర్ కె.వెంకట పద్మావతి,



సభలో మాట్లాడుతున్న ఎంపీ మురళీమోహన్

వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియో కళాశాల ఆధ్వర్యంలో ఆరోగ్యశిబిరం నిర్వహించా రు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కిట్లు, రేషన్ కార్డులు, స్కాలర్‌షిప్‌లు అందజేశారు.

42వ డివిజన్ జన్మభూమిలో గుడా ఛైర్మన్ నిరసన

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 6: స్థానిక 42వ డివిజన్‌లో శనివారం జరిగిన జన్మభూమి-మాఊరు సభలో గుడా ఛైర్మన్ గన్నికృష్ణ నిరసన వ్యక్తంచేస్తూ వేదికపైకి వెళ్లకుండా ప్రజల్లోనే కూర్చున్నారు. గత ఏడాది జన్మభూమిలో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా మార్కెట్‌యార్డ్‌లో రైతుబజార్, మున్సిపల్‌కాలనీ గ్రౌండ్‌కు ప్రహరీగోడ నిర్మించి, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేయాలని కౌన్సిల్‌లో తీర్మానించారు. దీనికి టెండర్లు పిలిచి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించలేదంటూ గన్నికృష్ణ ఆగ్రహం వ్యక్తంచేశారు. తొలుతగా కార్పొరేటర్ మళ్ళా నాగలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మాఊరు సభ ప్రారంభమైంది. దీనికి ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా ఛైర్మన్ గన్నికృష్ణలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. డివిజన్‌లో పనులు పూర్తి చేయకపోవడాన్ని నిరసిస్తూ గన్నికృష్ణ ప్రజలమధ్యనే సభ అయ్యేంతవరకు కూర్చున్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వేదిక మీదకు రావాలని కోరిన ఆయన వెళకుండానే నిరసన తెలిపారు.

మున్సిపల్ కాలనీ గ్రౌండ్‌కు శంకుస్థాపన

స్థానిక 42వ డివిజన్ పరిధిలోని మున్సిపల్ కాలనీలోని ఆటస్థలం ప్రహరీగోడ నిర్మాణానికి ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, గుడా ఛైర్మన్ గన్నికృష్ణ, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు, డివిజన్ కార్పొరేటర్ మళ్ళా నాగలక్ష్మిలు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.



నిరసనగా ప్రజల మధ్య కూర్చున్న గన్ని కృష్ణ

గ్రామాల్లో జన్మభూమి అవగాహన ర్యాలీలు



జన్మభూమి అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శనివారం దత్తత గ్రామాల్లో అవగాహన సభలు, ర్యాలీలు నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.డేవిడ్ కుమార్ తెలిపారు. దత్తత గ్రామాలైన కోల మూరు, కాతేరు, హుకుంపేట, పిడింగొయ్యి, గాడాల గ్రామసభల్లో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. గాడాలలో నిర్వహించిన గ్రామసభలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.రత్నమాణిక్యం ఆధ్వర్యంలో ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొని జనవరి 2 నుంచి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారన్నారు. ఈ కార్యక్రమాల్లో కోరుకొండ తహసీల్దార్ హుస్సేన్, ఎంపీపీ బాపూజీ, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికమిటీ సభ్యుడు ఎం.లక్ష్మీనారాయణ, ఆర్ట్సు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.ఆంజనేయులు, కె.రత్నమాణిక్యం, జె.యాకబ్, పి.షణ్ముఖరావు, బి.మాధవ్, బి.గీతాదేవి, రుద్ర, షేక్ ఈసుబ్ భాషా పాల్గొన్నారు.

సవరణ

ది. 1-1-2018 తేదిన ప్రచురింపబడిన P.V.S.K శోభనాద్రి శాస్త్రి అడ్వకేటు గారి ప్రకటనలో దస్తావేజు నెం. 4756/1965 కు బదులుగా 4765/2006 గా ప్రచురింపబడినది. కావున దస్తావేజు నెంబరును 4756/1965 గా సవరించి చదువుకోగలరు.

P.V.S.K శోభనాద్రి శాస్త్రి
అడ్వకేటు, రాజమహేంద్రవరం

★★★★★★★

రాజమహేంద్రవరం రూరల్

నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 12

తూర్పుగోదావరి • ఆదివారం 7 జనవరి 2018

www.andhrajyothy.com

నేడు బొమ్మూరులో 5 కే రన్

రాజమహేంద్రవరం రూరల్, జనవరి 6: 5వవిడత జన్మభూమిలో భాగంగా ఈనెల 7న 5కే రన్ నిర్వహిస్తున్నట్టు రూరల్ మండల పరిషత్ అధికారి సుబ్బారావు తెలిపారు. బొమ్మూరు పంచాయతీ కార్యాలయం నుంచి ఉదయం 6 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

ప్రజల సంక్షేమం కోసం నిరంతర కృషి

» సభలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల



వైజ్ఞానిక ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో

ధవళేశ్వరం, జనవరి6: రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంతోపాటు రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకువెళుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. శనివారం ధవళేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటైన జన్మభూమి-మాఊరు గ్రామసభ మండల ప్రత్యేకాధికారి రామసాయి అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సభకు ఎమ్మెల్యే గోరంట్ల ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. రూరల్ నియోజకవర్గాన్ని ప్రణాళికాబద్ధంగా కోట్లాదిరూపాయల నిధులతో అభివృద్ధి చేస్తున్నానని వివరించారు. 5వ విడత జన్మభూమిలో ధవళేశ్వరం గ్రామానికి 287కొత్త పింఛన్లు మంజూరయ్యాయని దీంతో మొత్తం 2వేల715 మందికి పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. 580మందికి రేషన్‌కార్డులు అందజేస్తున్నామని, హిజ్రాలకు, ఎయిడ్స్ వ్యాధితో మంచం పట్టిన రోగులకు రూ.15 వందల చొప్పున పింఛన్లు అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో 700మంది లబ్ధిదారులు ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో ఇళ్లు నిర్మించుకుంటున్నారని, అర్బన్ హౌసింగ్ స్కీమ్‌లో 968మందికి డబుల్‌బెడ్ రూమ్ ప్లాట్లు మంజూరయ్యాయన్నారు. సొంతస్థలం కలిగి ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 2లక్షల 50వేలు చొప్పున అందజేస్తామన్నారు. గ్రామలో తాగునీటి ఎద్దడి లేకుండా కంచరలైన్‌వద్ద ఎర్రకొండపై వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపడుతున్నామని, గవర్నమెంట్ సామిల్లు సమీపంలో మరో వాటర్‌ట్యాంక్ నిర్మించి దానిద్వారా శుద్ధి చేసిన నీటిని గ్రామానికి అందించే ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజల హర్షధ్వానాల మధ్య తెలిపారు.

గ్రామంలో రూ.2కోట్లతో మినీ స్టేడియం ఏర్పాటు కోటిన్నరతో ఊరాకాలువ అధునికీకరణ, 3కోట్లతో రోడ్లు డ్రైయిన్‌లు వంటి నిర్మాణం పనులు జరుగుతున్నాయని, మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు గ్రామంలో పలు సమస్యలపై ఎమ్మెల్యే గోరంట్లకు వినతి పత్రం అందజేశారు. ఎర్రకొండపై కందుకూరి వీరేశలింగంనగర్‌లో రోడ్డు నిర్మించాలని అడగ్గా అక్కడికక్కడే సాంక్షన్‌చేశారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా బాలింతలకు సీమంత కార్యక్రమాన్ని నిర్వహించి, పళ్ళు,పసుకుంకుమలు అందజేసి దీవించారు.

హార్లిక్స్ యాజమాన్యం గ్రామాభివృద్ధికి సహకరించాలి

గ్రామంలోని హార్లిక్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం సామాజిక బాధ్యతతో గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గోరంట్ల సభాముఖంగా కోరారు. గత కొంతకాలంగా గ్రామాభివృద్ధికి సహకరించాలని యాజమాన్యాన్ని కోరినా సహకరించలేదని, ఇకనైనా యాజమాన్యం స్పందించాలని, లేకపోతే యాజమాన్యం స్పందించే విధంగా ప్రజానీకంతో కలిసి కార్యాచరణకు పూనుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణం

ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన జన్మభూమి సభకు ప్రజలకు తరలిరావడంతో సందడి నెలకొంది. ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్‌ను ప్రజలు తిలకించారు. బాలికోన్నతపాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. గంగిరెద్దుల విన్యాశాలు, భోగిమండలతో ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రాధాకృష్ణ నృత్య కళాశాల విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ళ స్థలాలు కోసం దరఖాస్తులు స్వీకరించే కౌంటర్ల వద్ద రద్దీ నెలకొంది. జన్మభూమి సభలో చంద్రన్న భీమాలో నమోదైయి ప్రమాధంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.5లక్షలు, సహజ మరణం పొందినవారికి రూ.2లక్షల చొప్పున డిపాజిట్ చేసిన బ్యాంక్ పుస్తకాలను ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ గ్రామసభలో వివిధశాఖల అధికారులతోపాటు మండల తహసీల్దార్ పోసియ్య, పంచాయతీ కార్యదర్శి ఏవీవీ రమణ, మండల జన్మభూమి కమిటీ అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, ఏఎంసీ వైస్‌చైర్మన్ శీలంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ పట్టణాధ్యక్షుడు పుకెళ్ళ సత్తిబాబు, జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

భావితరాలకు మన సంస్కృతి గురించి తెలపాలి: ఎంపీ మాగంటి



మృదంగ విద్వాంసులు కమలాకరరావుకు అవార్డును అందిస్తున్న అతిథులు

గోదావరిసిటీ, జనవరి 6: భావితరాలకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఉందని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ అన్నారు. రాజమహేంద్రవరం యూఎస్‌ఏకి చెందిన గ్లోబల్ క్రియోటివ్ ఆర్ట్స్ అకాడమి, ఎలియన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తన్‌సేన్-త్యాగరాజ, సంగీత నృత్యోత్సవం-2018 ఘనంగా నిర్వహించారు. ఆనంకళాకేంద్రం లో శనివారం సాయంత్రం నిర్వహించిన ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపీ మాగంటి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్వంగా చెప్పుకునే ప్రాచీననగరం రాజమహేంద్రవరం అని అటువంటి పుణ్యభూమిలో పుట్టి దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన మహోన్నత వ్యక్తి ఎస్.కమలాకరరావు అని ఆయన సేవలను కొనియాడారు. సంగీత నృత్యాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, రాజమహేంద్రవరాన్ని టూ రిజం హబ్‌గా తయారు చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం ప్రముఖ మృదంగ విధ్వాంసులు ఎస్.కమలాకర్‌రావుని సత్కరించారు. గ్లోబల్ క్రియేటివ్ ఆ ర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక నిర్వాహకులు మదబూషి సీత ఇతర పెద్దల సమక్షంలో ఆయనకు 'మృదంగ ప్రభాచార్య' అవార్డును అందించారు. మరోఅతిథి మేయర్ పంతం రజనీశేషసాయి మాట్లాడుతూ యూఎస్‌ఏలో ఉంటూ సంస్కృతిని కళలను పరిరక్షిస్తున్న సీతమదుబూషిని అభినందించారు. ప్రభుత్వ పాఠశాల లో యోగ, నృత్యం క్లాసులు టీచింగ్‌కి ముందుకు వచ్చిన సీత సేవలను వినియోగించుకోవడానికి ప్రణాళిక సిద్ధచేస్తామన్నారు. నన్నయ్య యూనివర్సిటీ వీసీ ముర్రుముత్యాలనాయుడు మాట్లాడుతూ ఇటువంటి సనాతన ధర్మానికి అర్థం తెలియజేసే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో తొలుతగా ఇంద్రదీప్ ఘోష్ హింధూస్థాని వయోలిన్‌ని పత్రిసతీష్‌కుమార్ మృదంగాన్ని, గౌరీశంకర్ కర్మకర్ తబలా వాయిద్యాలను వినిపించారు. కథక్ నాట్యకారుడు సంజయ్‌కుమార్ జోషి త్యాగరాజ కృతిలో కథక్ నృత్యాన్ని ప్రదర్శించి అలరించారు. సీతమదుబుషి త్యాగరాయకృతిలో కూచిపూడి నృత్యాన్ని ప్రారంభించి కృష్ణ శబ్దం నృత్యంతో మైమరిపించారు. ఈ కార్యక్రమంలో ఎలియన్స్ క్లబ్ గవర్నర్ టీఎస్ఎన్ రెడ్డి, కొయ్యన కుమారి, కందుల బుచ్చిరామ్, సీహెచ్ సరోజరావు సందరరాజన్ మాస్టార్, కోకిల మం జుల, గోపాలాచార్యులు, ఎస్ఎస్ రామచంద్రమూర్తి పాల్గొన్నారు. లక్ష్మీనరసమ్మ, మహదాసునీలాద్రిరావు, మహదాసు ఏడుకొండలు, వీబీ ఎస్.మురళీ, జి.ప్రకాష్, కే.నందకుమార్, సహకారాన్ని అందించారు.

సమాచారం

జీడీఏ కోర్సుల్లో ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం రూరల్, జనవరి 6: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ ఏపీఎస్ఎస్‌డీసీ, బొల్లినేని మెడి స్కిల్స్ సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ మైనారిటీ యువతీ, యువకులకు జీడీఏ కోర్సుల్లో ఉచితశిక్షణ ఇస్తున్నట్టు గిరిజన శిక్షణా కేంద్రం మేనేజర్ సుదీష్ తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలలోపు కలవారై గ్రామీణ ప్రాంతానికి చెందిన వారై ఉండాలన్నారు. 10వ తరగతి, ఇంటర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులధ్రువీకరణ పత్రం 3కలర్ పాస్‌పోర్టు సైజు ఫోటోలతో బొల్లినేని హాస్పటల్ రాజమహేంద్రవరంనందు సంప్రదించాలన్నారు. శిక్షణాకాలం 3నెలలుంటుందన్నారు. శిక్షణ అనంతరం ఉపాధి కల్పిస్తామని తెలిపారు. సమాచారం కోసం 7337362530లో సంప్రదించాలన్నారు.

● ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

- తహసీల్దార్ (కె.రాజ్యలక్ష్మి): 9849903901
- ఎంపీడీవో (కె.రత్నకుమారి): 9652077300
- సర్కిల్‌ఇన్‌స్పెక్టర్(ఎం.సురేష్): 9440796587
- హౌసింగ్ ఏఈ (బి.సత్యన్నారాయణమూర్తి) 7093930477
- వ్యవసాయాధికారి (ఏ కళ్యాణసూర్యకుమార్) 8886613566
- మండల విద్యాశాఖ అధికారి (వి.లజపతిరాయ్) 9491386530
- మండల ఇంజనీరింగ్ అధికారి (కె.రాజబాబు) 9701714648
- ఏపీఈపీడీసీఎల్ మురమండ ఏఈ (జి.చంద్రశేఖర్) 94408 12685
- ఉద్యానవనశాఖ అధికారి (జి.మల్లిఖార్జునరావు) 7995086839
- పశువైద్యశాఖ ఏడీఏహెచ్ (కె.సత్యనారాయణ) 9866023679
- మత్యశాఖఅధికారి(సురేష్) 8328483637

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఎంసీఏ మిడిల్ క్లాస్..
శ్రీవిజయాటాకీస్	2 కంట్రీస్
శ్రీవెంకటసూర్య	ఎంసీఏ మిడిల్ క్లాస్..
మురళీకృష్ణ	2కంట్రీస్

● కడియం పూల మార్కెట్ ధరలు

కిలో	రూపాయలు
చామంతి	80
కుంకుమ చామంతి	70
ఎల్లో క్రీం చామంతి	50
ఎల్లో చందమామ చామంతి	40
వైట్ చందమామ చామంతి	50
జూలు చామంతి	35
నీలం చామంతి	40
ఎల్లో బంతి	30
కలకత్తా బంతి	40
క్రిష్ణబంతి	50
జాజులు	600
కాగడాలు	400
లిల్లీ	40
కనకంబరం(బారు-1)	90
దేశవాళీ గులాబీలు(100పూలు)	50
హైబ్రీడ్ గులాబీలు(20పూలు)	130
స్టార్ గులాబీలు(కిలో)	200

సామాజిక సేవల్లో స్వర్ణాంధ్రయే ప్రథమం

● ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెంశివాజీ



కేక్‌కట్ చేసి వార్షికోత్సవ వేడుకను నిర్వహిస్తున్న కారెం శివాజీ

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6: నిరాధరణకు గురైన వృద్ధులను అక్కున చేర్చుకుని వారికి సేవలందించడం చాలా గొప్పవిషయమని, 20ఏళ్లుగా నిర్విరామంగా సేవలందిస్తు రాజమహేంద్రవరం లాలాచెరువులోని స్వర్ణాంధ్రా సేవాసంస్థ తనదైన శైలిలో ప్రథమస్థానంలో ఉందని ఎస్సీ, ఎస్టీ స్టేట్ కమిషన్ చైర్మన్ కారెంశివాజీ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర 20వ వార్షికోత్సవ వేడుక లాలాచెరువు వృద్ధాశ్రమంలో జరిగింది. దీనికి చైర్మన్ శివాజీ, ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఓఎన్‌జీసీ డీజీఎం ప్రసాదరావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు పట్టపగలు వెంకట్రావు, స్వర్ణాంధ్ర అధ్యక్షుడు రుంకాని వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ గుత్తుల మురళీధర్, డాక్టర్ రామకోటేశ్వరరావు, కేశవబట్ల శ్రీనివాస్, రిటైర్డ్ డీఎస్సీ రాజ్‌గోపాల్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఎన్నో ఏళ్లుగా అనేక కష్టనష్టాలను ఓర్చి ఆశ్రమాన్ని ముందుకు నడిపిస్తున్న గుబ్బల రాంబాబును వారు అభినందించారు. సామాజిక సేవకురాలు సువర్ణలత, బొప్పన నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు, ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నాయకులు సతీష్, తాళ్ళూరి బాబూరాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, జ్యోతిబసు, విక్రమ్‌జైన్ పాల్గొన్నారు.

జరిగింది పొరపాటు

● జాంపేట మసీదు కమిటీ



సమావేశంలో మాట్లాడుతున్న అబ్దుల్ రహీమ్

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6: జాంపేట మసీదువద్ద జరిగిన ఘటనకు మౌజన్ భార్యే కారణమని తెలుసుకున్నామని ఈ విషయంలో జరిగిన పొరపాటును సరిదిద్దుకునేందుకు పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకున్నట్టు మసీదు కమిటీ సభ్యుడు ఎండీ అబ్దుల్ రహీమ్ తెలిపారు. శనివారం జాంపేట మసీదు కమిటీ సభ్యులు విలేకరులతో మాట్లాడారు. రాజమహేంద్రవరం ప్రశాంతమైన నగరమని, ఆ ప్రశాంతతకు భంగం కలుగకుండా తమవంతు బాధ్యతగా సహకరిస్తామన్నారు. జాంపేట మసీదు విషయంలో జరిగిన ఘటనకు ఎవరూ బాధ్యులు కారని, మౌజన్ భార్య మానసికస్థితి సక్రమంగాలేకే ఇది జరిగిందని ప్రకటించారు.

పారిశుధ్య కార్మికులకు పురస్కారాలు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6: రాజమహేంద్రవరం 45, 42 డివిజన్లలో పారిశుధ్య పనుల్లో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన 19వ సర్కిల్‌కు చెందిన పారిశుధ్య కార్మికులు నిమ్మకాయల దుర్గా, శ్రీనివాసరావులకు ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ, మేయర్ పంతంరజనీశేషసాయిలు పురస్కారాలతో అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని కార్మికులంతా బాధ్యతగా పనిచేసి రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దాలని మేయర్ పంతం రజనీశేషసాయి పారిశుధ్య కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు తాడి మరియా, మళ్ళా నాగలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ తులసీదాస్, నాయకులు మళ్ళా వెంకట్రాజు, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ పాల్గొన్నారు.





పారిశుధ్య కార్మికులు నిమ్మకాయల దుర్గకు, శ్రీనివాసరావుకు పురస్కారాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే, డాక్టర్ ఆకుల, మేయర్ పంతం

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన 'చైతన్య' ఇంజనీరింగ్ విద్యార్థులు

కాకినాడ రూరల్, జనవరి 6: చైతన్య ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం విద్యార్థులు వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించినట్టు ప్రిన్సిపాల్ పాపయ్యనాయుడు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి కృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు పరిశ్రమలను సందర్శించడం ద్వారా వారిలో నైపుణ్యం పెరుగుతుందని తెలిపారు. నూతన సాంకేతికతను ఉపయోగించుకుని సమాజానికి ఉపయోగపడే విధంగా నూతన విషయాలను విద్యార్థులు కనుగొనాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మూర్తిరాజు, డీన్ మల్లికార్జునరావు, మెకానికల్ విభాగాధిపతి త్యాగరాజు పాల్గొన్నారు.

మోహన్ కళాశాల ఆధ్వర్యంలో ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ

కాకినాడ రూరల్, జనవరి 6: మోహన్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు కాకినాడ రూరల్ మండలం పండూరులో ఓడీఎఫ్‌పై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించినట్టు కరస్పాండెంట్ మోహనరావు తెలిపారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరికీ ఓడీఎఫ్‌పై తమ విద్యార్థులు అవగాహన కల్పించారన్నారు. అనంతరం జరిగిన 'జన్మభూమి-మా ఊరు' సభలో విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమాలు

ఆనంద్	2 కంట్రీస్
అంజని	శ్రీ చిలుకూరి బాలాజీ
గీత్	అమెజాన్
సంగీత్	ఒక్క క్షణం
దేవీస్క్రీన్1	ఒక్క క్షణం
దేవీస్క్రీన్ 2	ఇన్సిడియస్
దేవీస్క్రీన్‌x 3	2 కంట్రీస్
శ్రీప్రియ	ఎంసీఏ మిడిల్‌క్లాస్ అబ్బాయి
పద్మప్రియ	హలో
సీ1	మరణశాసనం
సీ2	కాకి
మయూరి	....
సత్యగౌరి	ఇంద్రసేన
తిరుమల	జ్యూమాంజి వెల్‌కమ్ టు ద జంగల్
వీర్‌కమల్	జవాన్
లక్ష్మి	ఇన్సిడియస్

రైతుబజారు ధరలు

ఉల్లి	40-42
అల్లం	48
బంగాళాదుంప	11-15
నీటి వంకాయ	15
తెల్ల వంగ	18
ముvvా వంకాయ	15
మెట్ట వంకాయ	14
బెండకాయ	30
బీరకాయ	40
దొండకాయ	28
కాకరకాయ	32
ఆకాకరకాయ	60
చిక్కుళ్లు	20
బొబ్బర్లు	26
గోరుచిక్కుళ్లు	30
దోస	18
క్యారెట్	26
బీట్‌రూట్	30
కంద	30
చేమ	28
చిలగడదుంప	30
క్యాబేజి	24
టమాటా	10
అనబ (ఒకటి)	14-18
అరటి (ఒకటి)	3-5
మునగ (ఒకటి)	4-7
మామిడి (ఒకటి)	20
పొట్లకాయ (ఒకటి)	12-14
కాలిఫ్లవర్ (ఒకటి)	15-18
బరంపురం మిర్చి	34
సన్నాలు మిర్చి	26
బజ్జి మిర్చి	38
క్యాప్సికమ్	36
కీరదోస	20
బీన్స్	62
ముల్లంగి	20
కొత్తిమీర	20
పుదీనా	50
కరివేపాకు	55
దబ్బకాయ	12-14

భానుగుడి



'కేటీఎం' అద్భుత విన్యాసాలు

ఆకట్టుకున్న బైక్ స్టంట్ రైడ్ షో



నాగమల్లితోట జంక్షన్, జనవరి 6: కాకినాడ సర్పవరం జంక్షన్ స్పెన్సర్స్ సమీపంలో కేటీఎం అద్భుత విన్యాసాలు నగర వాసులకు కనులవిందు చేశాయి. ప్రొఫెషనల్ స్టంట్ రైడర్స్ ప్రదర్శించిన స్టంట్ రైడ్‌షో అందరినీ ఆకట్టుకుంది. యువత, ప్రజలు ఊపిరి బిగపట్టి మరీ షోని తిలకించారు. యురోపియన్ రేసింగ్ లెజెండ్, కేటీఎం, ప్రొఫెషనల్ స్టంట్ రైడర్స్‌తో అద్భుతమైన స్టంట్ రైడర్స్ ట్రిక్స్‌ని ప్రదర్శించే క్రమంలో ఈ స్టంట్ షోని డ్యూక్ బైక్‌లతో నిర్వహించారు. ఈ సందర్భంగా బజాజ్ ఆటో లిమిటెడ్ ప్రొ బైకింగ్ ప్రెసిడెంట్ అమిత్‌నంది మాట్లాడుతూ హైపెర్‌ఫార్మెన్స్ రేసింగ్ బైక్‌లకి కేటీఎం బ్రాండ్ ప్రసిద్ధి అన్నారు. ప్రొఫెషనల్ స్టంట్‌ని ప్రతి ప్రధాన పట్టణంలోనూ నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కేటీఎం స్టంట్ షోని సూరత్, రాజ్‌కోట్, అహ్మదాబాద్, కాంచీపురం, కోయంబత్తూర్, చెన్నయ్ తదితర పట్టణాల్లో నిర్వహించినట్టు తెలిపారు.





జన్మభూమి సభలను సద్వినియోగం చేసుకోవాలి

కాకినాడ రూరల్, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'జన్మభూమి-మా ఊరు' గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో విశ్వనాథరెడ్డి కోరారు. కాకినాడ రూరల్ మండలం రేపూరులో శనివారం నిర్వహించిన జన్మభూమి సభలో తహసీల్దార్ సింహాద్రి, మండల ప్రత్యేకాధికారి భవాని, సర్పంచ్ తలాటం శ్రీను, ఎంపీటీసీ పెండెం కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, నూతన రేషన్ కార్డులను, పింఛను మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలో సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి.గోవిందరాజులు, వార్డు సభ్యులు, అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

'శ్రీచైతన్య'లో సంక్రాంతి సంబరాలు

కాకినాడ రూరల్, జనవరి 6: స్థానిక శ్రీచైతన్య మహిళా డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరయ్యారు. అంతా కలిసికట్టుగా ముగ్గులు, భోగి మంటలు వేసి తెలుగు సంప్రదాయాన్ని చాటారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల ఏజీఎం చిన్మయి శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం విభిన్న సంస్కృతులకు పుట్టినిల్లు అని, తెలుగు వారి సంస్కృతి, సంప్రదాయాలు చాలా చక్కనివన్నారు. ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మాట్లాడుతూ సంక్రాంతి తెలుగు వారి లోగిళ్లలో సంతోషాలే కాకుండా పంటలు కోతకు వచ్చి సంపదలను కూడా తెచ్చే పండుగ అన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల పిండి వంటలను అతిథులకు పరిచయం చేశారు.



భోగి మంట చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతున్న విద్యార్థినులు



ఎన్ఎస్ఎస్ శిబిరంలో మాట్లాడుతున్న ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి

సేవాభావం అలవర్చుకోవాలి

కాకినాడ రూరల్, జనవరి 6: జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం కాకినాడ రూరల్ మండలం పండూరు గ్రామంలో నిర్వహించిన శిబిరానికి ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాభావం, వ్యక్తిత్వవికాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఎన్ఎస్ఎస్ శిబిరాలు దోహదపడతాయన్నారు. అనంతరం ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సమన్వయకర్త బీఈవీఎల్ నాయుడు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం ప్రాముఖ్యాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, కాలానుగుణంగా వచ్చే వ్యాధులపై విద్యార్థులు గ్రామమంతా తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పండూరు గ్రామ సర్పంచ్ బావిశెట్టి శ్రీను, ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సింహాద్రి, సునీత పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ నలుగురి మృతి

జీజీహెచ్ (కాకినాడ) జనవరి 6: వేర్వేరు ప్రాంతాలకు చెందిన నలుగురు వివిధ కారణాలతో కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి... ఉప్పలగుప్తం మండలం చల్లపల్లికి చెందిన నామన సూర్యప్రకాశరావు (38) ఈ నెల మూడో తేదీన మోటారు సైకిలుపై వెళుతూ ప్రమాదవశాత్తూ కిందపడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. కుటుంబీకులు ఆయన్ను చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఉప్పలగుప్తం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రామచంద్రపురానికి చెందిన చలపతి సత్యనారాయణ (40) రిక్షా తొక్కుతూ ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పించబోయి ప్రమాదవశాత్తూ కిందపడ్డాడు. దాంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. రామచంద్ర పురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాకినాడ ద్వారకానగర్‌కు చెందిన వి.సత్తిబాబు (58) శనివారం రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తూ రైలు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ అతడిని జీఆర్‌పీ పోలీసులు జీజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందిన కాసేపటికే పరిస్థితి విషమించి మృతి చెందాడు. కాకినాడ టౌన్ జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సామర్లకోట మండలం జి.మేడపాడుకు చెందిన మంగలపల్లి సరళ (65) గత నెల 30వ తేదీన ఇంట్లో దీపారాధన చేస్తుండగా ప్రమాదశాత్తూ చీరకు నిప్పంటుకుని తీవ్రంగా గాయపడింది. గమనించిన కుటుంబీకులు ఆమెను జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. సామర్లకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాధాకృష్ణ సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా ఆమోదం

జేఎన్టీయూకే, జనవరి 6: పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు ఎ.రాధాకృష్ణ సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు వర్శిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు కంప్యూటర్ సైన్స్ విభాగంలో లభించిందన్నారు. ఆయన తన సిద్ధాంత వ్యాసాన్ని జేఎన్టీయూహెచ్ ప్రొఫెసర్ చంద్రశేఖరయ్య ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు. రాధాకృష్ణ ప్రస్తుతం తాడేపల్లిగూడెంలోని వాసవి ఇంజనీరింగ్ కళాశాల సీఎస్ఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

సంక్షిప్తంగా...

ఫల, పుష్ప ప్రదర్శనలో నేడు 'ఆనందలహరి'

కార్పొరేషన్, జనవరి 6: నగర ప్రజలను అలరిస్తున్న 42వ జిల్లా వ్యవసాయ ఫల, పుష్ప ప్రదర్శనలో భాగంగా ఆదివారం 'ఆనందలహరి' నిర్వహిస్తున్నట్టు కార్యదర్శి, కమిషనర్ కె.శివపార్వతి తెలిపారు. పీఆర్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

డీఈవో వెబ్‌సైట్‌లో ఎంఈవో, గ్రేడ్-2 హెచ్ఎం ఎంల

సీనియారిటీ జాబితా

కాకినాడ (ఆంధ్రజ్యోతి) జనవరి 6: జిల్లాలో గ్రేడ్ -2 హెచ్ఎం ఎంలు, ఎంఈవోల సర్వీస్ సీనియారిటీ జాబితాను www.deoeg.orgలో ఉంచామని డీఈవో ఎస్.అబ్రహం తెలిపారు. జాబితాపై ఎటువంటి అభ్యంతరాలున్నా, వారి వివరాలు పూర్తిగా నమోదు కాకపోయినా సకాలంలో స్పందించాలన్నారు. తగిన ధ్రువీకరణ నకళ్లతో ఆయా డిప్యూటీ డీఈవో కార్యాలయాల్లో సదరు వివరాలు అందజేయాలన్నారు.

'రజకులకు ఎస్సీ హోదా కల్పించాలి'

కాకినాడ రూరల్, జనవరి 6: రజకులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు ఏపీ రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇరుసుమళ్ల విష్ణు శనివారం వినతిపత్రం అందజేశారు. 2014 ఎన్నికల మేనిఫెస్టోలో రజకులకు ఎస్సీ హోదా కల్పిస్తామని చంద్రబాబు లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీని 2017 మార్చిలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, కానీ ఈ విషయం అంతకు మించి ముందుకు వెళ్లలేదన్నారు. 2018 అసెంబ్లీ సమావేశాల్లో తమకు ఎస్సీ హోదా కల్పించే దిశగా బిల్లు ప్రవేశపెట్టి గవర్నర్‌తో ఆమోదింపజేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 శాతం మంది రజకులు ఎదురుచూస్తున్నారన్నారు.

ఏఐఎంఈడీలో 'భాష్యం' విద్యార్థికి

రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు

కాకినాడ రూరల్, జనవరి 6: అసోసియేషన్ ఫర్ ఇంప్రూవ్‌మెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ (ఏఐఎంఈడీ)లో శాంతినగర్ భాష్యం పాఠశాల 9వ తరగతి విద్యార్థి హెచ్.లోహిత్ రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించినట్టు ప్రిన్సిపాల్ రామరాజు తెలిపారు. విద్యార్థిని భాష్యం ఈస్ట్ జోనల్ ఇన్‌చార్జి వి.గోవిందరాజు, ఉపాధ్యాయులు అభినందించారు.

జీడీఏ కోర్సుల్లో ఉచిత శిక్షణ

రాజమహేంద్రవరం రూరల్, జనవరి 6: ఏపీఎస్ఎస్‌డీసీ, బొల్లినేని మెడిస్కిల్స్ సంయుక్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతీ, యువకులకు జీడీఏ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు గిరిజన శిక్షణా కేంద్రం మేనేజర్ సుదీష్ తెలిపారు.




కొత్తగా మంజూరైన రేషన్ కార్డు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండబాబు, మేయర్ పావని, జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

సంక్షేమం, అభివృద్ధి... ఇవే టీడీపీ లక్ష్యాలు

జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే వనమాడి

కాకినాడ అర్బన్, జనవరి 6: సంక్షేమం, అభివృద్ధి టీడీపీ లక్ష్యమని... ఇదే సూత్రంతో ప్రజల్లోకి వెళ్లి వారి ఆశీస్సులు పొందుతున్నామని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. నగరంలోని 34, 35, 36, 37, 38, 39, 40, 41, 43 డివిజన్లలో శనివారం నిర్వహించిన గ్రామ సభల్లో ఆయనతో పాటు మేయర్ సుంకర పావని, కమిషనర్ శివపార్వతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలన్నది సీఎం చంద్రబాబు కోరిక అన్నారు. చంద్రన్న బీమా, 24 గంటలు విద్యుత్ సరఫరా, ప్రతి ఇంటికీ ఎల్ఈడీ బల్బు, దీపం పథకం ద్వారా మహిళలకు గ్యాస్ కనెక్షన్లు, ప్రతీ ఇంటికీ మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేల ఆర్థిక సహాయం, ఈ-టాయిలెట్స్ నిర్మాణం, ఎన్టీఆర్ ఉచిత వైద్య సేవ, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, జనరిక్ ఔషధ దుకాణాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ-విద్యా విధానం, ఎన్టీఆర్ విదేశీ విద్య ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సహాయం, ఎస్సీ ఎస్టీ, బీసీ, కాపు రుణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాల గురించి వివరించారు. గర్భిణులకు పౌష్టికాహార కిట్లు, సహజ మరణం పొందిన కుటుంబాలకు చంద్రన్న బీమా బాండ్లు, కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.

ఆయా సభల్లో కార్పొరేటర్లు తహేరా కాతున్, బలువూరి రామకృష్ణ, సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, లంకే హేమలత, మాకినీడి శేషుకుమారి, మల్లిపూడి నాగసూర్యదీపిక, సుంకర శివప్రసన్న, గోడి సత్యవతి, జేడీ పవన్, టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, నాయకులు ఎండీ అజ్జు, లంకే గోపీ, చాట్ల వీరబాబు, పలివెల లక్ష్మి, సుంకర విద్యాసాగర్, మీసాల మధు, కలగా శివరాణి తదితరులు పాల్గొన్నారు.




కార్పొరేషన్ పరిధిలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది తొలగించి తెచ్చిన ఫ్లెక్సీలు, హోర్డింగులు, ఇతర వస్తువులు

మినీ డంపింగ్ యార్డులా మార్చేశారు!

కార్పొరేషన్, జనవరి 6: నగరం అంతటా సుందరీకరణతో కళకళలాడుతుండగా కార్పొరేషన్ కార్యాలయం మాత్రం మినీ డంపింగ్ యార్డుగా మారిపోయింది. నెలల తరబడి ఎక్కడి వస్తువులను అక్కడే పడేసి దానిని చిన్నపాటి గోదాముగా మార్చేశారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది నగర పరిధిలో ఆక్రమణల తొలగింపులో భాగంగా తెచ్చిన వస్తువులను ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్య శాఖలకు కిందనే ఉన్న హాలులో గుట్టలుగా వేసి వదిలేశారు. దీంతో ఆ ప్రాంతం తుప్పు పట్టిన ఇనుప వస్తువులు, చెత్తతో అస్తవ్యస్తంగా తయారయ్యింది. తెల్లారి లేస్తే సందర్శకులతో కిటకిటలాడే కార్యాలయాన్ని చిరాకు వచ్చే విధంగా మార్చేశారని వచ్చిన వారు విస్తుపోతున్నారు. కమిషనర్ శివపార్వతి వచ్చిన నాటి నుంచి పలు మార్పులతో కార్యాలయానికి కొత్తకళ తెస్తుంటే సిబ్బంది తీరు మాత్రం మారట్లేదంటున్నారు. పైగా తొలగించి తెచ్చే వాటిలో అన్నీ బాగుంటే సిబ్బంది తప్పించి, పాడయిన వాటిని నెలల తరబడి ఇక్కడే పడేస్తున్నారు. ఎంతో అవసరమైన ఆ ప్రాంతం ఇలా తుప్పుపట్టి పాడైన వాటితో చెత్తగా మారిపోయింది. వెంటనే ఈ మినీ డంపింగ్ యార్డును తరలించి సందర్శకులు కూర్చునేందుకో, లేదంటే మరో విధంగా మార్పు చేయాలని నగరవాసులు కోరుతున్నారు.



యువజనోత్సవాల్లో అక్కు ఎంఎస్ఎన్ విద్యార్థుల ప్రతిభ

కాకినాడ రూరల్, జనవరి 6: పిఠాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన యువజనోత్సవాల్లో కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం అక్కు ఎంఎస్ఎన్ క్యాంపస్ విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయ స్థాయిలో జరిగే యువజనోత్సవాలకు ఎంపికైనట్టు క్యాంపస్ ప్రత్యేకాధికారి ప్రశాంతి తెలిపారు. విద్యార్థులను డాక్టర్ ప్రశాంతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నాగభూషణం, సత్యనారాయణ అభినందించారు.

జన్మభూమిలో అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కాకినాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 6: జన్మభూమిలో భాగంగా శనివారం రాజా ట్యాంకు ఆవరణలో భాషా సాంస్కృతిక శాఖ, సమాచార శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జానపద, శాస్త్రీయ కళాసంపదలను పరిరక్షించే క్రమంలో ఈ ఆవరణలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఆహుతులను అలరిస్తున్నాయి. రాజమహేంద్రవరానికి చెందిన వైఎన్‌వీ సత్యనారాయణ బృందం నాదస్వర కచేరీ అలరించింది. ఇదే నగరానికి చెందిన కుమారి హరిప్రియ బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. రాజమహేంద్రవరం విజయశంకర సంగీత కళాశాల ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి, జన్మభూమి సమన్వయకర్త, నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న నాదస్వర కచేరీ

కాకినాడ రూరల్

నియోజకవర్గం

కరప ఎస్ఐ జానకిరాం బదిలీ

కరప, జనవరి 6: కరప ఎస్ఐగా పనిచేస్తున్న మెల్లం జానకిరాం బదిలీపై వెళ్లారు. 2016నుంచి కరప ఎస్ఐగా పనిచేస్తున్న ఆయన కాకినాడ పోర్టు రిజిస్ట్రేషన్ ఆఫీసర్(పీఆర్వో)గా బదిలీ అయ్యారు. ఈ క్రమంలో శనివారం ఆయన ఏఎస్ఐ ఆచార్యులకు చార్జ్ అప్పగించి రిలీవ్ అయ్యారు. విధి నిర్వహణలో సహకరించిన పోలీస్ సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



కరపలో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి



ఆహారపదార్థాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

సమస్యల పరిష్కారానికే జన్మభూమి గ్రామసభలు

● **ఎమ్మెల్యే అనంతలక్ష్మి**

కరప, జనవరి 6: ప్రజలకున్న సమస్యలను పరిష్కరించడానికే జన్మభూమి-మాఊరు గ్రామసభలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తెలిపారు. కరప, పాతర్లగడ్డ గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నవ్యాంధ్రలో తీవ్ర ఆర్థికలోటు ఉన్నా వెరవక ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకిచ్చిన హామీలన్నింటినీ అమలుచేస్తున్నారని కొనియాడారు. ఈ క్రమంలో అర్హులకు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించి, ఇబ్బందులను తెలుసుకోవడానికి ప్రజల సమక్షంలో ఈ జన్మభూమిని నిర్వహిస్తున్నామన్నారు. కరపలో జన్మభూమి సందర్భంగా ఏర్పాటుచేసిన రంగవల్లులు, భోగిమంటలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, అంగన్‌వాడీకేంద్రాలు ఏర్పాటుచేసిన స్టాల్స్, విద్యాశాఖ ఏర్పాటుచేసిన బోధనోపకరణాలు, ఇంగ్లీష్ టీచర్ నర్ల సూర్యనారాయణ ప్రదర్శించిన విదేశీ కరెన్సీనోట్లు అందరినీ అలరించాయి. ఎమ్మెల్యే ఎద్దుల బండిపై సభాప్రాంగణానికి రావడంతో ఒక్కసారిగా చప్పట్లు మార్మోగాయి. ఈ సందర్భంగా అర్హులకు కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. పాతర్లగడ్డ గ్రామంలో సర్పంచ్ బండారు కామేశ్వరి అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ జిల్లాప్రధానకార్యదర్శి పిల్లి సత్తిబాబు, జడ్పీటీసీ సభ్యుడు బుంగా సింహాద్రి, డీఎల్‌వో డి.సాంబశివరావు, సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు దేవు వెంకటేశ్వరరావు, వైస్ఎంపీపీ గొల్లపల్లి ధనలక్ష్మిబుజ్జి, ఎంపీడీవో కామశాస్త్రి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ సీహెచ్.విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

కరప, జనవరి 6: గురజనాపల్లి శివారు అడవిపూడి ప్రాథమిక పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు కలిసి సంప్రదాయబద్ధంగా సంబరాలు జరిపారు. హరిదాసు వేషధారణ, భోగిమంటలు, రంగవల్లులతో సంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థులు ఉత్సవాలు నిర్వహించారు. ఈ వేడుకలకు కవిచంద్ర మద్దా సత్యనారాయణ విచ్చేసి గేయాలు ఆలపించారు. హెచ్ఎం భ్రమరాంబ, ఉపాధ్యాయులు వీర్రాజు పాల్గొన్నారు.

వాకాడలో కన్నబాబు పర్యటన

కరప, జనవరి 6: వాకాడ గ్రామంలో శనివారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు పర్యటించి ఇటీవల మృతిచెందిన పోలిశెట్టి సత్యం కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ఆయనను కలిసి సాగునీటి కష్టాలను వివరించారు. దీనిపై కన్నబాబు స్పందిస్తూ ప్రభుత్వం జిల్లా రైతాంగం కష్టాలను పట్టించుకోకుండా గోదావరి జలాలను పట్టిసీమకు తరలిస్తున్నారని ఆరోపించారు. జనవరిలోనే సాగునీటి ఇబ్బందులు తలెత్తాయంటే అధికారయంత్రాంగం ఏతీరుగా వ్యవహరిస్తుందో అర్థమవుతోందని జిల్లా సాగునీటి అవసరాలకు సరిపడ తక్షణం చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ పర్యటనలో వైసీపీ నేతలు పాల్గొన్నారు.

10వ తేదీ నుంచి సంక్రాంతి క్రికెట్ పోటీలు



పిచ్ పనులను పరిశీలిస్తున్న బాలుర బాలికల క్రికెట్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు మధువీరేష్

కరప, జనవరి 6: ఈనెల 10నుంచి 16వ తేదీ వరకూ కరప హైస్కూల్ గ్రౌండ్‌లో సంక్రాంతి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా బాలుర బాలికల క్రికెట్ అసోషియేషన్ ఉపాధ్యక్షుడు దేవు మధువీరేష్ తెలిపారు. ఏటా నిర్వహించే ఈ టోర్నమెంట్‌కు ఈ సారి ఇంతవరకు 20జట్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయని ఆయన చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనాలని ఆసక్తి కనబరిచే జట్లు ఆదివారం సాయంత్రం లోగా 9247261111కు ఫోన్‌చేసి ఆధార్ నెంబర్, చిరునామాలు తెలిపి రిజిష్టర్ చేయించుకోవాలని సూచించారు. ఈ మెగా టోర్నమెంట్‌ను కాకినాడరూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. అనంతరం మైదానంలో జరుగుతున్న పిచ్ పనులను మధువీరేష్ పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు.

అనధికార చెరువుల తవ్వకాల అడ్డగింత

కరప, జనవరి 6: పెద్దాపురప్పాడులో అనధికారికంగా తవ్వుతున్న చెరువులను శనివారం రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా రొయ్యల చెరువులను తవ్వుతున్నారంటూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై స్పందించిన అధికారులు ఘటనాస్థలికి వెళ్లేసరికి ఆరు ఎక్సకవేటర్‌లు కంటపడ్డాయి. సర్వేనెంబర్లు 426, 427లో 1ఎ,బి, 420లో 2ఎ, 431లో 1ఎలలో 11.95ఎకరాల్లో అనుమతులు లేకుండా చెరువులను తవ్వినట్టు అధికారులు గుర్తించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ విజయశ్రీ, ఆర్ఐ అనిల్‌కుమార్‌ల ఆదేశాల మేరకు సంబంధిత రైతులు వెలుగుబంట్ల సూర్యప్రభావతి, గొల్లపల్లి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉంగరాల గంగాధరతిలక్‌లకు నోటీసులు జారీచేసి, ఎక్సకవేటర్‌లను సీజ్‌చేస్తున్నట్టు వీఆర్‌వో పితాని సత్యనారాయణ తెలిపారు. ఎక్సకవేటర్‌ల వద్ద వీఆర్ఏలు సత్యనారాయణ, ఈశ్వరరావులను కాపలా పెట్టామని, స్టేషన్‌కు తరలిస్తున్నామని ఆయన చెప్పారు.

మరింత సహకారాన్ని అందించాలి

పుదుచ్చేరి ముఖ్యమంత్రిని కోరిన మల్లాడి

యానాం, జనవరి 6: నియోజకవర్గ అభివృద్ధికి పుదుచ్చేరి ప్రభుత్వం మరింత సహకారాన్ని అందించాలని స్థానిక ఎమ్మెల్యే, పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు ప్రజా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్లాడి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పరస్తున్నామని చెప్పారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న పనులకు ముఖ్యమంత్రి తగిన సహకారాన్ని అందించాలని మల్లాడి కోరారు. యానాంలో జిప్‌మేర్ బ్రాంచ్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా యానాం, జిల్లా వాసులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడుతుందని, దీనికి తొలి విడతలో సుమారు రూ.50కోట్లు విడుదల చేసినప్పటికీ అంచనా వ్యయం ప్రకారం మిగిలిన మొత్తాలను కూడా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ మల్లాడి కృష్ణారావు పట్టువదలని విక్రమార్కుడని, ఏదైనా పని అనుకుంటే సాధించే వరకు ఊరుకోడన్నారు. జిప్‌మేర్ ఏర్పాటు సాధ్యమా.. అని ప్రశ్నించాను. అయితే అసాధ్యాన్ని సుసాధ్యం చేసే వ్యక్తి మల్లాడి అని ప్రశంసించారు. మల్లాడి యానాం అభివృద్ధితో పాటు పుదుచ్చేరి అభివృద్ధికి కూడా విశేష కృషి చేశారనడంలో అతిశయోక్తి లేదన్నారు. అనంతరం కార్యక్రమానుద్దేశించి సాంఘిక సంక్షేమశాఖామంత్రి కందస్వామి, ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్ , డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరుష్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్, పర్యాటకశాఖ డైరెక్టర్ మునుస్వామి, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, ఎస్పీ నితిన్ గోహ్వాల్‌లు మాట్లాడారు.

● **సినిమా గైడ్**

యానాం

శ్రీపద్మ	ఎంసీఏ
శ్రీవీరేశ్వర	జవాన్
దేవీమహల్(తాళ్లరేవు)	ఎంసీఏ

యానాం సమాచారం





పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి నారాయణస్వామికి ఘన స్వాగతం

యానాం, జనవరి 6: పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామికి యానాంలోని అధికారులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజా ఉత్సవాలు, ఫలపుష్ప ప్రదర్శనలో పాల్గొనేందుకు శనివారం మధ్యాహ్నం 1గంటకు ముఖ్యమంత్రి యానాం చేరుకున్నారు. ముందుగా విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారాయణస్వామికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖమంత్రి మల్లాడి కృష్ణారావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం రోడ్డుమార్గాన యానాం చేరుకున్నారు. స్థానిక ప్రభుత్వ అతిథి గృహం వద్ద ముఖ్యమంత్రి వి.నారాయణసామి, సాంఘిక సంక్షేమశాఖామంత్రి కందస్వామి, ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్ , డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరుష్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్‌లతో పాటు పలువురు ఐఏఎస్ అధికారులకు పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావుతో పాటు ఇతర అధికారులు, నాయకులు శాలువాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అతిథి గృహం వద్ద యానాం పోలీస్ శాఖ నుంచి ముఖ్యమంత్రి గౌరవ వందనం స్వీకరించారు.

ఓబ్లిస్క్ టవర్‌ను సందర్శించిన సీఎస్ అశ్విన్‌కుమార్

యానాం, జనవరి 6: నియోజకవర్గంలో పర్యాటకానికే తలమానికంగా నిలిచిన ఓబ్లిస్క్ టవర్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్‌లు పరిశీలించారు. యానాం పర్యటనకు తొలిసారి వచ్చినసీఎస్ పలుపర్యాటక ప్రాంతాలను తిలకించారు. ముఖ్యంగా గౌతమి గోదావరిలో బోటు విహారంతో పాటు ఐలాండ్ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం పర్యాటకశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో గిరియాంపేటలో గల ఓబ్లిస్క్ టవర్‌ను ఆయన పరిశీలించారు. ఓబ్లిస్క్ టవర్‌కు చేపట్టాల్సిన సౌకర్యాల కల్పనపై అధికారులతో మంత్రి సమీక్షించారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

యానాం, జనవరి 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పుదుచ్చేరి ఆరోగ్యశాఖామంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో కోట్లాది రూపాయుల అభివృద్ధి పనులకు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి వి. నారాయణసామి, మంత్రులు కందస్వామి, ఇతర ఉన్నతాధికారులు, ఆయా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. శనివారం సాయంత్రం 4గంటలకు ప్రభుత్వ అతిథి గృహం నుంచి బయలుదేరి భీమ్‌నగర్ చేరుకుని సుమారు రూ.2కోట్లతో ఏర్పాటు చేసిన భీమ్‌నగర్, యూకేవీ నగర్ కమ్యూనిటీ హాలును ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు మల్లాడి కృష్ణారావు, కందస్వామి తదితరులు ప్రారంభించారు. నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం, రూ.48 కోట్లతో నిర్మించనున్న జిప్‌మేర్ యానాం బ్రాంచ్‌కు భూమి పూజ, సీఎస్ఆర్ నిధులతో అయ్యన్ననగర్, మెట్టకూరు, ఫ్రాన్స్‌తిప్ప ప్రాంతాల అభివృద్ధికి భూమిపూజ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా 8 డిజిటల్ తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ, టైడల్ లాక్ నుంచి శివంహోలిబాత్ వరకు పాత్‌వే అభివృద్ధికి భూమిపూజ చేశారు. అనంతరం యానాం నియోజకవర్గాన్ని ఓడీఎఫ్ (బహిర్భూమి రహిత ప్రాంతం)గా ప్రకటించారు. అనంతరం పలుసంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రతినిధి ఎ.జాన్‌కుమార్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అశ్విన్‌కుమార్ , డెవలప్‌మెంట్ కమిషనర్ ఎ.అన్బరుష్, పర్యాటకశాఖ కార్యదర్శి పి.పార్థిబన్, జిప్‌మేర్ డైరెక్టర్ డాక్టర్ సుభాష్‌చంద్ర ఫరీజా, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్, పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, ఎస్పీ నితిన్‌గోహ్వాల్ తదితర శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాలును ప్రారంభిస్తున్న సీఎం నారాయణ స్వామి

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రమణ

ఆత్రేయపురం, జనవరి 6: ఆత్రేయపురం మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శనివారం వద్దిపర్రులో జిల్లా అధ్యక్షుడు డీవీ రాఘవులు అధ్యక్షతన జరిగిన కమిటీ ఎంపికలో మండలం యూటీఎఫ్‌కు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. మండల అధ్యక్షునిగా ఎంవీవీ రమణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గౌరవాధ్యక్షునిగా ఆర్.శ్రీరాములు, ఉపాధ్యక్షునిగా కేడీవీ ప్రసాదరాజు, ఉపాధ్యక్షురాలిగా వీఎన్‌వీఎస్ రామలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌వీవీఎన్‌ఎస్ ప్రసాద్, కోశాధికారిగా ఎం.సురేష్ బాబుతోపాటు 9మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జ్యోతిబసు, చింతా శ్యామ్, జయలత పాల్గొన్నారు.

సంక్షిప్తం..

పోటెత్తిన భక్తజనం



వాడపల్లి వెంకన్నకు పూజలు

ఆత్రేయపురం, జనవరి 6: కోనసీమ తిరుపతిగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తజనంతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఏడువారాల నోము ఆచరిస్తున్న భక్తులు ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి తలనీలాలు, కానుకలు సమర్పించుకున్నారు. గోదావరి జలాలతో స్వామికి అభిషేకాలు, తిరుప్పావై సేవాకాలం నిర్వహించి పుష్పాలతో అలంకరణ, అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్చకస్వాములు శ్రీనివాస్, శేషావతారం గోదాదేవి పూజలు నిర్వహించారు.

ధనుర్మాస పూజలు

రావులపాలెం రూరల్, జనవరి 6: ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకుని రావులపాలెం ముసలిరామాలయం ప్రాంగణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనం నిర్వహించారు. పూజల్లో గ్రామానికి చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తోన్న దృశ్యం

ఆత్రేయపురం, జనవరి 6: భారతదేశ సంఘసంస్కర్త, రచయిత్రి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం వద్దిపర్రు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు జయలతను ఘనంగా సత్కరించారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	**టైగర్ జిందాహై**
అక్షర-2	**హలో**
పద్మశ్రీ	**ఎంసీఏ**
వెంకటేశ్వరా	**ఇఈ**

అసంపూర్తిగా కోనసీమ ముఖద్వారం



బొబ్బర్లంక వద్ద అసంపూర్తిగా నిర్మించిన కోనసీమ ముఖద్వారం

ఆత్రేయపురం, జనవరి 6: ఉభయగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న బొబ్బర్లంక వద్ద కోనసీమ ముఖద్వారం అప్పటి అమలాపురం ఎంపీ జీవీ హర్షకుమార్ రూ.6 కోట్లతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టి 2007లో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేశారు. పదేళ్లు దాటినా ఈ పనులు ముందుకు సాగకుండా అసంపూర్తిగా ముఖద్వారం నిలిచిపోయింది. పాలకులు ముఖద్వారం నిర్మించేందుకు చర్యలు చేపట్టిన దాఖలాలు కానరావడంలేదు. రహదారి విస్తరణ పనులు చేపట్టాల్సి ఉంది. ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గంలో ఈ ముఖద్వారం ఉంది. ప్రజాప్రతినిధులు దృష్టిసారించి నిలిచిపోయిన ముఖద్వారాన్ని పునర్నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

మందపల్లి ఇసుక ర్యాంపులో తనిఖీలు

▸▸ వెలుగుచూసిన అక్రమాలు ▸▸ నివేదిక పంపిస్తామన్న అధికారులు

కొత్తపేట, జనవరి 6: మందపల్లి ఇసుక ర్యాంపులో శనివారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాలమేరకు అధికారుల బృందం ర్యాంపు కార్యకలాపాలపై ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించారు. బాట నిర్వహణ, లోడింగ్ చార్జీలు ఏ విధంగా వసూలుచేస్తున్నారన్న దానిపై పూర్తిగా సంబంధిత రవాణాదారులను విచారించి సమాచారాన్ని లిఖితపూర్వకంగా రికార్డు చేశారు. మందపల్లి ఇసుకర్యాంపు గత సంవత్సరం డిసెంబరు 16న లాంఛనంగా ప్రారంభించి 17 నుంచి ఇసుక తోలకాలు ప్రారంభించారు. అప్పటి నిబంధనల ప్రకారం ఒక యూనిట్ ట్రాక్టర్‌కు సంబంధించి రూ.125 బాట నిర్వహణగాను, రూ.175 లోడింగ్ చార్జీలుగా జట్టుకూలీలకు చెల్లించేవిధంగా అధికారులు ధర నిర్ణయించారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో బాట నిర్వహణ ట్రాక్టర్‌కు రూ.125తోపాటు లోడింగ్‌కు రూ.500 తీసుకుంటున్నారని లారీకి సంబంధించి బాట నిర్వహణకు రూ.250, లోడింగ్‌కు రూ.800 తీసుకుంటున్నారని వాహనదారులు తెలియజేశారు. సంబంధిత వీఆర్‌వో బాట నిర్వహణ మాత్రమే వసూలుచేసి రశీదులు లోడింగ్ చేసేవారికి దగ్గరకు ర్యాంపులోకి వాహనాన్ని పంపిస్తుండగా అక్కడ జట్టుకూలీలు డిమాండ్‌కు తగ్గట్టుగానే పెద్దమొత్తంలో అక్రమవసూళ్లకు పాల్పడుతున్నారని విజిలెన్స్ విచారణలో తేలింది. దీనివెనుక ఎవరి హస్తముందో విచారణలో తెలియాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని విజిలెన్స్ సీఐ బి.సాయిరమేష్ తెలిపారు. ఈ అక్రమ వసూళ్లకు కారణమైన వారిపై నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని, అది తమ పరిధిలోనిది కాదని సీఐ తెలిపారు. దాడుల్లో సీఐ సాయిరమేష్‌తోపాటు అసిస్టెంట్ జియాలజిస్ట్ డి.రంగాకుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్‌కే వల్లీ, శ్రీనివాస్, జనార్ధన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదికగా 'జన్మభూమి'

▸▸ మంతెన సత్యనారాయణరాజు
▸▸ బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, జనవరి 6: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి 'జన్మభూమి- మా ఊరు' వేదికగా నిలిచిందని శాసనమండలి సభ్యుడు మంతెన సత్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శనివారం పులిదిండిలో నిర్వహించిన జన్మభూమిసభకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల వద్దకే అధికారులను తీసుకొచ్చి సమస్యలను జన్మభూమి పరిష్కరిస్తున్నట్టు వివరించారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రతిపక్షనేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, ప్రజలు నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లను అందజేశారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, సొసైటీ అధ్యక్షుడు కనుమూరి ఆనందరాజు, స్పెషలాఫీసర్ పాండురంగారావు, మండల స్పెషలాఫీసర్ రామలింగప్రసాద్, ఎంపీడీవో ఝాన్సీ, తహసీల్దార్ వరదా సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంపిక బహిర్గతం చేయాలి

జన్మభూమి సభల ద్వారా అర్హులైన పింఛనుదారులను ఎంపిక చేస్తున్నామంటూ ప్రచారం సృష్టిస్తున్నారని, తెరవెనుక జన్మభూమి కమిటీసభ్యుల ద్వారా ఏకపక్షంగా పింఛన్ల ఎంపిక చేపడుతున్నారని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. శనివారం వద్దిపర్రు పంచాయతీ వద్ద జన్మభూమిసభలో వద్దిపర్రులో 32 మంది పింఛన్ల కోసం దరఖాస్తుచేసుకోగా, 17మందికి మాత్రమే మంజూరయ్యాయనని ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు 17మందిని ఎంపిక చేసిన లిస్ట్‌ను బహిర్గతం చేయాలని కోరారు. కమిటీ సభ్యులు లేకపోవడంతో పింఛనదారులు మండిపడ్డారు. అరగంటపాటు జన్మభూమి సభను స్తంభింపజేశారు. నోడల్ బృందం 11న గ్రామసభ నిర్వహించి 17మందిని ఎంపికచేస్తామని హామీనివ్వడంతో సమస్య సర్దుమణిగింది.

జన్మభూమి- మా ఊరు

రావులపాలెం రూరల్: రావులపాడు, లక్ష్మీపోలవరం గ్రామాల్లో సర్పంచ్‌లు నెక్కంటి వెంకన్న, కడలి లచ్చన్నల అధ్యక్షతన శనివారం 5వ విడత జన్మభూమి నిర్వహించారు. ఉదయం రావులపాడులో కార్యక్రమంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు అందించారు. మధ్యాహ్నం లక్ష్మీపోలవరంలో జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన నిరుపేదలు, అర్హులకు అందేవిధంగా అధికారులు కృషిచేయాలన్నారు. రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, ఎంపీటీసీ మట్టా సత్యాదేవి, మద్దూరి నాగమణి, మద్దుల సతీష్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్, పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తపేట: టీడీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని కొత్తపేట ఎంపీపీ రెడ్డి అనంతకుమారి పేర్కొన్నారు. బిళ్లకుర్రులో జన్మభూమి గ్రామసభ సర్పంచ్ కందికట్ల సత్యవతి అధ్యక్షతన జరగగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న ముఖ్యమైన రోడ్లు, పాఠశాలలు, తాగునీరు వంటి మౌలికసదుపాయాల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తూ పేదలకోసం పలు సంక్షేమపథకాలు అమలుచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, ఎంపీడీవో పి.వీణాదేవి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ప్రత్యేకాధికారి జి.సత్యనారాయణ, ఈవోపీఆర్‌డీ ఓవీవీసత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ సీహెచ్ సూర్యారావు, ఎంఈవో వై.సత్తిరాజు, యెలిశెట్టి చిన్నా పాల్గొన్నారు.



బిళ్లకుర్రులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనంతకుమారి

జన్మభూమితో బహుళ ప్రయోజనాలు

ఆలమూరు: జన్మభూమి గ్రామసభల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, ఈ సభలు అభివృద్ధి వేదికలుగా ఉన్నాయని కొత్తపేట నియోజకవర్గ జన్మభూమి పరిశీలకులు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు అన్నారు. మూలస్థానంలో సర్పంచ్ యర్రంశెట్టి వెంకయమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో మంతెన సత్యనారాయణరాజు, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను పూర్తిస్థాయిలో అందజేయడానికి ఈ సభలు దోహదపడుతున్నాయని సత్యనారాయణరాజు, సత్యనందరావు అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే జగిరెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కమిటీల వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని, అర్హులకు పింఛన్లు అందించడం అందకు పేదలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని విమర్శించారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ దండంగి మమత, ఎఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, మండల ప్రత్యేకాధికారి నాగభూషణం, ఎంపీడీవో నాతి బుజ్జి, తహసీల్దార్ కె.పద్మావతి పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

▸▸ తహసీల్దార్ సుబ్బారావు

▸▸ ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఆత్రేయపురం, జనవరి 6: ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ వరదా సుబ్బారావు హెచ్చరించారు. ఈనెల 2న 'ఇసుక అక్రమదందా!' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనంపై ఆయన స్పందించారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు శనివారం వెలిచేరు రీచ్‌ను ఆలయ పరిశీలించారు. ఆత్రేయపురం మండలంలో ఇసుక రీచ్‌లకు అనుమతులు లేవని, అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టి అమ్మకాలు జరిపితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి, అక్రమార్కులపై కేసులు నమోదుచేస్తామన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ఆలమూరు, జనవరి 6: జన్మభూమి గ్రామసభల సందర్భంగా పదిరోజులపాటు గ్రామాలలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చొప్పెల్లలో సర్పంచ్ మెర్ల సత్యవతిగోపాలస్వామి, పినపళ్లలో సర్పంచ్ కొత్తూరి వీరన్ననాయుడు అధ్వర్యంలో 5రోజులుగా ఈ సంబరాలు సాగుతున్నాయి. శనివారం పినపళ్లలో హరిదాసుల ఊరేగింపులు, ఆలమూరు ప్రభుత్వోన్నతపాఠశాలలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మూలస్థానం, జొన్నాడలో మహిళలు చేసిన పిండి వంటకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



ఆలమూరు ముగ్గుల పోటీలు

కొత్తపేట
నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 13
తూర్పుగోదావరి • ఆదివారం
7 జనవరి 2018
www.andhrajyothy.com

యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా రమణ

ఆత్రేయపురం, జనవరి 6: ఆత్రేయపురం మండల యూటీఎఫ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శనివారం వద్దిపర్రులో జిల్లా అధ్యక్షుడు డీవీ రాఘవులు అధ్యక్షతన జరిగిన కమిటీ ఎంపికలో మండలం యూటీఎఫ్‌కు చెందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. మండల అధ్యక్షునిగా ఎంవీవీ రమణ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. గౌరవాధ్యక్షునిగా ఆర్.శ్రీరాములు, ఉపాధ్యక్షునిగా కేడీవీ ప్రసాదరాజు, ఉపాధ్యక్షురాలిగా వీఎన్‌వీఎస్ రామలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌వీవీఎన్‌ఎస్ ప్రసాద్, కోశాధికారిగా ఎం.సురేష్ బాబుతోపాటు 9మంది కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జ్యోతిబసు, చింతా శ్యామ్, జయలత పాల్గొన్నారు.

సంక్షిప్తం..

పోటెత్తిన భక్తజనం



వాడపల్లి వెంకన్నకు పూజలు

ఆత్రేయపురం, జనవరి 6: కోనసీమ తిరుపతిగా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తజనంతో కిటకిటలాడింది. వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఏడువారాల నోము ఆచరిస్తున్న భక్తులు ఆలయంలో ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి తలనీలాలు, కానుకలు సమర్పించుకున్నారు. గోదావరి జలాలతో స్వామికి అభిషేకాలు, తిరుప్పావై సేవాకాలం నిర్వహించి పుష్పాలతో అలంకరణ, అన్నదానం నిర్వహించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అర్చకస్వాములు శ్రీనివాస్, శేషావతారం గోదాదేవి పూజలు నిర్వహించారు.

ధనుర్మాస పూజలు

రావులపాలెం రూరల్, జనవరి 6: ధనుర్మాస పర్వదినాలను పురస్కరించుకుని రావులపాలెం ముసలిరామాలయం ప్రాంగణంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయకమిటీ చైర్మన్ పోతంశెట్టి కనికిరెడ్డి ఆధ్వర్యంలో తిరుప్పావై ప్రవచనం నిర్వహించారు. పూజల్లో గ్రామానికి చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సావిత్రిబాయిపూలే జయంతి



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తోన్న దృశ్యం

ఆత్రేయపురం, జనవరి 6: భారతదేశ సంఘసంస్కర్త, రచయిత్రి, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని శనివారం వద్దిపర్రు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. యూటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు జయలతను ఘనంగా సత్కరించారు.

● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	టైగర్ జిందాహై
అక్షర-2	హలో
పద్మశ్రీ	ఎంసీఏ
వెంకటేశ్వరా	ఇఈ

అసంపూర్తిగా కోనసీమ ముఖద్వారం



బొబ్బర్లంక వద్ద అసంపూర్తిగా నిర్మించిన కోనసీమ ముఖద్వారం

ఆత్రేయపురం, జనవరి 6: ఉభయగోదావరి జిల్లాలకు వారధిగా ఉన్న బొబ్బర్లంక వద్ద కోనసీమ ముఖద్వారం అప్పటి అమలాపురం ఎంపీ జీవీ హర్షకుమార్ రూ.6 కోట్లతో నిర్మించేందుకు శ్రీకారం చుట్టి 2007లో హనుమాన్ విగ్రహం ఏర్పాటు చేశారు. పదేళ్లు దాటినా ఈ పనులు ముందుకు సాగకుండా అసంపూర్తిగా ముఖద్వారం నిలిచిపోయింది. పాలకులు ముఖద్వారం నిర్మించేందుకు చర్యలు చేపట్టిన దాఖలాలు కానరావడంలేదు. రహదారి విస్తరణ పనులు చేపట్టాల్సి ఉంది. ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రానికి వెళ్లే మార్గంలో ఈ ముఖద్వారం ఉంది. ప్రజాప్రతినిధులు దృష్టిసారించి నిలిచిపోయిన ముఖద్వారాన్ని పునర్నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

మందపల్లి ఇసుక ర్యాంపులో తనిఖీలు

▸▸ వెలుగుచూసిన అక్రమాలు ▸▸ నివేదిక పంపిస్తామన్న అధికారులు

కొత్తపేట, జనవరి 6: మందపల్లి ఇసుక ర్యాంపులో శనివారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాలమేరకు అధికారుల బృందం ర్యాంపు కార్యకలాపాలపై ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు నిర్వహించారు. బాట నిర్వహణ, లోడింగ్ చార్జీలు ఏ విధంగా వసూలుచేస్తున్నారన్న దానిపై పూర్తిగా సంబంధిత రవాణాదారులను విచారించి సమాచారాన్ని లిఖితపూర్వకంగా రికార్డు చేశారు. మందపల్లి ఇసుకర్యాంపు గత సంవత్సరం డిసెంబరు 16న లాంఛనంగా ప్రారంభించి 17 నుంచి ఇసుక తోలకాలు ప్రారంభించారు. అప్పటి నిబంధనల ప్రకారం ఒక యూనిట్ ట్రాక్టర్‌కు సంబంధించి రూ.125 బాట నిర్వహణగాను, రూ.175 లోడింగ్ చార్జీలుగా జట్టుకూలీలకు చెల్లించేవిధంగా అధికారులు ధర నిర్ణయించారు. విజిలెన్స్ అధికారుల తనిఖీలో బాట నిర్వహణ ట్రాక్టర్‌కు రూ.125తోపాటు లోడింగ్‌కు రూ.500 తీసుకుంటున్నారని లారీకి సంబంధించి బాట నిర్వహణకు రూ.250, లోడింగ్‌కు రూ.800 తీసుకుంటున్నారని వాహనదారులు తెలియజేశారు. సంబంధిత వీఆర్‌వో బాట నిర్వహణ మాత్రమే వసూలుచేసి రశీదులు లోడింగ్ చేసేవారికి దగ్గరకు ర్యాంపులోకి వాహనాన్ని పంపిస్తుండగా అక్కడ జట్టుకూలీలు డిమాండ్‌కు తగ్గట్టుగానే పెద్దమొత్తంలో అక్రమవసూళ్లకు పాల్పడుతున్నారని విజిలెన్స్ విచారణలో తేలింది. దీనివెనుక ఎవరి హస్తముందో విచారణలో తెలియాల్సి ఉందన్నారు. దీనికి సంబంధించి నివేదికను ఉన్నతాధికారులకు అందిస్తామని విజిలెన్స్ సీఐ బి.సాయిరమేష్ తెలిపారు. ఈ అక్రమ వసూళ్లకు కారణమైన వారిపై నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారని, అది తమ పరిధిలోనిది కాదని సీఐ తెలిపారు. దాడుల్లో సీఐ సాయిరమేష్‌తోపాటు అసిస్టెంట్ జియాలజిస్ట్ డి.రంగాకుమార్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్‌కే వల్లీ, శ్రీనివాస్, జనార్ధన్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వేదికగా 'జన్మభూమి'

▸▸ మంతెన సత్యనారాయణరాజు
▸▸ బండారు సత్యానందరావు

ఆత్రేయపురం, జనవరి 6: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, ప్రజాసమస్యల పరిష్కారానికి 'జన్మభూమి- మా ఊరు' వేదికగా నిలిచిందని శాసనమండలి సభ్యుడు మంతెన సత్యనారాయణరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శనివారం పులిదిండిలో నిర్వహించిన జన్మభూమిసభకు ముఖ్యఅతిథులగా పాల్గొన్న వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజల వద్దకే అధికారులను తీసుకొచ్చి సమస్యలను జన్మభూమి పరిష్కరిస్తున్నట్టు వివరించారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రతిపక్షనేతలు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, ప్రజలు నమ్మేస్థితిలో లేరని పేర్కొన్నారు. అనంతరం రైతులకు ట్రాక్టర్లను అందజేశారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, సొసైటీ అధ్యక్షుడు కనుమూరి ఆనందరాజు, స్పెషలాఫీసర్ పాండురంగారావు, మండల స్పెషలాఫీసర్ రామలింగప్రసాద్, ఎంపీడీవో ఝాన్సీ, తహసీల్దార్ వరదా సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంపిక బహిర్గతం చేయాలి

జన్మభూమి సభల ద్వారా అర్హులైన పింఛనుదారులను ఎంపిక చేస్తున్నామంటూ ప్రచారం సృష్టిస్తున్నారని, తెరవెనుక జన్మభూమి కమిటీసభ్యుల ద్వారా ఏకపక్షంగా పింఛన్ల ఎంపిక చేపడుతున్నారని కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి విమర్శించారు. శనివారం వద్దిపర్రు పంచాయతీ వద్ద జన్మభూమిసభలో వద్దిపర్రులో 32 మంది పింఛన్ల కోసం దరఖాస్తుచేసుకోగా, 17మందికి మాత్రమే మంజూరయ్యాయనని ఎమ్మెల్యే నిరసన వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు 17మందిని ఎంపిక చేసిన లిస్టును బహిర్గతం చేయాలని కోరారు. కమిటీ సభ్యులు లేకపోవడంతో పింఛనదారులు మండిపడ్డారు. అరగంటపాటు జన్మభూమి సభను స్తంభింపజేశారు. నోడల్ బృందం 11న గ్రామసభ నిర్వహించి 17మందిని ఎంపికచేస్తామని హామీనివ్వడంతో సమస్య సర్దుమణిగింది.

జన్మభూమి- మా ఊరు

రావులపాలెం రూరల్: రావులపాడు, లక్ష్మీపోలవరం గ్రామాల్లో సర్పంచ్‌లు నెక్కంటి వెంకన్న, కడలి లచ్చన్నల అధ్యక్షతన శనివారం 5వ విడత జన్మభూమి నిర్వహించారు. ఉదయం రావులపాడులో కార్యక్రమంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు అందించారు. మధ్యాహ్నం లక్ష్మీపోలవరంలో జన్మభూమి కార్యక్రమానికి ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన నిరుపేదలు, అర్హులకు అందేవిధంగా అధికారులు కృషిచేయాలన్నారు. రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోట చెల్లయ్య, జడ్పీ ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్, ఎంపీటీసీ మట్టా సత్యాదేవి, మద్దూరి నాగమణి, మద్దుల సతీష్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్, పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కొత్తపేట: టీడీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలుచేస్తూ ప్రజారంజక పాలన కొనసాగిస్తుందని కొత్తపేట ఎంపీపీ రెడ్డి అనంతకుమారి పేర్కొన్నారు. బిళ్లకుర్రులో జన్మభూమి గ్రామసభ సర్పంచ్ కందికట్ల సత్యవతి అధ్యక్షతన జరగగా, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న ముఖ్యమైన రోడ్లు, పాఠశాలలు, తాగునీరు వంటి మౌలికసదుపాయాల కల్పనకు ప్రాధాన్యతను ఇస్తూ పేదలకోసం పలు సంక్షేమపథకాలు అమలుచేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, ఎంపీడీవో పి.వీణాదేవి, తహసీల్దార్ ఎన్.శ్రీధర్, ప్రత్యేకాధికారి జి.సత్యనారాయణ, ఈవోపీఆర్‌డీ ఓవీవీసత్యనారాయణ, ఎలక్ట్రికల్ ఏఈ సీహెచ్ సూర్యారావు, ఎంఈవో వై.సత్తిరాజు, యెలిశెట్టి చిన్నా పాల్గొన్నారు.



బిళ్లకుర్రులో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ అనంతకుమారి

జన్మభూమితో బహుళ ప్రయోజనాలు

ఆలమూరు: జన్మభూమి గ్రామసభల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని, ఈ సభలు అభివృద్ధి వేదికలుగా ఉన్నాయని కొత్తపేట నియోజకవర్గ జన్మభూమి పరిశీలకులు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణరాజు అన్నారు. మూలస్థానంలో సర్పంచ్ యర్రంశెట్టి వెంకయమ్మ అధ్యక్షతన జరిగిన జన్మభూమి గ్రామసభలో మంతెన సత్యనారాయణరాజు, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను పూర్తిస్థాయిలో అందజేయడానికి ఈ సభలు దోహదపడుతున్నాయని సత్యనారాయణరాజు, సత్యనందరావు అన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే జగిరెడ్డి మాట్లాడుతూ జన్మభూమి కమిటీల వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని, అర్హులకు పింఛన్లు అందించడం అందకు పేదలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని విమర్శించారు. అనంతరం రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్తపల్లి ధనలక్ష్మి, జెడ్పీటీసీ దండంగి మమత, ఎఎంసీ చైర్మన్ ఈదల నల్లబాబు, మండల ప్రత్యేకాధికారి నాగభూషణం, ఎంపీడీవో నాతి బుజ్జి, తహసీల్దార్ కె.పద్మావతి పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

▸▸ తహసీల్దార్ సుబ్బారావు

▸▸ ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన

ఆత్రేయపురం, జనవరి 6: ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ వరదా సుబ్బారావు హెచ్చరించారు. ఈనెల 2న 'ఇసుక అక్రమదందా!' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనంపై ఆయన స్పందించారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు శనివారం వెలిచేరు రీచ్‌ను ఆలయ పరిశీలించారు. ఆత్రేయపురం మండలంలో ఇసుక రీచ్‌లకు అనుమతులు లేవని, అక్రమంగా ఇసుక తవ్వకాలు చేపట్టి అమ్మకాలు జరిపితే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను సీజ్ చేసి, అక్రమార్కులపై కేసులు నమోదుచేస్తామన్నారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ఆలమూరు, జనవరి 6: జన్మభూమి గ్రామసభల సందర్భంగా పదిరోజులపాటు గ్రామాలలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చొప్పెల్లలో సర్పంచ్ మెర్ల సత్యవతిగోపాలస్వామి, పినపళ్లలో సర్పంచ్ కొత్తూరి వీరన్ననాయుడు అధ్వర్యంలో 5రోజులుగా ఈ సంబరాలు సాగుతున్నాయి. శనివారం పినపళ్లలో హరిదాసుల ఊరేగింపులు, ఆలమూరు ప్రభుత్వోన్నతపాఠశాలలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మూలస్థానం, జొన్నాడలో మహిళలు చేసిన పిండి వంటకాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



ఆలమూరు ముగ్గుల పోటీలు

మండపేట
నియోజకవర్గం

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కపిలేశ్వరపురం, జనవరి 6: అంగరలోనున్న వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయం శనివారం కిటకిటలాడింది. అర్చకుడు కె.బాలబాలజీ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దాతల విరాళాలతో ఆలయ కమిటీ సభ్యులు అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సమాచారం

నేడు మండపేటలో 5కె రన్

మండపేట జనవరి 6: జన్మభూమి-మా ఊరు గ్రామసభలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం కరాచి సెంటరులో వున్న ఎన్‌టీఆర్ సెంటర్ నుంచి 5కె రన్‌ను నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ వీవీ కన్యాకుమారి తెలిపారు. కార్యక్రమంలో మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్‌తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, జన్మభూమి నోడల్ బృందం, మెప్మా సిబ్బంది పాల్గొంటారని ఆమె తెలిపారు. పట్టణంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



పరశురామ అవతారంలో వేంకటేశ్వరస్వామి

రాయవరం జనవరి 6: రాయవరం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం, 38వ దశావతార ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం వేంకటేశ్వరస్వామి ఉదయం పరశురామావతారం, సాయంత్రం రామావతారంలో అలంకరించి పూజలు నిర్వహించారు. పురోహితుడు అంగర రామకృష్ణ శోభన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించి అష్టోత్తర, సహస్రనామాలతో అర్చనలు జరిపారు. భక్తులతో సామూహిక సత్యదేవుడి వ్రతాలు నిర్వహించారు. రాయవరం పరిసర గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో అంగర సింగరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బోస్ పరామర్శ

కపిలేశ్వరపురం, జనవరి 6: మాతృవియోగంతో ఉన్న ఆలమూరు తాలుకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చుండ్రు సూర్యవెంకట సత్యనారాయణ మూర్తిని ఎమ్మెల్సీ పిల్లి సుభాష్ చంద్రబోస్ శనివారం పరామర్శించారు. వడ్లమూరులో ఆయన సత్యన్నారాయణమూర్తి స్వగృహంలో సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

సినిమా గైడ్

మండపేట:

సత్యశ్రీ	జైసింహా
రాజారత్న	10
రాజారత్న మినీ	హలో
అంబికా	ఎంసీఏ
సప్తగిరి	ఒక్క క్షణం
సప్తగిరి మినీ	మళ్లీ రావా
విజయమహల్	2 కంట్రీస్
కృష్ణామహల్	మామా ఓ చందమామ

కపిలేశ్వరపురం:

అంగర శ్రీభీమేశ్వర	మిడిల్ క్లాస్ అబ్బాయ్
శ్రీవెంకట మాణిక్యాంబ	2 కంట్రీస్



రాయవరం మండలంలో మాచవరం జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగేశ్వరరావు



కపిలేశ్వరపురం అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి అందజేస్తున్న ఎమ్మెల్యే

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు

రాయవరం, జనవరి 6: రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరావు అన్నారు. శనివారం మండలంలోని మాచవరం, పసలపూడి గ్రామాల్లో జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బంగారు రాజేశ్వరి, సబ్బెళ్ల సూర్యకుమారి, ఎంపీపీ మాకన మీనాక్షి, జడ్పీటీసీ చిన్నం అపర్ణాదేవి, ఎంపీటీసీలు అంపోలు సాయిలక్ష్మి, మేడపాటి లక్ష్మీప్రసాదరెడ్డి, సత్తి సత్యవతి, టీడీపీ మండలాధ్యక్షుడు కొవ్వూరి రాజగోపాలరెడ్డి, పసలపూడి నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, మాచవరం గ్రామంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దేవు వెంకట్రాజు, జన్మభూమి ప్రత్యేక అధికారి టీవీఎస్ సునీత, తహసీల్దార్ వి.సీత, ఎంపీడీవో ఎ.వెంకటలక్ష్మి తదితరులతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

కపిలేశ్వరపురం, జనవరి 6: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అర్హులందరికి సంక్షేమ పథకాలు అందించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని అంగర, పడమరఖండ్రిక, నాగులచెర్వు, వాకతిప్ప గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు బట్టా షణ్ముక శ్రీనివాస్, వంగా శ్రీనివాస్, మేడిశెట్టి నాగమణి, గుత్తుల ఆదిలక్ష్మిల అధ్యక్షతన జరిగిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలు జరిగాయి. కార్యక్రమంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అంగర, పడమర ఖండ్రిక వాకతిప్ప గ్రామాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అంగర, పడమరఖండ్రికలలో అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు పంపిణీ చేసారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమాల్లో జన్మభూమి ప్రత్యేకాధికారి డీవీఎస్ సునీత, మండల ప్రత్యేకాధికారి ఎన్‌వీవీ రెడ్డి, ఎంపీపీ కాదా వెంకట రాంబాబు, జడ్పీటీసీ జుత్తుగ సూర్యావతి, ఎంపీటీసీలు కొండేటి నాగేశ్వరరావు, సూరంపూడి సత్యనారాయణ, కదలి గోవిందరాజులు, ఎంపీడీవో వి.అబ్రహాంలింకన్, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, కార్యదర్శులు ఐ.నాగార్జున, కె.శివచక్రవర్తి, వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కపిలేశ్వరపురం, తాతపూడి గ్రామాల్లో జన్మభూమి సభలు: మండలంలోని కపిలేశ్వరపురం, తాతపూడి గ్రామాల్లో ఆదివారం జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వి.అబ్రహాంలింకన్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 వరకు రెండు బృందాలుగా గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ సభలను ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నేడు ద్వారపూడిలో జన్మభూమి మాఊరు

మండపేట జనవరి 6: మండపేట మండలం ద్వారపూడిలో ఆదివారం ఉదయం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరుగుతుందని గ్రామ టీడీపీ ఆధ్యక్షుడు అడబాల బుల్లబ్బులుతెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, సర్పంచ్, ఉషశ్రీలా జల్, ఎంపీపీ జి.సుజాత, నోడల్ అధికారులు బృందం పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున జన్మభూమి గ్రామ సభను ప్రజలు అంతా పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు.

వాణిజ్య పన్నులశాఖ అధికారుల తనిఖీలు



ద్వారపూడి వంతెన వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న వాణిజ్య పన్నుల అధికారులు

మండపేట జనవరి 6: పట్టణంలోని వాణిజ్య పన్నులు శాఖ అధికారులు ఎట్టకేలకు కదిలారు. ఇటీవల ఆంధ్రజ్యోతిలో బేరం కుదిరింది కథనం వచ్చిన తర్వాత ద్వారపూడిలో వున్న బట్టల దుకాణదారుల నుంచి వ్యాపారుల అక్రమ వసూళ్లకు బ్రేక్ పడింది. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనం నేపథ్యంలో జిల్లాస్థాయి అధికారులు కూడా ఇక్కడ అధికారుల తీరుపై మండిపడటంతో అధికారులు నిత్యం దాడులకు శ్రీకారం చుట్టారు. పట్టణంతో పాటు ద్వారపూడి బట్టల మార్కెట్‌పై దాడులు ముమ్మరం చేశారు. ప్రతిరోజూ నాలుగు నుంచి ఐదు దుకాణాలపై దాడులు జరిపి కేసులు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన జీఎస్‌టీని చెల్లించకుండా వ్యాపారం చేస్తున్న వారిపై పెనాల్టీగా రూ.20 వేలు విధిస్తున్నారు. వాణిజ్య పన్నుల అధికారుల దాడుల నేపథ్యంలో కొంతమంది క్రిందిస్థాయి సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జీఎస్‌టీ చెల్లించకుంటే దాడులు తప్పవని అధికారులు చెప్పటంతోపాటు ద్వారపూడి మండపేట, కేశవరం అనపర్తి రోడ్డులలో వాణిజ్యపన్నుల అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

ఆరోగ్యానికి క్రీడలు దోహదం

మండపేట జనవరి 6: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరులో భాగంగా శనివారం మండపేటలో నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలను టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు ప్రారంభించారు. ఏడిద రోడ్డులో వున్న ఎస్‌వీఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఆరోగ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గంగాధర్, మండల విద్యాధికారి నాయుడు రామచంద్రరావు, హైస్కూల్ హెచ్ఎం షాలెమ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆటల పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్‌బాబు

17 నుంచి విజయదుర్గా పీఠాధిపతి గాడ్ జన్మదిన వేడుకలు



గాడ్ జన్మదిన వేడుకల కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

రాయవరం, జనవరి 6: వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి గాడ్ జన్మదిన వేడుకలు జనవరి 17, 18, 19 తేదీల్లో నిర్వహించనున్నట్లు పీఠం అడ్మినిస్ట్రేటర్ వీవీ బాపిరాజు, పీఠర్వో బాబి శనివారం విలేకరులకు తెలిపారు. గాడ్ సమక్షంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 17న ఉదయం 8.29 గంటలకు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. ఉదయం నెల్లూరు జిల్లా గూడూరుకు చెందిన కోట సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో విజయదుర్గా అమ్మవారికి నక్షత్ర, నవగ్రహ పూర్వక నవావరణ అర్చన, సాయంత్రం 6 గంటలకు సింహాచలం వేదపండితులతో వరహాలక్ష్మి నరసింహస్వామి కల్యాణం జరుగుతుందన్నారు. ఈనెల 18న తిరుమల తిరుపతి వేదపండితులతో వేంకటేశ్వరస్వామి కల్యాణం, సాయంత్రం ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహిస్తామన్నారు.

పలువురు ప్రముఖుల రాక: 19న గాడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉదయం 5 గంటలకు మంగళ హారతులు, పాదపూజ జరుగుతుందన్నారు. అనంతరం జన్మదిన వేడుకలు ప్రారంభమౌతాయన్నారు. ఈ వేడుకల్లో ఏపీ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎల్‌వీ సుబ్రహ్మణ్యం, పలువురు సాహితీవేత్తలు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో పీఠం ప్రతినిధులు గాదే భాస్కరనారాయణ, సత్యవెంకటకామేశ్వరి పాల్గొన్నారు.

సెల్‌టవర్ అపాలంటూ వినతి

మండపేట జనవరి 6: పట్టణంలోని రెండో వార్డులో వున్న అపార్ట్‌మెంట్‌పై నిర్మించే సెల్‌టవర్ పనులు నిలుపుదల చేయించాలని వార్డుకు చెందిన పలువురు శనివారం మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, కమిషనర్ వీవీ కన్యాకుమారిలను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో బొబ్బా బుచ్చిరామకృష్ణ, తణుకు సత్యనారాయణ, జి.ప్రవీణ్, జి.సత్యనారాయణ, భాగ్యలక్ష్మి, నగేష్, మల్లికార్జున తదితరులు వున్నారు.



సెల్‌టవర్ నిలిపివేయాలంటూ చైర్మన్, కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

'సీఎం వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి'

తాళ్లరేవు, జనవరి 6: విశాఖపట్నంలో మత్స్యకారుల్ని ఎస్టీ జాబితాల్లో చేర్చాలని మున్సిపల్ కార్పొరేషన్ వద్ద నిరాహారదీక్ష చేస్తున్న మత్స్యకారులపై సీఎం చేసిన వ్యాఖ్యల్ని తాళ్లరేవు మండల మత్స్యకారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈసందర్భంగా మత్స్యకార నాయకుడు బర్రే లక్ష్మీనరసింహరాజు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం వచ్చారని మంత్రి గంటా శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్యే గణేష్‌కుమార్ ఆధ్వర్యంలో మత్స్యకారులు సీఎంకి వినతిపత్రం ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు తాటతీస్తానని ఖబడ్దార్ అని కేకలువేస్తూ స్థానిక మత్స్యకార ఎమ్మెల్యే గణేష్‌కుమార్‌ని అవమానిస్తూ మాట్లాడటం అన్యాయమన్నారు. సీఎం చంద్రబాబు మత్స్యకారులకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తం

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి

ఐ.పోలవరం, జనవరి 6: మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ప్రజల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో టీడీపీకి తగిన గుణపాఠం చెబుతామని టి.కొత్తపల్లి అగ్నికుల క్షత్రియసేవాసంఘం హెచ్చరించింది. టికొత్తపల్లి పంచాయతీ పరిధి సీతమ్మచెరువు వద్ద మండల అగ్నికుల క్షత్రియ సేవాసంఘం అధ్యక్షుడు వాడ్రేవు మల్లేష్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. మత్స్యకారులను ఎస్టీలో చేరుస్తామని ఎన్నికల సమయంలో చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండు చేశారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అర్హులైన మత్స్యకార కుటుంబాలకు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మత్స్యకారులపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను సమావేశం తీవ్రంగా ఖండించింది. సమావేశంలో వాడ్రేవు ప్రసాద్, పి.ప్రసాద్, వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు

ముమ్మిడివరం, జనవరి 6: రామగణపతి ఫ్రెండ్స్‌సర్కిల్ ఆధ్వర్యంలో ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని దొమ్మేటివారిపాలెంలో శనివారం క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంటును దొమ్మేటి అప్పారావు, బొంతు సత్యశ్రీనివాస్, కడలి వెంకటేశ్వరరావు, నాట్ర వీర్రాజు, జనిపల్లి బాలశ్రీనివాస్‌లు ప్రారంభించారు. ముమ్మిడివరం బొండాయికోడు-ముక్తేశ్వరం జట్ల మధ్య పోటీ జరిగింది. మొత్తం 16జట్లు ఈ పోటీల్లో పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు రూ.10వేలు నగదు, ట్రోఫీని అందజేస్తామన్నారు.జక్కంశెట్టి బాలకృష్ణ, దొమ్మేటి ప్రసాద్, కడలి రమేష్, కేశనకుర్తి బాబి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుకల పంపిణీ

ఐ.పోలవరం, జనవరి 6: ఐ.పోలవరంలో చంద్రన్న కానుకలను టీడీపీ నాయకులు శనివారం పంపిణీ చేశారు. పంచాయతీ పరిధి రేషన్‌షాపు నెం.2 లబ్ధిదారులకుసర్పంచ్ రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, మురమళ్ల డీసీ సాగి రాజు సూరిబాబు, వైస్ఎంపీపీ నల్లా మోహనరావు, కాకర్లపూడి నానాజీరాజు లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు.

విశ్వాస్ ఒకేషనల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ముమ్మిడివరం, జనవరి 6: ముమ్మిడివరం విశ్వాస్ ఒకేషనల్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి కళాశాల ప్రాంగణంలో సందడి చేశారు. రంగురంగుల రంగవల్లులతో కళాశాల ఆవరణ అలంకరించారు. భోగిమంటలు వేసి సంక్రాంతి పాటలు పాడారు. సంక్రాంతి సంబరాలు ప్రిన్సిపాల్ నక్కా సత్యనారాయణ, డైరెక్టర్ ఎ.బుజ్జిదొర ప్రారంభించారు. పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

• సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఎంసీఏ
శ్రీకృష్ణ	హలో
తాళ్లరేవు:	
దేవి మహల్	ఆక్సిజన్

ప్రజలవద్దకే పాలన అందించేందుకు జన్మభూమి: ఎమ్మెల్యే

ముమ్మిడివరం, జనవరి 6: ప్రజల వద్దకే పాలన అందించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, గ్రామసభల ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. ముమ్మిడివరం మండలం చినకొత్తలంక, మర్రపాలెం గ్రామాల్లో సర్పంచ్‌లు పంతగడ సత్యనారాయణ, కుంచే సుబ్రహ్మణ్యంల అధ్యక్షతన శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా అర్హులకు రేషన్‌కార్డులు, పెన్షన్లు, కార్పొరేషన్ రుణాలు, రైతురథం పథకంలో ట్రాక్టర్లు, చంద్రన్నబీమా, చంద్రన్నకానుకలను అందజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, ఎంపీపీ పితాని సత్యనారాయణ, నాయకులు గుత్తుల సాయి, అర్ధాని శ్రీనివాసరావు, దాసరి సాయిబాబు, నడిమింటి సూర్యప్రభాకరం, తాడి నరసింహారావు, చిక్కాల బాబులు, చిక్కాల అంజిబాబు, గుత్తుల లీలావతి, పొత్తూరి విజయభాస్కరవర్మ, బొంతు నాగరాజు, యాళ్ల ఉదయ్, సంసాని సత్యనారాయణ, దాట్ల బాబు, సుంకర ఏసుబాబు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, సత్తి సూరరాజు, మహదశ గాంధీ, డీఎల్‌పీవో యజ్ఞనారాయణ, తహసీల్దార్ ఎం.వీర్రాజు, ఎంపీడీవో డి.రాంబాబు, ట్రాన్స్‌కో ఏడీఈ మోకా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ముమ్మిడివరం, జనవరి 6: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముమ్మిడివరం మండలం సీహెచ్‌గున్నేపల్లి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, జేసీ-2 జె.రాధాకృష్ణమూర్తి శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. చంద్రబాబునాయుడు కాకినాడ పర్యటన అనంతరం ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలోని ఓఎన్‌జీసీ సైటుకు మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారన్నారు. అక్కడినుంచి నేరుగా సభా ప్రాంగణానికి వెళ్తారని, సభా ప్రాంగణానికి వెళ్లే దారిలో డీఆర్‌డీఏకు సంబంధించిన స్టాల్స్, గ్రామీణ వంటకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సీమంతాలు, సంక్రాంతి ముగ్గులు, మహిళల త్రోబాల్ ఆటలు ఏర్పాటు చేసేలా అదనపు జేసీ సూచనలిచ్చారు. వీటిని ముఖ్యమంత్రి తిలకించి అక్కడనుంచి సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుంటారన్నారు.

టీడీపీ పాలనలోనే గ్రామాభివృద్ధి: ఎంపీపీ అనంతలక్ష్మి

తాళ్లరేవు, జనవరి 6: టీడీపీ పాలనలోనే గ్రామణప్రాంతాలు అభివృద్ధిని సాధించాయని ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి అన్నారు. శనివారం పి.మల్లవరం, పోలేకుర్రు గ్రామసర్పంచ్‌లు కుడిపూడి శివన్నారాయణ, మొండి హరిచిన్నారావు అధ్యక్షతన జన్మభూమి-మావూరు 5వ విడత గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ అనంతలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ మ్యాచింగ్ నిధులతో గ్రామాల్లో మట్టిరోడ్లు లేకుండా సిమెంటురోడ్లు నిర్మించుకున్నామన్నారు. జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, ఎంపీడీవో సీహెచ్. చినబాబు, తహసీల్దార్ ఎల్. జోసఫ్, జిల్లావిజిలెన్స్/మోనటరింగ్ కమిటీ సభ్యుడు ధూళిపూడి వెంకటరమణ, మండలస్థాయి జన్మభూమికమిటీ సభ్యుడు టేకుమూడి లక్ష్మణరావు, ఆసుపత్రి కమిటీ సభ్యుడు పెమ్మేత్స లక్ష్మీనారాయణరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు దున్నా సత్యనారాయణ, కార్యదర్శి వాడ్రేవు వీరబాబు, నీటిసంఘాల అధ్యక్షులు అల్లూరి రామకృష్ణంరాజు, వుంగరాల కృష్ణ, పెసింగి ఈశ్వరరావు, కాలాడి జయన్నారాయణ, ఏఎంసీడైరెక్టర్ జక్కల ప్రసాద్‌బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సామాన్యుల సంక్షేమానికే 'జన్మభూమి-మాఊరు'


నడవపల్లి జన్మభూమిలో చంద్రన్న కానుకల పంపిణీ

కాట్రేనికోన, జనవరి 6: రాష్ట్రంలో సామాన్యుల సంక్షేమానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చారిత్రాత్మకంగా రూపొందించి ప్రజలవద్దకే ప్రభుత్వ పాలన చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు అన్నారు. శనివారం నడవపల్లిలో స్థానిక సర్పంచ్ కర్రి లక్ష్మి అధ్యక్షతన జరిగిన జన్మభూమి-మాఊరు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అద్వాన్నంగా తయారైన కాట్రేనికోన-నడవపల్లి రహదారి ఆధునీకరణకు ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చొరవతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఎంపీపీ ఆకాశం సత్యనారాయణమూర్తి(బాబు), నీటిసంఘం అధ్యక్షుడు విత్తనాల బుజ్జి, పాకలపాటి రవీన్, ఇసుకపట్ల రాంబాబు, పాకలపాటి రాంబాబురాజు, కర్రి రామకృష్ణ, బందారు ఏసు, తహసీల్దార్ ఎన్.రమేష్, స్పెషలాఫీసర్లు జీపీపీ ప్రసన్న, కోటేశ్వరరావు, ఈవోపీఆర్డీ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు, ఎంఈవో చిక్కం ప్రసాద్ తోపాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

టీడీపీతోనే ప్రజాసంక్షేమం: ఎంపీపీ పద్మ


జన్మభూమి గ్రామసభలో చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

ఐ.పోలవరం, జనవరి 6: ప్రజాసంక్షేమం టీడీపీ పాలనలోనే సాధ్యమని ఎంపీపీ ఇందుకూరి పద్మ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా జి.వేమవరం, జి.మూలపొలం గ్రామాల్లో ఆయా గ్రామసర్పంచ్‌లు చోడిశెట్టి నాగదేవి, పెమ్మాడి తులసీ మహేశ్వరి అధ్యక్షతన శనివారం గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ఎంపీడీవో కేసీహెచ్ అప్పారావు ప్రజలకు వివరించారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ పేరాబత్తుల రాజశేఖర్ సూచించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎంఎ షంషి, తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, రాయపురెడ్డి నీలకంఠేశ్వరావు, చోడిశెట్టి బ్రహ్మానందం, సాధనాల బాబూరావు, బొంతు శ్రీరాములు, ఈవోపీఆర్డీ కె.హరికృష్ణ సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పి.రాధాకృష్ణ, జి.సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చొరవతో దీక్షలు తాత్కాలిక నిలుపుదల

కాట్రేనికోన, జనవరి 6: చెయ్యేరు జెల్లగుంటలో అక్రమంగా తవ్విన చెరువులను నిలుపుదల చేయాలని గత మూడ్రోజులుగా స్థానిక ప్రజలు చేస్తున్న నిరాహారదీక్ష శనివారం ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు చొరవతో తాత్కాలికంగా ముగించారు. శనివారం రాత్రి ఎమ్మెల్యే బుచ్చిబాబు నిరాహారదీక్షా శిబిరాన్ని సందర్శించి ఆందోళనకారులతో మాట్లాడారు. జన్మభూమి, సంక్రాంతి పండుగల తర్వాత జిల్లా కలెక్టర్ సమక్షంలో ఆక్వారైతులను, ఆందోళనకారులను ఒకే వేదికపై కూర్చోబెట్టి సమస్య పరిష్కరిస్తామని హామీనివ్వడంతో నిరాహారదీక్షను తాత్కాలికంగా ముగించారు. మధ్యాహ్నం 3గంటలకు చెయ్యేరులో అమలాపురం-పల్లంకుర్రు ఆర్అండ్‌బీ రహదారిపై ఆందోళనకారులు అరగంటసేపు రాస్తారోకో చేశారు.

పేదరికాన్ని నిర్మూలించేందుకే ప్రభుత్వం కృషి: మున్సిపల్ చైర్ పర్సన్

ముమ్మిడివరం, జనవరి 6: రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ చెల్లి శాంతకుమారి అన్నారు. నగర పంచాయతీ పరిధిలో 8, 10 వార్డుల్లో కమిషనర్ పి.రవివర్మ అధ్యక్షతన శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను వివరించి వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకల కిట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆటలపోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ దివి మహాలక్ష్మి, పితాని పద్మావతి, చెరుకూరి శ్రీనివాస్, లోకినీడి వెంకటేశ్వరరావు, ములపర్తి బాలకృష్ణ, శీలం కృష్ణమూర్తి, వేటుకూరి బోసురాజు, చెల్లి అశోక్, దొమ్మేటి రమణకుమార్, విళ్ల వీరాస్వామినాయుడు పాల్గొన్నారు.


జన్మభూమి గ్రామసభలో చైర్‌పర్సన్ మాట్లాడుతున్న దృశ్యం

పెద్దాపురం

నియోజకవర్గం

నిత్యావసర సరుకుల పంపిణీ

పెద్దాపురం రూరల్, జనవరి 6: స్థానిక ఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో సంఘ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. బియ్యం, పప్పులు అందజేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా వీటిని పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో తమ్మన కృష్ణప్రసాద్, బొండాడ పెరుమాళ్లు, కొత్త వీరన్న, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమాచారం



గుండెపోటుతో 'ఉపాధి' కూలీ మృతి

పెద్దాపురం రూరల్, జనవరి 6: గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి చెందిన సంఘటన శనివారం మండలంలోని ఉలిమేశ్వరంలో జరిగినట్టు ఏపీవో రాయి ప్రభాకరరావు తెలిపారు. అదే గ్రామానికి చెందిన కంచుమర్తి వీర్రాజు (60) ఉపాధి పనులు చేస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో సహచర కూలీలు ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేస్తుండగానే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారు, కుమార్తెలు ఉన్నారు.



మోటారు వాహనాల ధ్వంసం

పెద్దాపురం రూరల్, జనవరి 6: స్థానిక దర్గా సెంటర్ సమీపంలో గడ్డి ట్రాక్టర్ అదుపు తప్పి ఆటోను ఢీకొట్టడంతో శనివారం పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. అధిక గడ్డి లోడుతో పెట్రోల్ బంకు సెంటర్ వైపు వెళుతున్న గడ్డి ట్రాక్టర్ అదుపు తప్పి రహదారి పక్క ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టింది. ఆటో బోల్తా కొట్టి సమీపంలో ఉన్న వాహనాలపై పడింది. సుమారు 10 మోటారు సైకిళ్లు ధ్వం సమయ్యాయి. దీంతో ట్రాఫిక్ కాసేపు స్తంభించింది. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగారు. ఈప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు.

• సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి-1	ఒక్క క్షణం
జయలక్ష్మి-2	2 కంట్రీస్
సత్యకృష్ణ	ఆక్సిజన్
విఘ్నేశ్వర	ఎంసీఏ

పెద్దాపురం:

లలిత	స్పైడర్
శ్రీలలిత	కథలో రాజకుమారి
శోభ	స్పైడర్
వీరభద్ర	జై లవకుశ

'జన్మభూమి'తో సంక్షేమ పథకాల అమలు: చైర్‌పర్సన్





సామర్లకోట, పెద్దాపురంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ , చైర్మన్

సామర్లకోట జనవరి 6: జన్మభూమి మా ఊరు గ్రామ సభలతో పట్టణంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ మన్యం పద్మావతి అన్నారు. సామర్లకోటలో శనివారం మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వరరావు, మేనేజర్ కె.డబ్ల్యు జయకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం ఒక పక్క అభివృద్ధి పనులు, మరో పక్క సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. ముందుగా జన్మభూమి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. సంక్రాంతి చంద్రన్న కానుకలు చైర్‌పర్సన్ మన్యం పద్మావతి, వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్ పంపిణీ చేశారు. 10,11,16,17,18 వార్డులలో జరిగిన గ్రామ సభల్లో కౌన్సిలర్లు ఆవాల లక్ష్మీనారాయణ, కాళ్ళ లక్ష్మీనారాయణ, నాగం రవి, పెండ్యాల వెంకట నాగలక్ష్మీ, రెడ్నం సునీత, ఆసుపత్రి అభివృద్ధి కమిటి చైర్మన్ అడబాల కుమారస్వామి, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమర్థవంతంగా సంక్షేమ పథకాల అమలు

• మున్సిపల్ చైర్మన్ రాజసూరిబాబురాజు

పెద్దాపురం రూరల్ జనవరి 6: ప్రజా సంక్షేమ పథకాల అమ లు టీడీపీకే సాధ్యమని మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబు రాజు అన్నారు. స్థానిక 17, 18, 23, 24 వార్డుల్లో నిర్వహించిన జన్మభూమి మా ఊరులో శనివారం ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రజా సం క్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, కమిషనర్ బీఆర్ శేషాద్రి, కౌన్సిలర్లు తాళాబత్తుల ఉద య భాస్కర కామేశ్వరి, కూనిరెడ్డి అరుణ, ఉల్లి మంగ, పేరిశెట్టి మృ త్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

పెద్దాపురం రూరల్, జనవరి 6: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ గుడాల రమేష్ అన్నారు. మండలంలోని వడ్లమూరు గోరింట గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు చెప్పారు. అర్హులైన ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, రేషన్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకుడు పచ్చిపాల సత్తిబాబు, సర్పంచ్‌లు పాలచర్ల రమాదేవి, ఉమామహేశ్వరరావు (బుజ్జి), తహసీల్దార్ గోగుల వరహాలయ్య, ఎంపీడీవో పల్లాబత్తుల వసంతమాధవి, ఈవోపీఆర్డీ కరక హిమమహేశ్వరి, పచ్చిపాల ప్రసాదరావు, వంగలపూడి త్రిమూర్తులు, చల్లా జయంతి వరలక్ష్మీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



గోరింటలో..



పోటీల్లో గెలిచిన విద్యార్థులు

ఉత్సాహంగా సంక్రాంతి ఆటల పోటీలు

పెద్దాపురం రూరల్, జనవరి 6: స్థానిక మహారాణి కళాశాల ఆవరణలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ఆటల శనివారం ఉత్సాహంగా సాగాయి. సుమారు 10 పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, క్రికెట్ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రొంగల ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ పీటర్ ఆశాలత ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ వీరయ్య చౌదరి హాజరయ్యారు. సంప్రదాయ క్రీడల పట్ల యువత మక్కువ పెంచుకోవాలని, క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.



మాట్లాడుతున్న వీరలక్ష్మి

మహిళా సాధికారతకు విద్య అవసరం

• ప్రముఖ సాహితీవేత్త వాడ్రేవు వీరలక్ష్మి

పెద్దాపురం రూరల్, జనవరి 6: మహిళా సాధికారతకు విద్య ఎంతో అవసరమని ప్రముఖ సాహితీవేత్త వాడ్రేవు వీరలక్ష్మి అన్నారు. మహాత్మాగాంధీ మున్సిపల్ పాఠశాలలో యూటీఎఫ్ మహిళా విభాగం అధ్యక్షురాలు మిరియాల జయశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి సభలో శనివారం ఆమె మాట్లాడారు. మహిళలు సాధికారత సాధించాలంటే విద్య ఎంతో అవసరమని, స్త్రీ విద్య కోసం ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరమన్నారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. స్త్రీ సాధికారత సాధించాలంటే విద్య అవసరాన్ని సావిత్రీబాయి పూలే గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం సాహితీవేత్త వీరలక్ష్మిని మహిళా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో జీవీఆర్ దుర్గా ప్రసాద్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, అపర్ణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు అధిక ప్రోత్సాహం

• రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్

పెద్దాపురం రూరల్/సామర్లకోట, జనవరి 6: రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అధిక ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్టు పంచాయతీరాజ్, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ అన్నారు. స్థానిక ఏడీబీ రహదారిలో సుమారు రూ.500 కోట్లతో నిర్మించిన అపర్ణ టైల్స్ ఫ్యాక్టరీని శనివారం ఆయన ప్రారంభించారు. పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ రాజాసూరిబాబురాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత పరిశ్రమలు, ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఉండిపోయాయని, కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రాన్ని ముందకు తీసుకువెళ్లే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడ్డారన్నారు. పరిశ్రమల స్థాపనకు విద్యుత్ అవసరమని నిరంతరం సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణకు ధీటుగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళుతున్నట్టు లోకేష్ వెల్లండించారు. రాష్ట్రంలో ఎనిమిది శాతం ఉన్న తయారీరంగాన్ని 32 శాతానికి తీసుకువెళ్లడమే ప్రభుత్వం ప్రస్తుత నిర్ణయంగా చెప్పారు. అద్భుతమైన వనరులున్న ఈప్రాంతంలో ఇటువంటి పరిశ్రమను నెలకొల్పడం అభినందనీయమన్నారు. అపర్ణ టైల్స్ ఫ్యాక్టరీ చైర్మన్ ఎస్ఎస్ రెడ్డిని అభినందించారు. హోంమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహాన్ని అందించడంతోపాటు ఉపాధిని కల్పిస్తామని చెప్పారు. కాకినాడ ఎంపీ తోట నరసింహం మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రపంచదేశాలు తిరుగుతూ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా, అపర్ణ టైల్స్ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్ రెడ్డి, డైరెక్టర్ అపర్ణ రెడ్డి, శాసనమండలి ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్సీ చిక్కాల రామచంద్రరావు, జడ్పీ చైర్మన్ జ్యో తుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, తోట త్రిమూర్తులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి పాల్గొన్నారు.

126 లీటర్ల సారా స్వాధీనం

పెద్దాపురం రూరల్, జనవరి 6: పెద్దాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం నిర్వహించిన దాడుల్లో 126 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ పాల నాగభూషణం తెలిపారు. జె.తిమ్మాపురం, పెద్దాపురం ప్రాంతాల్లో దాడులు చేసి నలుగు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్టు చెప్పారు. దాడుల్లో ఇనస్పెక్టర్లు గురవయ్య, కృష్ణ ప్రసాద్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు యథావిధిగా పాఠశాలలు

సామర్లకోట, జనవరి 6: జన్మభూమి మా ఊరు గ్రామసభలు పురస్కరించుకొని ఆదివారం సామర్లకోట మండలం, పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు తెరచి ఉంచాలని ఎంఈవో కె.వి.రమణమ్మ ఆదేశించారు. రాష్ట్ర విద్యా అడిషినల్ డైరెక్టర్ కార్యాలయం నుంచి శనివారం సాయంత్రం ఈ మేరకు ఉత్తర్వులు అందాయన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా పాఠశాలల్లో కొనసాగించాలని ఆమె సూచించారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి దోహదం

జడ్పీటీసీ గుమ్మళ్ల విజయలక్ష్మి



సామర్లకోట, జనవరి 6: గ్రామీణ ప్రాంతాలలో సామాజిక, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసి గుమ్మళ్ల విజయలక్ష్మి రామకృష్ణ అన్నారు. సామర్లకోట మం డలం, గొంచాల, ఉండూరు గ్రామసభలలో శనివారం జడ్పీటీసీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తహసీల్దార్ ఎల్.శివకుమార్, ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, ఈవోపీఆర్డీ జగ్గారావు, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.జె.ఎస్.ప్రసాద్ ఆధ్వర్యంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. రూరల్ ఐసీడీఎస్ సీడీపీవో టిడిఆర్.పద్మావతి ఆధ్వ ర్యంలో 15 మంది గర్భిణులకు సామూహిక శ్రీమంతాలు 10 మంది చిన్నారులకు సామూహిక అన్నప్రాసనలు జడ్పీటీసీ నిర్వహించారు. గొంచాల అభివృద్ధిపై టీడీపీ గ్రామాధ్యక్షుడు ము మ్మిడి శ్రీనివాసరావు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అమజాల రాణి, సత్యనారాయణ, చీకట్ల వెంకటేశ్, ముమ్మిడి రాణి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన వేషధారణలు



శంఖవరం, జనవరి6: జన్మభూమి-మాఊరులో నిర్వహిస్తున్న పల్లె సిరులు కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కత్తిపూడి హైస్కూల్ విద్యార్థులు పలు వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యు.రామకృష్ణకుమారి, సునీత, జ్యోతి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, లోవరాజు, సుబ్బారావు, గిరి, విజయలక్ష్మి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.156కోట్లతో ప్రత్తిపాడు నియోజక అభివృద్ధి



ప్రత్తిపాడులో ప్రసంగిస్తున్న మంత్రి లోకేష్

ప్రత్తిపాడు ,జనవరి6: ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గాన్ని రూ.156 కోట్లతో అభివృద్ధి పరిచామని పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రత్తిపాడులో శనివారం సాయంత్రం జరిగిన జన్మభూమి-మాఊరు సమావేశానికి స్థానిక సర్పంచ్ యాళ్ల విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గం అభి వృద్ధికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్నామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు రహదారులు, మంచి నీటికి సంబంధించి రూ.90కోట్ల ప్రతిపాదనలు అందజేశారని, ఒకసారి సమీక్షించి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా,

పంచాయతీరాజ్ శాఖమంత్రి లోకేష్

పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు, ఎంపీ తోట నరసింహం, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, వరుపుల సుబ్బారావు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజాతో కలిసి డ్వాక్రా మహిళలకు రుణాలు పంపిణీ చేశారు. అలాగే రైతులకు రైతు రథం పథకంలో భాగంగా ట్రాక్టర్లు అందజేశారు. రానున్న మూడు నెలల్లో వాటర్‌గ్రిడ్ పథకాన్ని ప్రారంభించి ప్రతీ ఇంటికి వ్యక్తిగత కుళాయిలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, ఎంపీపీ బత్తుల లోవకుమారి, టీడీపీ నాయకులు గొంతిన సురేష్, పర్వత రాజబాబు, పర్వత సురేష్, తోట నగేష్, పోతుల విశ్వం, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు జ్యోతుల పెదబాబు, చెన్నాడ సత్తిబాబు, ఎంపీపీలు ఇటంశెట్టి భాస్కరబాబు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ సభ విజయవంతం

మంత్రి నారా లోకేష్ శనివారం పాల్గొన్న ప్రత్తిపాడు జన్మభూమి-మాఊరు సభ సూపర్ సక్సెస్ అయింది. సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. 20 వేలమంది అంచనాతో సభాస్థలిని సిద్ధం చేశారు. అయితే మధ్యాహ్నం రెండు గంటలకే సభా ప్రాంగణం మహిళలు, డ్వాక్రామహిళలు, పార్టీ కార్యకర్తలు,ప్రజలతో నిండిపోయింది. ప్రత్తిపాడులో మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు,డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా ఘన స్వాగతం పలికారు. సమా వేశంలో అరగంటకు పైగా మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎంపీ తోట నరసింహం, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రసంగించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రహ్మణ్యం, చిక్కాల రామచంద్రరావు, జడ్పీచైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, టీడీపీ నాయకులు కొత్తపల్లి సుబ్బారాయుడు తది తరులు పాల్గొన్నారు.



డ్వాక్రా సంఘులకు రుణాలు మంజూరు చేస్తున్న ధృశ్యం

సమాచారం



ప్రభుత్వ వైఫల్యాలను చాటి చెప్పాలి: వైసీపీ

ఏలేశ్వరం,జనవరి6: జన్మభూమి గ్రామ సభల పేరుతో ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా అధికార, ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడుతుందని వైసీపీ కో-ఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ విమర్శించారు. శనివారం ఏలేశ్వరంలో నిర్వహించిన వైసీపీ శ్రేణుల సమావేశంలో పర్వత ప్రసంగించారు. జన్మభూమిలో ప్రభుత్వ పథకాల పంపిణీ పేరుతో పేదలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అలమండ చలమయ్య, వైస్ ఎంపీపీ కొప్పల బాజ్జి, పార్టీ మండల కమిటీ కన్వీనర్ కాశపు నూకాపతిరావు, శిడగం వెంకటేశ్వరరావు, కౌన్సిలర్ సామంతుల సూర్య కుమార్, వాగు బలరాం, కర్రోతు గాంధీ, యిజ్జనగిరి శివప్రసాద్,పైల శ్రీధర్ పాల్గొన్నారు.

అన్నదానం

ఏలేశ్వరం,జనవరి6: సామంతుల చంద్రశేఖరరావు జయంతి సందర్భంగా శనివారం ఆయన కుటుంబసభ్యులు దిబ్బలపాలెం కాలనీ లోనిఎయిమ్ ఫర్ సేవా బాలుర ఛాత్రాలయంలో అనాథ, పేదవిద్యార్థులకు అన్నదానం చేశారు. కౌన్సిలర్ మూది నారాయణస్వామి, భువనేశ్వరి,సుశీలాదేవి,స్వప్న, కోరాడ కృష్ణ, సామంతుల సత్యనారాయణ, సాయిపర్ణిక, సీతా రామ్,శైలజా, చరణ్ పాల్గొన్నారు.



● ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శంఖవరం మండలం

ఎంపీడీవో	8333003334
తహసీల్దారు	9849903906
వైద్యురాలు	9849517636
ఎస్‌ఐ అన్నవరం	9440796571
ఎంఈవో	9000896987
వ్యవసాయాధికారి	8886613615
ఏఈ గృహనిర్మాణశాఖ	7093930467
ఏపీవో ఉపాధిహామీ	9100973299
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ	9100121123

● సినిమా గైడ్

ఏలేశ్వరం:

వెంకటసూర్య	ఎంసీఏ
జయశ్రీ	హలో

కత్తిపూడి:

సత్యనారాయణ	ఒక్కక్షణం

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	ఒక్కక్షణం



సావిత్రిబాయి పూలేకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సావిత్రిబాయి పూలే సేవలు ఆచరణీయం

రౌతులపూడి,జనవరి6: సావిత్రిబాయి పూలే సేవలు ఆచరణ నీయమని విద్యా వికాస వేదిక కో-కన్వీనర్ కేవీ రమణ అన్నారు. మల్లవరం, ఎంపీపీ పాఠశాలలో పంపన రమాదేవి అధ్య క్షతన సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కేవీ రమణ మాట్లాడారు. సాంఘిక దురాచారాలను రూపుమాపడంలో మహిళలకు విద్య చాలా ముఖ్యమన్నారు. విద్యతోనే అన్ని విజ యాలు సాధించవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు వై. ఎల్లయ్య కొరుప్రోలు చిట్టిబాబు, జి. నూకరాజు, జీవై పద్మ, కె. శ్రీను, పి.నాగచాందిని పాల్గొన్నారు.

ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

శంఖవరం,జనవరి6: స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేయాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ నెల 10వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన రసీదును పాఠశాలలో అంద జేయాలన్నారు. అడ్మిషన్లకు ఏప్రియల్ 16న పరీక్ష జరుగుతుందన్నారు. వివరాలకు 991214 2611, 8008319578లో సంప్రదించాలన్నారు.

శంఖవరంలో నేడు 5కె రన్

శంఖవరం,జనవరి6: ఈనెల 7వతేదీన స్థానిక హైస్కూల్ నుంచి 5కె రన్ నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్డీ శ్రీనివాసు తెలిపారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా 5కె రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటలకు రన్ ప్రారంభమవుతుందని తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఎస్. అగ్రహారంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు

రౌతులపూడి,జనవరి6: ఎస్.అగ్రహారంలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2 క్యాంపు నిర్వహిస్తు న్నారు.ఎన్ఎస్ఎస్ పీవో ఎన్ఎల్ఎం మాణిక్యాంబ ఆధ్వర్యంలో ఆరు నుంచి 12 వరకూ గ్రామంలో క్యాంపు జరుగుతుంది. ఈ క్యాంపును శనివారం సాయంత్రం అన్నవరం దేవస్థానం ఈవో ఎం.జితేంద్ర ప్రారంభించి మాట్లాడారు. పారిశుధ్యంపై అవగాహనతో పాటు బహిరంగ మల విసర్జన వలన కలిగే అనార్థాలు వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.గిరి, సర్పంచ్ చిందాడ రాజారత్నం, ఎంపీటీసీ సభ్యుడు సర్నం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రాం బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అన్నవరం దేవస్థానం ఈవో జితేంద్ర



ప్రత్తిపాడులో జనసందోహం

ప్రత్తిపాడు జనవరి6: మంత్రి లోకేష్ పర్యటనను పురస్కరించుకుని శనివారం ప్రత్తిపాడుకోలాహలంగా మారింది. చినశం కర్లపూడి నాయకులు పిల్లా పద్మరాజు, పిల్లా చిన్న ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ధర్మవరంలో దాట్ల అప్పన్నబాబు ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. మంత్రి నారా లోకేష్‌కు డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా సమావేశం అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. సీఆర్పీల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర సీఆర్పీల అసోసియేషన్ మంత్రి లోకేష్‌కు విజ్ఞప్తి చేసింది. కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.సభ ప్రాంగ ణంలో శిశు సంక్షేమ శాఖ, పశుసంవర్ధక శాఖ, వెలుగు, పండ్ల తోటల పెంపకం శాఖలు ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేశారు. వీటిని మంత్రి లోకేష్ తిలకించారు. సభా ప్రాంగణంలో ఎన్టీఆర్ వైద్యసేవల ఆరోగ్య మిత్రలు త్రిమూర్తులు, గంగాధర్, రాంబాబు, చంటి తదితరులు పుష్పాలతో అలంకరించిన చిత్రం ఆకట్టుకుంది.

మంత్రి లోకేష్ సభకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు

ఏలేశ్వరం,జనవరి6: ప్రత్తిపాడులో శనివారం జరిగిన మంత్రి నారా లోకేష్ బహిరంగ సభకు మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు తరలి వెళ్లారు. ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి వేలాది మంది కార్యకర్తలు వాహనాలపై ర్యాలీలో పాల్గొన్నారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పైల సుభాష్ చంద్రబోస్ నాయకత్వంలో సుమారు 1000 మంది టీడీపీ నాయకులు, యువత ర్యాలీ నిర్వహించారు. యర్రవరం జాతీయ రహదారిపై మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. జడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెద బాబు, టీడీపీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి బుజ్జి, ఎస్‌జీవీ సుబ్బారాజు, పైల సత్యనారాయణ, సుంకర రాంబాబు, జువ్విన వీర్రాజు, బస్వాప్రసాద్, బీర అరవిందు కుమార్, బూర్లు సత్తిబాబు పాల్గొన్నారు.

తరలివెళ్లిన నాయకులు

రౌతులపూడి, జనవరి 6: ప్రత్తిపాడులో మంత్రి నారా లోకేష్ పాల్గొనే బహిరంగ సభకు మండలం నుంచి నాయకులు తరలివెళ్లారు. రౌతులపూడి నుంచి సర్పంచ్ పైల సాంబ శివరావు, ఎంపీపీ యిటంశెట్టి సూర్యభాస్కరరావు, ఎ.మల్లవరం పీఏసీఎస్ అధ్యక్షులు పల్లి సూరిబాబు,సర్పంచ్ నాకిరెడ్డి అప్పలనాయుడు, ములగపూడి టీడీపీ అధ్యక్షుడు అంకంరెడ్డి సతీష్‌కుమార్, తమరాల సత్యనారాయణ ఆధ్వర్యంలో గుమ్మరేగుల, ఎస్. పైడిపాల, శృంగవరం, రాపర్తి రామకృష్ణ, గొల్లు చిన దివాణం, యామన సురేష్‌బాబు ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

బైక్‌ల ర్యాలీ

శంఖవరం, జనవరి6: ప్రత్తిపాడు జరిగిన మంత్రి లోకేష్ సభకు మండలం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు. టీడీపీ నాయకులు వెన్నా ఈశ్వరుడు ఆధ్వర్యంలో భాబైక్‌లు, ఆటోలపై ప్రత్తిపాడు తరలివెళ్లారు. గౌతు నాగు ఆధ్వర్యంలో బైక్‌లపై ర్యాలీగా వెళ్లారు. శంఖవరం, నెల్లిపూడిలో పర్వత రాజబాబు, పర్వత సురేష్, బద్ది రామారావుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు



ఏలేశ్వరంలో మోటర్ సైకిళ్ల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పిఠాపురం

నియోజకవర్గం

మహాసంస్థానం కమిటీ సభ్యుల సస్పెన్షన్

పిఠాపురం, జనవరి 6: ప్రభుత్వ చర్యను వ్యతిరేకిస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న శ్రీపాదశ్రీవల్లభ మహాసంస్థానం, సేవాసంఘానికి రెడ్డెం శేషారావు(బాబులు), రావుల మాధవరావు, రెడ్డెం జనార్థన్‌లను తెలుగుదేశం పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు శనివారం జరిగిన పిఠాపురం నియోజకవర్గ టీడీపీ సమన్వయకమిటీ సమావేశంలో తీర్మానించినట్లు



సమావేశమైన టీడీపీ నాయకులు



గొల్లప్రోలులో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజాప్రతినిధులు



పిఠాపురం మండలం చిత్రాడలో ట్రాక్టర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వర్మ



యండపల్లిలో చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యేవర్మ

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

పిఠాపురం జన్మభూమి సభలో ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం, జనవరి 6: ప్రజలకు అవసరమయిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. పట్టణంలోని 7,8,14,16 వార్డుల్లో శుక్రవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వ హాయాంలో జరగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అధిక మొత్తంలో నిధులు వెచ్చించామన్నారు. మరిన్ని నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. త్వరలోనే అర్హులకు రేషన్‌కార్డులకు, పింఛన్లు, వివిధ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. పాఠశాల విద్యార్థులకు యూనిఫారాలు, స్కాలర్‌షిప్పుల మంజూరు ఉత్తర్వులు అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, వైస్‌ఛైర్మన్ పిల్లి చిన్నా, పాదగయ ఛైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, కమిషనర్ ఎం.రామ్మోహన్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గోర్స రైల్వేగేటు మూసివేత తగదు

పిఠాపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న గోర్స రైల్వేగేటు మూసివేయాలని నిర్ణయించడం తగదని మాజీ కౌన్సిలర్ ఏకా సత్యనారాయణ తెలిపారు. గేటును యథాతథంగా ఉంచి అండర్‌పాస్ రోడ్డుతో పాటు ఉప్పాడ రైల్వేగేటుకు కనెక్టింగ్ రోడ్డు నిర్మించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే వర్మకు ఆయన వినతిపత్రం అందజేశారు. దీనివల్ల రైళ్లు ఆగిన సమయాల్లో ప్రజలు ప్రత్యేక మార్గాల ద్వారా వెళ్లే అవకాశం ఉంటుందని వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సదరు విషయంపై రైల్వే అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పిఠాపురం రూరల్, జనవరి 6:

పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. మండలం చిత్రాడ గ్రామంలో శుక్రవారం జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతీ కుటుంబానికి సంక్షేమఫలాలు అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో చంద్రన్నబాట ద్వారా సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. ఎల్ఈడీ వీధిదీపాలు ఏర్పాటుతో పాటు పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. అనంతరం రైతురథం కార్యక్రమం ద్వారా ట్రాక్టర్లు పంపిణీ చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ఎంపీపీ ముంజవరపు విజయలత, జడ్పీటీసీ సభ్యుడు బర్ల అప్పారావు, ఆత్మ ఛైర్మన్ ఎలుబండి రాజారావు, చిత్రాడ సర్పంచ్ సింగంపల్లి బాబూరావు, ప్రత్యేకాధికారి జీవీ పద్మశ్రీ, ఎంపీడీవో కేఎస్ఎస్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

గొల్లప్రోలు, జనవరి 6: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి దోహదం చేస్తోందని పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. పట్టణంలోని మార్కండేయపురం, కరణంగారితోట ప్రాంతాల్లో శనివారం జరిగిన 9, 10, 11, 12 వార్డుల జన్మభూమి సభల్లో వారు మాట్లాడుతూ ప్రజలు ఏ సమస్యతోనూ ఇబ్బంది పడకూడదన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూస్తున్నామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. రేషన్‌కార్డుదారులకు సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు ఉత్తర్వులు అందజేశారు. సామూహిక సీమంతం నిర్వహించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గొల్లప్రోలు నగర పంచాయతీ ఛైర్మన్ శీరం మాణిక్యం, వైస్ ఛైర్మన్ పడాల రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాదేపల్లి వినీల్ వర్మ, నీటి సంఘం అధ్యక్షుడు కడారి బాబ్జీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు, అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

గొల్లప్రోలు రూరల్, జనవరి 6: అర్హులందరికీ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని గొల్లప్రోలు ఎంపీపీ బవిరిశెట్టి సత్యఅనంతలక్ష్మీరాంబాబు, జడ్పీటీసీ సభ్యుడు మడికి ప్రసాద్ తెలిపారు. గొల్లప్రోలు మండలం చెందుర్తిలో శనివారం జన్మభూమి-మా ఊరు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంకా పథకాలు అందని వారుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. త్వరలోనే అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలందరికీ పని కల్పిస్తున్నామని చెప్పారు. చంద్రన్నబాట ద్వారా గ్రామంలోని రహదారులను దశలవారీగా సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. అనంతరం ఉపాధి కూలీలకు గునపాలు, జాబ్‌కార్డులు, రేషన్‌కార్డుదారులకు సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెందుర్తి సర్పంచ్ సాగిరాజు ఉదయకుమారి, ఏఎంసీ డైరెక్టర్ పినకా వెంకట్రావు, ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎంపీడీవో విజయథామస్, తహసీల్దార్ వై.జయ, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ, ఏపీవో వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పిఠాపురంలో విద్యార్థులకు యూనిఫారం అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ

రూ 21కోట్ల వ్యయంతో యండపల్లి అభివృద్ధి

కొత్తపల్లి, జనవరి6: యండపల్లి గ్రామంలో రూ 21.61కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ను చేపట్టినట్టు ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. యండపల్లి, అమీనబాద్ గ్రామాల్లో శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గతంలో ఏప్రభుత్వం చేయలేని అభివృద్ధి పనులను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేపట్టామని తెలిపారు. ఎన్టీ ఆర్‌గృహనిర్మాణ పథకంలో రూ.1.50లక్ష నిధులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులను మంజూరుచేసినట్టు ఆయన తెలిపారు.

పేదలకు న్యాయం చేయడండి...

ప్రభుత్వం పారదర్శకతతో పలుఅభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని కిందస్థాయికి వచ్చేసరికి పేదలకు అన్యాయం జరుగుతుందని అమీనబాద్‌కు చెందిన కృఫారావు మత్స్యకార యువకుడు ఎమ్మెల్యే వర్మకు తెలిపాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. ఆయా గ్రామసభల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను అందచేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు దొంగల సత్యవతి, స్వామిరెడ్డిఅప్పలరాజు, బండి రాజేశ్వరి, కొత్తపల్లి వైస్‌ఎంపీపీ అనిశెట్టి సత్యానందరెడ్డి, జడ్పీటీసీ బత్తుల చైతన్యరాజేష్‌కుమార్, ప్రత్యేకాధికారి యస్ రామమోహనరావు, ఎంపీటీసీలు గుండ్ర జగ్గారావు, శీకోటి నానాజీ, ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి, తహసిల్దార్ కర్నీడి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

'క్రీడల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం'

పిఠాపురం, జనవరి 6: క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాదాన్యం ఇస్తున్నదని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. త్వరలోనే రెండుకోట్ల రూపాయిల వ్యయంతో మినీస్టేడియం నిర్మించనున్నట్లు ప్రకటించారు. పిఠాపురం పాతబస్టాండు వద్ద గల రాజీవ్‌గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహిస్తున్న పట్టణ స్థాయి క్రీడాపోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి కబడ్డీ, బాస్కెట్‌బాల్, వాలీబాల్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. కార్యక్రమాల్లో పాదగయ ఛైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, గుడా డైరెక్టరు పిల్లి రవికుమార్, మునిసిపల్ వైస్‌ఛైర్మన్ పిల్లి చిన్నా, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్‌ఛైర్మన్ రెడ్డెం భాస్కరరావు, మాజీ మునిసిపల్ ఛైర్మన్ వర్ధినీడి సుజాత, దేవరపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే వర్మ

• సినిమా గైడ్

పిఠాపురం:

అన్నపూర్ణ	ఎంసీఏ(మిడిల్‌క్లాస్ అబ్బాయి)
వెంకటేశ్వర	ఇ ఈ
శివదుర్గ	మాతంగి
శ్రీసత్యా	c/o సూర్య

ఘనంగా త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు

పిఠాపురం, జనవరి 6: పట్టణంలో సంగమేశ్వర సంగీత సమాఖ్య ఆధ్వర్యంలో త్యాగరాజస్వామి ఆరాధనోనా మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. పల్లపు వీధి రామాలయం నుంచి వేణుగోపాల స్వామి ఆలయం వరకు కళాకారులు, కళాభిమానులు త్యాగరాజస్వామి ఆరాధన చేస్తూ నగర సంకీర్తన నిర్వహించారు. త్యాగరాజస్వామి వేషధారణలో భార త్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గట్టి శ్రీకృష్ణదేవరాయ ఆకట్టుకున్నారు. నగర సంకీర్తనలో ఈయన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
అనంతరం రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో త్యాగరాజస్వామికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, విశేష పూజలు జరిపారు. పలువురు కళాకారులు త్యాగరాజ పంచరత్న కీర్తనలైన... జగదానందకారక, దుడుకుగల, సాధించెనే ఓ మనసా, కనకనరుచిరా, ఎందరో మహానుభావులు ఆలపించగా ఎల్.శివాని వీణనాదం సంగీత ప్రియుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. అర్చకుడు పి.విజయజనార్దనాచార్యులు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సంగమేశ్వర సంగీత సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు పంతం రాధేష్, ఆకొండి మధుసూదన్, వసంతా ప్రసాద్, సుబ్బరామశర్మ, వి.గాయత్రి, ఈవో సీహెచ్‌వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



రామచంద్రపురం
నియోజకవర్గం

నేటి 5కే రన్‌ను విజయవంతం చేయాలి

రామచంద్రపురం, జనవరి 6 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 6గంటలకు పట్టణంలో 5కే రన్‌ను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చిలకమర్తి శ్రీరామశర్మ తెలిపారు. స్థానిక వీఎస్ఎమ్ కళాశాల నుంచి ప్రారంభించే ఈ రన్‌ను ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ప్రారంభిస్తారని ఈకార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సంక్షిప్తంగా..

వెంకట లక్ష్మి కుటుంబ సభ్యులకు బోస్ పరామర్శ



పామర్రులో పరామర్శ చేస్తున్న ఎమ్మెల్సీ బోస్

కె.గంగవరం, జనవరి 6: పామర్రు ఎంపీటీసీ సభ్యురాలు చెలుబోయిన వెంకటలక్ష్మి లక్ష్మణరావును ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ పరామర్శించారు. లక్ష్మణరావు అన్న నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందాడు. దీనితో లక్ష్మణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి నాగేశ్వరరావు మరణానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. తన సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ వట్టికూటి సూర్యచంద్రరాజశేఖర్ పాల్గొన్నారు.

నేడు టెట్‌పై అవగాహన

రామచంద్రపురం, జనవరి 6 : స్థానిక ఆదర్శ అకాడమీలో ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు టెట్‌పై ఉచిత అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ అవకాశాన్ని బీఎడ్, డీఎడ్, పండిట్‌లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

'సీఎం పీఠం కోసం జగన్ పాకులాట'

కాజులూరు, జనవరి 6 : అక్రమార్జనే ధ్యేయంగా ముఖ్యంత్రి పీఠం కోసం వైసీపీ నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాకులాడుతున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కళా వెంకట్రావు పేర్కొన్నారు. కాజులూరులో శనివారం ఆయన మాట్లాడుతూ జగన్‌పై మండిపడ్డారు. ఇప్పటికే వేల కోట్లు ప్రజా ధనం కాజేసిన ఘటనల్లో జగన్ న్యాయస్థానాలు, పోలీసుస్టేషన్‌ల చుట్టూ వారం వారం ప్రదక్షణలు చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేసారు.

● రైతు బజార్

కూరగాయల ధరలు

ఉల్లిపాయలు-రూ.45, బంగాళాదుంపలు-రూ.15, క్యాబేజీ-రూ.20, కాలిఫ్లవర్-రూ.15, టమాటా-రూ.12, వంకాయలు-రూ.25, దొండకాయలు-రూ.30, క్యారట్-రూ.40లు, అనపకాయ-రూ.15, బెండకాయలు-రూ.40లు, అల్లం-రూ.50, పచ్చిమిర్చి-రూ.30లు.

● సినిమా గైడ్

సూర్యమ్యాక్స్-51-	2కంట్రీస్
సూర్యమ్యాక్స్-52-	ఒక్కక్షణం
రాజగోపాల్-	ఎంసీఏ
అన్నపూర్ణ-	హలో
కిషోర్-ఉన్నది	ఒక్కటేజిందగీ

ద్రాక్షారామ..

శివరంజని:	ఒక్క క్షణం
శ్రీలక్ష్మి:	ఎంసీఏ
సూర్య సినిమ్యాక్స్:	ఇన్‌సీడియస్

ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలించిన మంత్రి కళా

రామచంద్రపురం, జనవరి 6 : పట్టణంలో నూతనంగా నిర్మించిన ఆర్డీవో కార్యాలయ భవనాన్ని విద్యుత్ శాఖామంత్రి కళా వెంకట్రావు ఎమ్మెల్యే తోట త్రిమూర్తులతో కలిసి పరిశీలించారు. శనివారం నియోజకవర్గానికి వచ్చిన మంత్రి తొలుత ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు ఆయనకు కార్యాలయంలోని వీడియోకాన్ఫరెన్సు గదిని, సిబ్బంది గదులను, ఆర్డీవో గదిని, కార్యాలయ ప్రాంగణంలోని గార్డెన్ చూపించారు. అదేవిధంగా ఆర్డీవో గెస్ట్‌హౌస్‌ను మంత్రికి చూపారు. అమరావతిలో సంబంధిత శాఖలో ఈ భవనం ఫొటోలను రాష్ట్రంలోనే రోల్ మోడల్ భవనంగా ఉంచినట్లు ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. ముఖ్యమంత్రికి కూడా ఈభవనం ఎంతగానో నచ్చినట్లు మంత్రికి తెలియజేశారు. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ కార్యాలయ భవనం మంత్రిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈసందర్భంగా తోట బాబులు మంత్రిని సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో ఎన్ రాజశేఖర్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఆర్డీవో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న మంత్రి, ఎమ్మెల్యేలు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

రామచంద్రపురం, జనవరి 6 : పేదల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ వైస్‌చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ అన్నారు. శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా పురపాలకసంఘ పరిధిలోని 13, 14, 15 వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్లు గడి గోవిందు, అన్నంనీడి ఛాయారత్నం, నంబుల సరస్వతిల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. ఈసభలనుద్దేశించి నాయకులు మాట్లాడుతూ పురపాలక సంఘపరిధిలోని అన్ని వార్డులలోను రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమపథకాలు అందుతున్నాయన్నారు. కమిషనర్ శ్రీరామశర్మ మాట్లాడుతూ స్వచ్ఛ రామచంద్రపురానికి సహకరించాలని కోరారు. సమావేశంలో సీనియర్ నాయకుడు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, మార్కెట్‌కమిటీ చైర్మన్ కొమరిన వీర్రాజు, నాయకులు తోట బాబులు, కొమ్మన నాగేశ్వరరావు, పెంటపాటి శ్రీనివాస్, పోతంశెట్టి కృష్ణ, అక్కల రాగూర్, పలివెల వెంకటరమణ, పసుపులేటి సత్తిబాబు, కలిదిండి సూరిబాబు, నారపరెడ్డి బలరామ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పూర్వ విద్యార్థులు

8న పూర్వవిద్యార్థుల కలయిక

రామచంద్రపురం, జనవరి 6 : స్థానిక శ్రీకృత్తివెంటి పేర్రాజుపంతులు ఉన్నత పాఠశాలలో 1970-71లో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఈనెల 8న పాఠశాలలో సమావేశం కానున్నట్లు తెలిపారు. శనివారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో పెదపాటి నరసింహరావు, కొవ్వూరి త్రినాథరెడ్డి, అన్నంనీడి బదిరీనారాయణ, ఆయ్యల సత్యనారాయణ, బచ్చు బాపిరాజు, బొమ్మకంటి సుబ్రహ్మణ్యశర్మ, మాదవరపు రామాజీరావులు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తమ బ్యాచ్‌కు చెందిన 139మంది ఆరోజు సమావేశమై రూ.4.5లక్షలతో తామందరమూ చేపట్టిన పనులను ప్రారంభింప కోనున్నట్లు తెలిపారు. తమకు విద్యబోధించిన ఉపాధ్యాయులను ఆరోజు సత్కరించనున్నామని తెలిపారు. కార్యక్రమాలకు నాటి విద్యాలందరూ తప్పక విచ్చేయాలని వారు కోరారు.

మండల స్థాయి ఆటల పోటీ విజేతలు వీరే

ద్రాక్షారామ, జనవరి 6: రామచంద్రపురం మండల స్థాయి బాలుర ఆటల పోటీలు శనివారం ద్రాక్షారామ పీవీఆర్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగాయి. పోటీల విజేతలు వివరాలు నిర్వాహకులు ప్రకటించారు. కబడ్డీ విన్నర్స్‌గా హసన్‌బాద, రన్నర్స్‌గా ద్రాక్షారామ, ఖోఖో విన్నర్స్‌గా హసన్‌బాద, రన్నర్‌గా వెంకటాయపాలెం, వాలీబాల్ విన్నర్స్‌గా హసన్‌బాద, రన్నర్స్‌గా ద్రాక్షారామ జట్లు నిలిచాయి.100 మీటర్ల పరుగు పందెంలో జి.శివకుమార్(హసన్‌బాద) ప్రథమ, ఎన్.శివకుమార్ ద్రాక్షారామ ద్వితీయ, లాంగ్ జంప్ బి.కౌశిక్ వర్ధన్(ప్రథమ), బి.దుర్గాప్రసాద్ వెంకటాయపాలెం ద్వితీయస్థానం పొందారు. షాట్‌పుట్ విభాగంలో జి.వెంకటేష్, హసన్‌బాద(ప్రథమ), ఎ.అజయ్, ద్రాక్షారామ(ద్వితీయ), డిస్కస్‌త్రోలో ఐ.విజయ్, ఆదివారపుపేట(ప్రథమ), ఎల్.చందు, వెలంపాలెం(ద్వితీయ), హైజంప్ విభాగంలో పి.నరసింహ, హసన్‌బాద(ప్రథమ), ఎం.ప్రవీణ్, వెంకటాయపాలెం(ద్వితీయ) స్థానాలు పొందారు. ఆటల పోటీలు మండల వ్యాయామ ఉపాధ్యాయులు జి.అనురాధ, ఎన్.సత్యనారాయణ, కె.శ్రీనివాస్, ఉమ, సుజాత, నాగార్జున, వి.నాగార్జున నిర్వహించారు. ఆదివారం బాలికలకు పోటీలు జరుగుతాయని ఎంపీడీవో పీవీవీ సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు ఆని శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

విద్యుత్ రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి

కాజులూరు, జనవరి 5: రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విద్యుత్ రంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో కృషి చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి కళావెంకట్రావు పేర్కొన్నారు. కాజులూరు మండలం ఆర్యవటం, కాజులూరు గ్రామాల్లో రామచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవటంలో సుమారు రూ.22కోట్ల నిధులతో చేపట్టనున్న విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. కాజులూరులో రూ.5కోట్లతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి మంత్రి కళా వెంకట్రావు, ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా స్థానిక గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలపై మాట్లాడారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో మంత్రి గర్భిణులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజశేఖర్, ఎంపీపీ యాళ్ల కృష్ణారావు, జెడ్పీటీసీ యాళ్ల సూర్యప్రకాష్, సర్పంచ్ కోట పద్మావతి, యాళ్ల బాబు, వంగా రంగ, టీడీపీ మండల అధ్యక్షుడు కురుపూడి కొండ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పోతురాజు భీమారావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సత్తి గంగాదేవి, శ్రీరామారెడ్డి, బీసీ సంక్షేమశాఖ రిటైర్డ్ డీడీ సనపల ధనరాజు, యాళ్ల ధనరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ద్రాక్షారామ, జనవరి6: ద్రాక్షారామ జెడ్పీఉన్నత పాఠశాల విద్యార్థులకు సత్యమూర్తి ఫౌండేషన్‌చే 75మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. డిక్షనరీ, స్పోకెన్ ఇంగ్లీషు పుస్తకాలు సత్యమూర్తి ఫౌండేషన్ సభ్యులు తాడాల సత్యనారాయణ, తొగరు మూర్తి, బీ.ఎస్.రామారావులు అందజేశారు. సత్యమూర్తి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుందరి, ఉపాధ్యాయులు అడపా సత్తిరాజు, శ్రీమనారాయణ, గోవిందరాజు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

'జన్మభూమి'తో గ్రామాల్లోని సమస్యలకు పరిష్కారం : జెడ్పీటీసీ



సభలో మాట్లాడుతున్న ఏవో సత్యప్రసాద్

కె.గంగవరం, జనవరి 6 : జన్మభూమి గ్రామ సభలతో గ్రామాల్లో పరిష్కారం కాని సమస్యలు అన్నీ పరిష్కరించుకోవచ్చునని జెడ్పీటీసీ సభ్యుడు మేడిశెట్టి రవికుమార్ అన్నారు. శనివారం గుడిగళ్లలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఇదే విధంగా భట్లపాలిక, మసకపల్లి, బాలాంతరం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ పెట్టా శ్రీనివాసరావు, సర్పంచ్‌లు పండు గోవిందరాజు, పర్వతశెట్టి శ్రీనివాసరావు, దామోదర శ్రీనివాసరావు, రాయుడు గోవిందరావు, ఎంపీటీసీ సభ్యుడు రవ్వా భూషణం, ఎంపీడీవో డివిఎల్ఎన్ శాస్త్రి, తహసీల్దార్ కేజే ప్రకాష్‌బాబు, వ్యవసాయాధికారి ఎన్.సత్యప్రసాద్, ఎంఈవో ఎ.నాగరాజు జన్మభూమికమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యోగాలో శిక్షణ

రామచంద్రపురం, జనవరి 6: యోగాతో శారీరక, మానసిక వికాసం పెరుగుతుందని వీఎస్ఎమ్ కళాశాల అకడమిక్ డైరెక్టర్ ఎంఎస్ఎన్ మూర్తి అన్నారు. శనివారం స్థానిక వీఎస్ఎమ్ కళాశాలలో డిప్లమో విద్యార్థులకు యోగా శిక్షణను ప్రారంభించారు. 8రోజులపాటు యోగా గురువు శ్రీనివాస్‌చే ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులందరూ క్రమం తప్పకుండా ఈశిక్షణలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.రామచంద్రరావు, కె.బాలాజీ, జీవీవీ సత్యనారాయణ, కేవీవీ గుణ్ణేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజల కోసం చంద్రబాబు 16 గంటల కృషి

మంత్రి కళా వెంకట్రావు



ఆర్యవటంలో మాట్లాడుతున్న మంత్రి కళా వెంకట్రావు

కాజులూరు, జనవరి 6: లోటుబడ్జెట్‌లో ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రోజుకి 16గంటలు పనిచేస్తున్నారని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి కళా వెంకట్రావు పేర్కొన్నారు. కాజులూరు మండలం ఆర్యవటంలో నిర్వహించిన జన్మభూమి సభలో శనివారం పాల్గొని ఆయన మాట్లాడారు. విభజనలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు రావలసిన విద్యుత్ వాటా పూర్తి స్థాయిలో అందలేదని ఆరోపించారు. కష్టాల కడలిలో ఉన్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సమర్థవంత పాలనతో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. రామచంద్రపురం నియోజకవర్గ ఎమ్మెల్యేగా తోట త్రిమూర్తులు ఉండడం స్థానిక ప్రజలకు శుభపరిణామమని మంత్రి పేర్కొన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలనే విధంగా తోట కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

సీపీఎస్ రద్దుకోరుతూ 9న ధర్నా

రాజమహేంద్రవరం అర్బన్, జనవరి 6: పెన్షన్ సాధన సమితి ఆధ్వర్యంలో నూతన పింఛను విధానం(సీపీఎస్) రద్దు కోరుతూ ఈ నెల 9న రాజమహేంద్రవరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్నామని, ఈ ధర్నాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు పాల్గొనాలని రాజమహేంద్రవరం నగర ఎన్జీవో సంఘం అధ్యక్షుడు బీసీహెచ్ జాన్సన్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం రాజమహేంద్రవరం నగర ఎన్జీవో సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ నూతన పింఛను విధానం రద్దుచేసి పాతపింఛను విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 9న ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ ధర్నా జరుగుతుందన్నారు.

సమాచారం



వాలుతిమ్మాపురంలో అందరికీ ఇళ్లు గృహ సముదాయాలను పరిశీలిస్తున్న మంత్రి లోకేష్

ప్రతీ పేదవాడి సొంతింటి కల నెరవేరాలి : లోకేష్

పెద్దాపురం రూరల్, జనవరి 6: ప్రతీ పేదవాడి సొంతింటి కల నెరవేరాలని పంచాయతీరాజ్ శాఖామంత్రి నారా లోకేష్ అన్నారు. వాలుతిమ్మాపురంలో నిర్మిస్తున్న అం దరికీ ఇళ్లు గృహ సముదాయాలను హోం మంత్రి నిమ్మకాయాల చినరాజప్పతో కలిసి శనివారం ఆయన పరిశీలిం చారు. మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరికి గూడు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, పేదరికంలేని సమాజానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు తెలిపారు. హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా సుమారు 1728 ఇళ్ల నిర్మాణం చేపట్టామని అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తోట నరసింహం, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, మున్సిపల్ చైర్మన్ రాజ సూరిబాబు రాజు, వైస్ చైర్మన్ కొరుపూరి రాజు, ఏఎంసీ చైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి), ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బొడ్డు బంగారుబాబు, తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండంలో కొనసాగుతున్న ఎరువుల దుకాణాల బంద్

కోరుకొండ, జనవరి 6: కోరుకొండ మండల వ్యవసాయశాఖ అధికారి జీబీ కుణాకరరాజు వైఖరికి నిరసనగా కోరుకొండ మండలంలో గల ఎరువులు, పురుగు మందు దుకాణాలు బంద్ 3వ రోజు శనివారం కూడా కొనసాగింది. యూనియన్ నాయకులు అందరూ కలిసి జిల్లా వ్యవసాయశాఖ జాయింట్‌డైరెక్టర్‌కు పిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. 3వ రోజు శనివారం కోరుకొండ పరిసర గ్రామాల్లోని 17 ఎరువులు, పురుగుమందుల దుఖాణాలు బంద్‌లో భాగంగా మూసి వేసారు.ఈ కార్యక్రమంలో ఎరువుల షాపుల యజమానులు సత్యవరపు రాము, నిడమనూరి నాగేశ్వరరావు, సత్యవరపు కొండ, అడపా హరిబాబు, ఐల మునేశ్వరరావు, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.



ఎరువుల షాపులు బంద్ చేసి నిరసన తెలుపుతున్న వ్యాపారులు



గాడాల సభలో పథకాలు పంపిణీ చేస్తున్న రాజమహేంద్రవరం మార్కెట్‌కమిటీ చైర్మన్ తనకాల



ముగ్గళ్ళ గ్రామ సభలో లబ్దిదారులకు పాస్ పుస్తకాలు, రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు



బూరుగుపూడి గ్రామ సభలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ప్రజాప్రతినిధి

సమస్యల పరిష్కారానికి జన్మభూమి

▸▸ రాజమహేంద్రవరం మార్కెట్‌కమిటీ చైర్మన్ తనకాల

కోరుకొండ, జనవరి 6: ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రజల మధ్య అధికారుల సమక్షంలో చర్చించి పరిష్కరించడానికి జన్మభూమి- మాఊరు పేరిట రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నదని, రాజమహేంద్రవరం మార్కెట్‌కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు అన్నారు. 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని కోరుకొండ మండలం గాడాలలో మింగి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సభలో నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ కృషితో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టగలిగామన్నారు. ఈసందర్భంగా కొత్తరేషన్ కార్డుల కోసం 25 మంది, గృహనిర్మాణ రుణాల కోసం 29మంది, ఫించన్ల కోసం 17 మంది, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని 13 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రామంలో 5 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 12 మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. వైద్యశిబిరం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు టిఎల్ఎం జన్మభూమిలో ప్రదర్శించారు. పశువైద్య శిబిరం ఏర్పాటుచేశారు. గ్రామ సభలో నోడల్ అధికారి రియాజ్‌హుస్సేన్, అప్పలనరసారావు, ఐసీడీఎస్ వో సీతారామలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సత్యానందకుమార్, విద్యుత్ శాఖ ఏఈ చినబాబు, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

▸▸ బూరుగుపూడిలో వైద్య శిబిరాలు, సీమంతాలు

కోరుకొండ మండలం బూరుగుపూడిలో నోడల్ అధికారి తహసీల్దార్ రియాజ్‌హుస్సేన్ గ్రామసభ నిర్వహించారు. రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కంటే నాగకేశవరావు మాట్లాడారు. సమావేశంలో పలు ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న పథకాలను, సేవలను, గూర్చి వివరించారు. గ్రామంలో వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువులకు సంబంధించిన మందులు రైతులకు అందజేశారు. విద్యా, వైద్య శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాలు జన్మభూమి నోడల్ అధికార బృందం సందర్శించారు. ఐసీడీఎస్ పీవో సీతారామలక్ష్మి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు గ్రామంలోని గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. చిన్నారులకు అన్నప్రాసన్నలు చేసారు. గ్రామసభలో మింగి లక్ష్మీనారాయణ, కోరుకొండ సొసైటీ అద్యక్షుడు నాగారమేష్, పంచాయితీ కార్యదర్శి ఐ. రాజశేఖర్, జన్మభూమి కమిటీ సభ్యులు కంటే గణపతి, మూతిన శివకుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు గండి విజయ్‌కుమార్, మాతా సీతారాముడు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

▸▸ శ్రీరంగపట్నం, కోటి గ్రామసభలు

▸▸ ఆర్థిక సహాయాల అందజేత

జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా కోరుకొండ మండలంలోని శ్రీరంగపట్నం, కోటి గ్రామాలలో నోడల్ అధికారి ఈ. మహేశ్వరరావు ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి గ్రామ సభలు నిర్వహించి ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. తమకు రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, హౌసింగ్ రుణాలు మంజూరు చేయాలని పలువురు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరంగపట్నంలో ఆరుగురికి కొత్తరేషన్ కార్డులు, అందజేశారు. అదే విధంగా 272 మంది విద్యార్థులకు రూ.3లక్షల 26వేల 400 రూపాయలు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. చంద్రన్న భీమా ద్వారా 47 మందికి రూ.31లక్ష 73 వేల ఆర్థిక సహకారం అందజేశారు. అదే విధంగా కోటి గ్రామంలో 2 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. 9 మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేశారు. 106 మంది విద్యార్థులకు లక్ష 27వేల 200 రూపాయలు స్కాలర్‌షిప్‌లుగా అందజేశారు. చంద్రన్నబీమా ద్వారా 17 మందికి రూ.5లక్షల 10 వేల ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సభలలో గామ సర్పంచ్‌లు బుద్దా మంగపట్నం, పొలమాటి మంగాదేవి, ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి భద్రం, ఎంపీపీ బుద్దానూకరత్నం, బుద్దాబాపూజి, మాజీ ఎంపీపీలు బదిరెడ్డి సత్యనారాయణమూర్తి, బుద్దా వెంకటరమణమూర్తి, ఎంపీడీవో ఈ మహేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ భగవానులు, పెనకటి శివాజీ, అడపా కుమార్, పలువురు మండలస్థాయి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

▸▸ గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యానికే జన్మభూమి

▸▸ జడ్పీటీసీ రత్నం



సంపత్‌నగరం సభలో ప్రసంగిస్తున్న జడ్పీటీసీ కొల్లం రత్నం

దివాన్‌చెరువు, జనవరి 6: గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేయడమే జన్మభూమి-మా ఊరు ముఖ్యోద్దేశమని మండల జడ్పీటీసీ సభ్యుడు కొల్లం రత్నం అన్నారు. మండలంలోని జీ యర్రంపాలెం, సంపత్‌నగరం, కొండగుంటూరు, పాత తుంగపాడు గ్రామాలలో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామసభలు జరిగాయి. జీ యర్రంపాలెం, సంపత్‌నగరం గ్రామాల్లో జరిగిన సభలో జడ్పీటీసీ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత నిస్తోందని, రాష్ట్రాన్ని విజ్ఞానగనిగా తీర్చిదిద్దాలన్నదే ప్రధాన లక్ష్యమని చెప్పారు. పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు కూడా తగిన ప్రాముఖ్యత కల్పిస్తున్నట్టు చెప్పారు. పండుగ వాతావరణంలో నిర్వహించిన జీ యర్రంపాలెం గ్రామ సభలో హరిదాసులు, గంగిరెద్దుల ఆటలను ప్రదర్శించారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఈ రెండు గ్రామాల్లో 40 మందికి బాలికా శిశు సంరక్షణా పథకం బాండ్లును పంపిణీ చేశారు. నలుగురు గర్భిణులకు సీమంతం చేశారు.

మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్, కొండ గుంటూరు, పాత తుంగపాడు గ్రామాల్లో జరిగిన సభలలో మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రభుత్వం భారీగా నిధులు వ్యయపరుస్తోందన్నారు. కొండ గుంటూరులోని అంగన్‌వాడీ కేంద్రాలలోని పూర్వ ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాత తుంగపాడు గ్రామంలో కూడా మహిళలు విద్యార్థులకు వంటల పోటీలు, రంగోళీ, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తొలుత అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.



కొండ గుంటూరు గ్రామసభలో అంగన్‌వాడీ చిన్నారుల ప్రదర్శన

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి అధికారి శ్రీరామచంద్రమూర్తి గృహ నిర్మాణ శాఖ ఈఈ సోము, సర్పంచ్‌లు పొన్నాడ గౌరీశంకర్, పల్లేటి వెంకటలక్ష్మి, ఏ శ్రీవాణి, కడారి అయ్యన్న, ఎంపీటీసీలు పెమ్మనబోయిన వెంకటేష్, సప్పా రామలక్ష్మి, అమ్మిరాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కోమలి, తహసీల్దారు జీఎల్ఎస్ దేవి, ఎంపీడీవో ఈ మహేశ్వరరావు, సీడీపీవో వై సుశీలాకుమారి, ఎంఈవో జే ఝూన్సీరాణి, ఉపాధి ఇంజనీరు బాలరాజు, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ రాజు, పద్మజ, ఐసీడీఎస్ సూపర్‌వై.జర్లు వరలక్ష్మి, ఎం వరలక్ష్మి పాల్గొన్నారు.

▸▸ సమస్యల పరిష్కార వేదికలు

▸▸ నోడల్ అధికారి ఇలియాస్ రజి

సీతానగరం, జనవరి 6: జన్మభూమి గ్రామ సభలు సమస్యల పరిష్కార వేదికలుగా పనిచేస్తున్నాయని రాజానగరం నియోజకవర్గ నోడల్ అధికారి ఇలియాస్ రజి అన్నారు. శనివారం ముగ్గళ్ళ మునికూడలి గ్రామాలలో జరిగిన జన్మభూమి -మావూరు గ్రామ సభలలో ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు జన్మభూమి గ్రామ సభలలో చేసిన ఫిర్యాదులు 90 శాతం వరకు పరిష్కార మవుతున్నాయని అందుచేత అన్ని శాఖల అధికారులు మన గ్రామం వచ్చి మనమధ్యనే సభలు పెడుతున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జన్మభూమి సభలలో రైతులకు పాస్‌పుస్తకాలు, రేషన్ కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ చిట్టూరి శారద, తహసీల్దార్ కనకం చంద్రశేఖరరావు, నోడల్ అధికారి కృష్ణ, నీటి సంఘం అధ్యక్షుడు కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.



జీ యర్రంపాలెం సభలో గంగిరెద్దుల ఆట

రాజానగరం
నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 5
తూర్పుగోదావరి • ఆదివారం
7 జనవరి 2018
www.andhrajyothy.com

నేడే ఎస్టీయూ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం

దివాన్‌చెరువు, జనవరి 6: ఎస్టీయూ జిల్లా నూతన కౌన్సిల్ సమావేశం ఆదివారం రాజానగరంలో జరుగుతుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు పి సుబ్బరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ శేఖర్, రాజానగరం మండల ఎస్టీయూ అధ్యక్షుడు సీహెచ్ ప్రసాదరావు, కార్యదర్శి వైవీ సత్యనారాయణ శనివారం తెలిపారు. రాజానగరంలోని అన్నదాన సత్రంలో గొణ్యాల వెంకటేశ్వరరావు సభా ప్రాంగణంలో ఆదివారం ఉదయం 9 గంటలకు సభా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయన్నారు. ఎంపీ మురళీమోహన్, ఎమ్మెల్సీలు కే రవికిరణ్‌వర్మ, కొత్త నరసింహారెడ్డి, సోము వీర్రాజు, ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని చెప్పారు. సమావేశంలోనే నూతన కార్యవర్గ ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

సంక్షిప్తంగా..



వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

కోరుకొండ, జనవరి 6: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగాగల శ్రీభూసమేత వెంకటేశ్వరస్వామివారికి శనివారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు ఇరగవరపు రఘురామాచార్యులు ఆధ్వర్యంలో వైకానస ఆగమశాస్త్రం ప్రకారం స్వామి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి పంచామృతములు, వివిధ పండ్ల రసములతో అభిషేకము జరిగింది. అనంతరం స్వామివారికి సహస్ర తులసీ దళార్చన, అమ్మవారికి సహస్ర కుంకుమార్చన నిర్వహించారు. స్వామి ఆలయ ముఖమండపంలో విష్ణుసహస్రనామం, లలితా సహస్ర నామం, గోవిందనామాపారాయణ జరిగింది. అంతకుముందు గోదా అమ్మవారికి తిరుప్పావై పారాయణ, ప్రత్యేక సేవాకాలం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి నక్షత్ర హారతి ఇచ్చారు. సేవాకాలం, నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాదగోష్టి జరిగింది.

విద్యుదాఘాతంతో గడ్డి ట్రాక్టర్ దగ్ధం

రాజానగరం, జనవరి 6: విద్యుదాఘాతంతో మండలంలో సీతారాంపురంలో శనివారం గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. గ్రామానికి చెందిన కూరాకుల తాతారావు అనే రైతు కోరుకొండ మండలం నర్సాపురం నుంచి ఎండు గడ్డిని ట్రాక్టర్‌పై వేసుకుని తీసుకొస్తున్నారు. ఈనేపథ్యంలో సీతారాంపురం వచ్చే సరికి కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు ట్రాక్టర్‌లో గడ్డికి తగిలి మండలు వ్యాపించాయి. ఇది గమనించిన గ్రామస్థులు డ్రైవర్‌కు చెప్పడంతో ట్రాక్టర్‌ను నిలిపి భయంతో పరుగులు తీశారు. రాజమహేంద్రవరం నుంచి అగ్నిమాపక యంత్రం సహాయంతో సిబ్బంది మంటలను అదుపు చేశారు. గడ్డి పూర్తిగా దగ్ధం కాగా ట్రాక్టర్‌కు ఏవిధమైన నష్టం వాటిల్లలేదు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఎంఎంసీ డైరెక్టర్ నూనె వెంకన్న సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం వివరాలు తెలుసుకున్నారు.



మంటలను ఆర్పుతున్న అగ్ని మాపక సిబ్బంది

సారూ... జరా... చూడరాదే...

- ⏩ డ్రెయినేజ్ కన్ను గప్పేశారు..
- ⏩ జన్మభూమి కానిచ్చేశారు...
- ⏩ ముగ్గుళ్ళ గ్రామ సభలో పరిష్కారం కాని సమస్య



గ్రామ సభ స్టేజి పక్కనే మురికి కూపం



గ్రామ సభలో భోజన టేబుళ్ల పక్కనే డ్రైనేజీపైన కప్పి.. పక్కనే జరుగుతున్న గ్రామసభ



రాజమహేంద్రవరం- సీతానగరం రోడ్డును ఆనుకుని ఉన్న డ్రెయినేజ్ దుస్థితి

సీతానగరం, జనవరి 6: ఎంతో ఆర్భాటంగా ప్రారంభమైన జన్మభూమి మావూరు గ్రామసభలపై నిర్లక్ష్యపు నీడలు అలుముకుంటున్నాయి. ఆ ఒక్కరోజూ హడావుడిగా తూతూ మంత్రంగా సభలు జరిపించేస్తున్నారు. ఉపన్యాసాలలో పారిశుధ్యం గురించి అనర్గళంగా సమావేశాలలో మాట్లాడే మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు, గ్రామ స్థాయిలో పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు దీంతో డ్రైనేజీలు మురిగిపోయి, వ్యర్థాలు కుళ్లి దుర్గంధం వెదజల్లడమే కాకండా దోమల బెడద ఎక్కువగా ఉంటోం దని గ్రామస్తులు పలుమార్లు పంచాయతీ సిబ్బందికి తెలియబరిచినా పట్టించుకునే నాధుడు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

శుక్రవారం నియోజకవర్గంలోని కోరుకొండ మండలం బుచ్చింపేటలో జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించి 24 గంటలు కాకుండానే ఈ పరిస్థితి ఎదురుకావడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దంపడుంతోంది. శనివారం ముగ్గుళ్ళ గ్రామంలో ఏర్పాటుచేసిన జన్మభూమి మావూరు గ్రామ సభలు ప్రధాన సెంటర్లో ఏర్పాటుచేశారు. అయితే 'పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగిన చందాన....ఒక పక్క డ్రైనేజీ పూడుకు పోయి నిల్వ ఉన్న నీటిలో వ్యర్థాలు కుళ్లి దుర్గంధం వెదజల్లు తుంటే డ్రైనేజీ పూడిక తీత తీయించక మురుగునీరు కనపడకుండా భోజనాలు చేసే బల్లలు డ్రైనేజీలపై కప్పి కార్యక్రమానికి 'మసిబూసి... మారేడుకాయ చేసేశారు... గ్రామంలో ఏదైనా అవసరం వస్తే పంచాయతీకి చెప్పుకోవాలి, పంచాయతీలు పట్టించుకోకపోతే మండల స్థాయి అధికారికి ఫిర్యాదు చేసుకోవాలి. కాని సమస్యల పరిష్కారానికి నిర్వహించిన గ్రామసభకు వచ్చిన అధికారులే నిర్లక్ష్యంగా తూతూ మంత్రంగా కార్యక్రమాలు జరిపించుకుని వెళ్లిపోతూంటే దిక్కుతోచక మరెవరికి చెప్పుకోవాలంటూ స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

'నన్నయ' డైరీని ఆవిష్కరించిన మంత్రి గంటా

దివాన్‌చెరువు, జనవరి 6: ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ డైరీని రాష్ట్ర మానవ వనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం ఆవిష్కరించారు. విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు విశాఖలోని మంత్రి గంటా నివాసంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం డైరీని మంత్రి శ్రీనివాసరావు ఆవిష్కరించారని నన్నయ విశ్వ విద్యాలయం శనివారంవిడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొంది. అభివృద్ధి కార్యక్రమాలు, అతిథుల చిత్రాలతో రూపొందించిన ఈ డైరీలో విశ్వవిద్యాలయానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉందని వీసీ ముర్రు ముత్యాలనాయుడు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది నన్నయ విశ్వ విద్యాలయం అనేక విజయాలను సాధించిందన్నారు. గత ఏడాది అభివృద్ధికి నాంది పలికిన నన్నయ విశ్వ విద్యాలయం, ఈ ఏడాది మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



'నన్నయ' డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాసరావు



నిడిగట్లలో వికాస్ సెమినార్‌లో మాట్లాతున్న జితేంద్రనాథ్ మిశ్రా

ఔషధాల ఎంపికలో నైతికత పాటించాలి

కోరుకొండ, జనవరి 6: ఫార్మాసిస్టులు ఔషధాల ఎంపికలో నైతిక విలువలను పాటించాలని, పోర్చుగీసు భారత మాజీ రాయబారి డాక్టర్ జితేంద్రనాథ్ మిశ్రా అన్నారు. కోరుకొండ మండలం నిడిగట్ల వికాస్‌ఫార్మశీ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఒక సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా విద్యార్థులను ఉద్దేశించి మిశ్రా మాట్లాడుతూ ఫార్మాసిస్టులు నైతిక ఆలోచనలు కలిగి ఉండాలన్నారు. ఏ విద్య అభ్యసించినా చరిత్రపట్ల అవగాహన ఉంటే సమస్యలను చక్కగా పరిష్కరించవచన్నారు. 200 ఏళ్ల క్రితం భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే అత్యున్నత స్థాయిలో ఉండేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి స్థూల జాతీయోత్పత్తి 23 శాతం ఉండేదని, ప్రస్తుతం 4 శాతానికి దిగజారిందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలను తిరిగి పూర్వపు స్థాయికి తీసుకువెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి.నారాయణ, జీ.సుమలత, మహేంద్రకుమార్‌జైన్, ఎస్.మురళీధర్, డాక్టర్ కేపిఆర్ చౌదరి, ఉదయభాస్కర్, గీతాభవాని, సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సవరణ

ది. 1-1-2018 తేదిన ప్రచురింపబడిన P.V.S.K శోభనాద్రి శాస్త్రి అడ్వకేటు గారి ప్రకటనలో దస్తావేజు నెం. 4756/1965 కు బదులుగా 4765/2006 గా ప్రచురింపబడినది. కావున దస్తావేజు నెంబరును 4756/1965 గా సవరించి చదువుకోగలరు.

P.V.S.K శోభనాద్రి శాస్త్రి
అడ్వకేటు, రాజమహేంద్రవరం

విద్యార్థుల సృజనాత్మకత వెల్లివిరిస్తోంది

⏩ ఎంఈవో ఝాన్సీరాణి



కలవచర్ల పాఠశాలలో విద్యార్థులు రూపొందించిన బోధనోపకరణలు

రాజానగరం, జనవరి 6: ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలో పలు గ్రామాల్లో విద్యార్థులు రూపొందిస్తున్న బోధనోపకరణలు సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయని మండల విద్యాఖాధికారిణి జన్నవరపు ఝాన్సీరాణి శనివారం తెలిపారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రూపొందించిన బోధనోపకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. ఇప్పటి వరకు మండలంలో రాధేయపాలెం, భూపాలపట్నం, దివాన్‌చెరువు, పాలచర్ల, కలవచర్ల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రూపొందించిన బోధనోపకరణలు జన్మభూమి సదస్సుల్లో అందరిని ఆకట్టుకుంటున్నాయన్నారు. ఐఈఆర్టీ సిబ్బంది ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం తయారు చేసిన టీఎల్ఎం, పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్స్ రూపొందించిన వివిధ రకాలైన బొమ్మలు, వస్తువులను ప్రత్యేక స్టాల్స్‌లో ప్రదర్శించారన్నారు. విద్యా వికాసంలో భాగంగా మధ్యాహ్నం భోజనం పథకం, యూనిఫారాలు, ఓడీఎఫ్, డిజిటల్ తరగతి గదులు, ప్రతిభా అవార్డులు, వనం, మనం, బయోఫెన్సింగ్, బదిలీలు, ప్రమోషన్లు, బడి రుణం తీర్చుకుందాం తదితర వాటి గురించి వివరించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బోధనోపకరణలు తిలకిస్తున్న అధికారులు

రేడియో ద్వారా స్వచ్ఛ రాజమహేంద్రవరం ప్రచారం

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 4: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాజమహేంద్రవరానికి మంచి ర్యాంక్‌ను సాధించేందుకు అవగాహన కల్పిస్తున్నారు. నగర ప్రజానీకానికి సోమవారం ఎఫ్‌ఎం రేడియో ద్వారా కమిషనర్ విజయరామరాజు తమ సందేశాన్ని అందించనున్నారు. ఉదయం 9 నుంచి 11గంటల మధ్య కార్పొరేషన్ అధికారులు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

రాజమహేంద్రవరం సిటీ

నియోజకవర్గం

ఆంధ్రజ్యోతి 4

తూర్పుగోదావరి • ఆదివారం 7 జనవరి 2018

www.andhrajyothy.com

సమాచారం

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

- మేయర్(రజనీశేషసాయి): 7680987601
- డిప్యూటీ మేయర్(వి.రాంబాబు): 9866612626
- కమిషనర్(విజయరామరాజు): 9866657600
- అదనపు కమిషనర్(సత్యనారాయణ): 9866657601
- డిప్యూటీ కమిషనర్(ఎంవీడీ ఫణిరామ్): 9849908358
- సూపరింటెండెంట్ ఇంజనీర్(ఓంప్రకాష్): 9866657627
- సిటీ ప్లానర్(రామ్‌కుమార్): 9866657604
- ఎంహెచ్ఓ(ఎంవీఆర్ మూర్తి): 9440176706
- వాటర్‌వర్క్స్ డీఈ(వీరభద్రరావు): 9866657606
- శానిటరీ సూపర్‌వైజర్(నారాయణరావు): 9849908325

సినిమా గైడ్

అశోక	అమెజాన్ ఎడ్వంచర్
స్వామి	హలో
గీతా అప్సర	ఎంసీఏ
కుమారి	ఎంసీఏ
నాగదేవి	మరణశాసనం
శ్రీ శివజ్యోతి	ఇన్నీడిఎస్
రంభ	2 కంట్రీస్
ఊర్వశి	మళ్లీ రావా
మేనక	జ్యామంజి
అనూశ్రీ(సాయికృష్ణ)	ఒక్కక్షణం
సూర్యప్యాలెస్	ఒక్క క్షణం
సూర్యమినీ	జ్యామంజి
శ్యామల	మళ్లీ రావా
రాజా	గృహం

రైతుబజార్లలో కూరగాయల ధరలు

6-1-2018 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	40-00
టమాట	10-00
వంకాయలు(నలుపు)	10-00
తెల్ల వంకాయలు	10-00
దొమ్మేరు వంకాయలు	12-00
పచ్చిమిర్చి	24-00
బెండకాయలు	26-00
కాకరకాయలు	26-00
బీరకాయలు	36-00
కాలిఫ్లవర్	13-00
క్యాబేజీ	14-00
క్యారెట్	38-00
దొండకాయలు	24-00
బంగాళాదుంపలు	10-00
గోరుచిక్కుడు	22-00
దోసకాయలు	10-00
అనబకాయ	15-00
పొట్లకాయి	12-00
అరటికాయ	4-00
చిక్కుళ్లు	22-00
చేమదుంపలు	30-00
కంద	26-00
ములక్కాడ	9-00
బీట్‌రూట్	24-00
కీర దోస	16-00
బీన్స్ కాయలు	24-00
బీన్స్ గింజలు	54-00
అల్లం	34-00
క్యాప్సికమ్	38-00
బొబ్బర్లు	24-00
చిలకడదుంపలు	18-00
పెండలం	28-00
ఆకాకరకాయ	48-00
మామిడికాయ	12-00
కొత్తిమీరకట్ట	5-00
ఆకుకూరలు(కట్ట)	3-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఏజెన్సీ డీఎస్సీని తక్షణమే ప్రకటించాలి

- నగరపాలక మండలి అస్తవ్యస్తం
- జన్మభూమి కాదు ఎన్నికల ప్రచార భూమి
- బ్యాంకులు రిలయన్స్ పరం చేయడానికే ఎఫ్ఆర్‌డీఐ
- సీపీఎం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న మిడియం బాబూరావు

దేవీచౌక్(రాజమహేంద్రవరం), జనవరి 6: ఏజెన్సీకి ప్రత్యేకంగా డీఎస్సీని తక్షణమే ప్రకటించాలని సీపీఎం నాయకులు మిడియం బాబూరావు, జిల్లా కార్యదర్శి అరుణ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జిల్లా మహాసభల్లో తీసుకున్న నిర్ణయాల ను వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ చింతూరు ఏరియా ఆసుపత్రిలో 10మంది వైద్యులు ఉండా లని, కేవలం ఇద్దరు డాక్టర్లతో నెట్టుకొస్తూ క్రిటికల్ కేసు పేరుతో రంపచోడవరం అక్కడి నుంచి రాజమహేంద్రవరం ఆపై కాకినాడ తరలిస్తూ గిరిజనుల ప్రాణాలను గాలిలో కలిపేస్తున్నారని ఆరోపించారు. హెడ్ ఇంజ్యూరీ, క్రిటికల్ పేరుతో రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు పంపించి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు. ఇక్కడి ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా వృద్ధి చేయాలన్నారు. పుష్కరాల్లో ఎన్నో నిధులు తీసుకువచ్చి హడావిడి పనులు చేశారని, వాటిలో నాణ్యత ఉండటంలేదని అప్పుడే చెప్పామన్నారు. వాటి నిజ స్వరూపం ఇప్పుడు బయట పడుతుందని, గాలికి కొట్టుకుపోయే దుస్థితికి వచ్చాయన్నారు. కోట్లరూపాయల నిధులు ఏమయ్యాయో ప్రజలకు వివరించాలన్నారు. ఇందిరా సత్యనగర్‌లో పేదల గృహాలను అన్యాయంగా తొలగించారని, ప్రైవేట్ కాంట్రాక్టర్ల మేలు కోసమే అవి తొలగించరేగానీ ప్రజల కోసం కాదన్నారు. మూడేళ్లుగా కార్పొరేషన్‌లో విలీనమయ్యాయన్న గ్రామాలను గాలిలో పెట్టారన్నారు. కార్పొరేషన్ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. మేయర్, పాలకపక్షం చెరోదారిగా ఉందన్నారు. వారు కొట్టుకుంటే అది వ్యక్తిగతమని, కానీ ఆ ప్రభావం నగరాభివృద్ధిపై పడుతుందన్నారు. దానిపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మసీదులో దురదృష్టకర సంఘటన విషయంలో ఎవరినో తీసుకువచ్చి ము ద్దాయిగా చూపించారని, దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పార్టీతరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. సీఎం అఖండ గోదావరి ప్రాజెక్టు ఏమైందని ప్రశ్నించారు. జన్మభూమి ప్రచారభూమిగా మారిందన్నారు.2019లో ఎన్నికలు కాబట్టి 19లక్షల ఇళ్లు కడతామని చెబుతున్నారని, వాస్తవానికి కనీసం వందల్లో కూడా కానరావడం లేదన్నారు. ప్రజావసరాలను కాకుండా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వాగ్దానాలు చేసేస్తున్నారని స్పష్టంచేశారు. ఎఫ్ఆర్డీఐ ప్రమాదకరమైన బిల్లు అని, జాతీయ బ్యాంకులను రిలయన్స్ పరం చేయడానికే ఈబిల్లు తీసుకువస్తున్నారని చెప్పా రు. జీఎస్టీ వలన కందిపప్పు కేజీ రూ.20 అవుతుందని చెప్పారని, కానీ కొండెక్కి కూర్చుందన్నారు. ఏదీ ఒక్క రూపాయి కూడా తగ్గకుండా ప్రజలకు భారంగా పరిణమించాయన్నారు. వీటన్నింటిపై శ్వేతపత్రాలు విడుదల చేయాలన్నారు. అడ్డగోలు పరిపాలన చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. వీటన్నింటిపై జిల్లా మహాసభల్లో చర్చించామని, అవసరమైతే ప్రజాపోరాటాలకు వెనుకాడబోమని స్పష్టంచేశారు. నూతన జిల్లా కమిటీని ప్రతిపాదించారు. జిల్లా కార్యదర్శిగా టీ. అరుణ్, కార్యదర్శివర్గ సభ్యులుగా ఎస్ఎస్‌మూర్తి, టీఎస్‌ప్రకాష్, కుంజా సీతారామయ్య, మర్లపాటి నాగేశ్వరరావు, లోతా రాంబాబులను ప్రతిపాదించారని తెలిపారు.

గుండెపోటుతో కార్పొరేషన్ ఎలక్ట్రికల్ డీఈఈ మృతి


ఎలక్ట్రికల్ డీఈఈ రమణారావు (ఫైల్ ఫొటో)

రాజమహేంద్రవరి సిటీ, జనవరి6: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎలక్ట్రికల్ విభాగం డిప్యూటీ ఇంజనీర్‌గా పనిచేస్తున్న వీవీ రమణారావు (52) గుండెపోటుతో మృతి చెందారు. హైదరాబాద్ ఈఎన్‌సీ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తూ 2011లో డిప్యూటీ ఇంజనీర్‌గా పదోన్నతి పొంది కాకినాడ, ఏలూరుల్లో పనిచేసిన రమణారావు 2016 జనవరిలో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు బదిలీపై వచ్చారు. రెండేళ్లుగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. రాజమహేంద్రవరంలో శుక్రవారంరాత్రి ఆయన నివాసంలో గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మేయర్ పంతం రజనీశేషసాయి, కమిషనర్ విజయరామరాజు, నగరపాలక సంస్థ సిబ్బంది ఆయన మృతికి సంతాపాన్ని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చిరు వ్యాపారి మృతి

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6: స్థానిక మోరంపూడి సమీపంలోని సాయినగర్ మలుపువద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సాయినగర్‌కు చెందిన వాసిరెడ్డి ఫణిధర్(44) అక్కడే దుర్గమ్మతల్లి ఆలయసమీపంలో కిరాణా వ్యాపారం చేస్తుంటాడు. శుక్రవారంరాత్రి 11.30 సమయంలో షాపును క్లోజ్‌చేసి ఇంటికి నడిచివెళ్తుండగా ఫణిధర్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. అర్ధరాత్రి దాటాక స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఫణిధర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బైక్ చోరీ

స్థానిక శ్రీకేష్ హోటల్‌వద్ద పార్కు చేసిన బైక్‌ను గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోయారు. భైరవపాలేనికి చెందిన కే విఘ్నేష్ అనే యువకుడు శనివారం రాజమహేంద్రవరం వచ్చి హోటల్‌వద్ద బైక్‌ను పార్కుచేసి లోపలికి వెళ్లి వచ్చేసరికి గుర్తు తెలియని దొంగలు అపహరించుకుపోయారు. బాధితుడి ఫిర్యాదుమేరకు టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తమ సేవా సంస్థగా జియోన్


ప్రశంసాపత్రం అందుకుంటున్న జియోన్ బోర్డు మెంబరు

గోదావరిసిటీ, జనవరి 6: రాజమహేంద్రవరం జియోన్ అంధుల పాఠశాల 2017కి ఉత్తమ సేవాసంస్థగా ఎంపికైంది. ఈ మేరకు ప్రభుత్వంనుంచి ప్రశంసాపత్రం లభించింది. రాష్ట్ర ప్రభుత్వ విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో లూయిస్ 209జయంతి సందర్భంగా ఈ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి పరిటాల సునీత విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ హెచ్.అరుణ్‌కుమార్ నుంచి జియోన్ సంస్థ బోర్డుమెంబ రు ఏడీఎంఎస్ ప్రసాద్‌కి ప్రశంసాపత్రాన్ని అందించి సత్కరించా రు. ఈవివరాలను ఎంజేఎస్ రాజు తెలిపారు. కాకినాడలో విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ ఉద్యోగ మేళాలో 500మంది దరఖాస్తు చేసుకుంటే 12మందికి ఉద్యోగాలు లభించగా, 8మంది జియోన్ విద్యార్థులే కావడం విశేషమని బెన్ను తెలిపారు.

బైక్ నుంచి జారి పడి యువతికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6: రాజమహేంద్రవరం ఐఎల్‌టీడీ జంక్షన్ సమీపంలో బైక్‌నుంచి జారిపడి ఒక యువతి తీవ్రంగా గాయపడింది. బొమ్మూరు పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే చిన్ని స్వాతి అనే యువతివారి బంధువు రమణ అనే యువకుడితో బైక్‌పై ఐఎల్‌టీడీ సమీపంలో వారి ఇంటికి వెళుతుండగా ఐఎల్‌టీడీ జంక్షన్‌నుంచి హుకుంపేటవైపు వెళ్లేరోడ్డులో బైక్‌పైనుంచి ప్రమాదవశాత్తూ స్వాతి కిందపడి తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమెను స్థానికులు చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే సమాచారం



- రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. ఎక్స్‌ప్రెస్ రైళ్లు: **ప్రతిరోజు..**

✓ విశాఖ వైపు ఎక్స్‌ప్రెస్ రైళ్లు: ప్రతిరోజు

రైలునెంబరు	పేరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
12704	ఫలక్‌నామా	సికింద్రాబాద్-హౌరా	00.03
12728	గోదావరి	హైదరాబాద్-విశాఖ	01.41
17016	విశాఖ	సికింద్రాబాద్-భువనేశ్వర్	03.20
12740	గరీబ్‌రథ్	సికింద్రాబాద్-విశాఖ	04.08
12738	గౌతమి	సికింద్రాబాద్-కాకినాడ	05.39
17487	తిరుమల	తిరుపతి-విశాఖ	06.07
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	07.25
17643	సర్కార్	చెన్నై-కాకినాడ	07.27
12718	రత్నాచల్	విజయవాడ-విశాఖపట్నం	08.23
18520	ఎల్‌టీటీ	ముంబాయి-విశాఖపట్నం	08.02
12840	మెయిల్	చెన్నై-హౌరా	09.14
18464	ప్రశాంతి	బెంగళూరు-భువనేశ్వర్	09.23
12722	లింక్	హ.నిజాముద్దీన్-విశాఖ	09.34
13352	బొకారో	అలెప్పీ -ధన్‌బాద్	10.15
12864	యశ్వంత్‌పూర్‌హౌరా	యశ్వంత్‌పూర్-హౌరా	12.05
17239	సింహాద్రి	నర్సాపూర్-గుంటూరు-విశాఖ	13.20
12806	జన్మభూమి	సికింద్రాబాద్-విశాఖ	15.49
11019	కోణార్క్	ముంబాయి-భువనేశ్వర్	16.41
12842	కోరమండల్	చెన్నై-హౌరా	17.37
18646	ఈస్ట్‌కోస్ట్	హైదరాబాద్-హౌరా	19.27

✓ విశాఖవైపు పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు

- రాజమహేంద్రవరం ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి విశాఖపట్నం వైపు.. **పాసింజర్ రైళ్లు: ప్రతిరోజు**

రైలునెంబరు	నుంచి-వరకు	వెళ్లేసమయం
57271	విజయవాడ-రాయగడ	01.10
57264	నర్సాపూర్-విశాఖ	02.45
57229	మచిలీపట్నం-విశాఖ	02.45
67300	విజయవాడ-రాజమహేంద్రవరం	09.00
77237	భీమవరం-రాజమహేంద్రవరం	09.55
67295	రాజమహేంద్రవరం-విశాఖ	11.15
57225	విజయవాడ-విశాఖ	12.40
57259	భీమవరం-రాజమహేంద్రవరం	17.10
57257	తిరుపతి-కాకినాడ	18.20
57231	విజయవాడ-కాకినాడ	20.47
67261	విజయవాడ-రాజమహేంద్రవరం	21.25
77241	నర్సాపూర్-రాజమహేంద్రవరం	23.05

✓ రాజమహేంద్రవరం నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సులు



సర్వీస్ నెంబరు	మార్గం	సమయం
2781(సూపర్‌లగ్జరీ)	రాజమండ్రి-బీహెచ్ఈఎల్	రాత్రి 7:30
2827(సూపర్‌లగ్జరీ)	గోకవరం-బీహెచ్ఈఎల్	రాత్రి 8:07
2899(సూపర్‌లగ్జరీ)	తుని-జీడిమెట్ల	రాత్రి 8:14
3451(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 8:46
2893(సూపర్‌లగ్జరీ)	తుని-బీహెచ్ఈఎల్	రాత్రి 9:15
3499(సూపర్‌లగ్జరీ)	నర్సీపట్నం-బీహెచ్ఈఎల్	రాత్రి 9:30
97021(గరుడ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 9:45
3369(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 9:57
3355(అమరావతి ఏసీ)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 10:26
3377(సూపర్‌లగ్జరీ)	విశాఖ-హైదరాబాద్	రాత్రి 11:00
3357(గరుడప్లస్)	మద్దిలపాలెం-అశోక్‌నగర్	రాత్రి 11:00
3381(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-బీహెచ్ఈఎల్	రాత్రి 11:55
3373(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 12:15
3447(సూపర్‌లగ్జరీ)	మధురవాడ-హైదరాబాద్	రాత్రి 1:15

నేడు విద్యుత్‌కు అంతరాయం

కడియం, జనవరి 6: వేమగిరి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో వార్షికతనిఖీలు నిమిత్తం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12గంటలవరకు వేమగిరి, జేగురుపాడు, కడియపుసావరం, కడియం గ్రామాలకు విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని డీఈ రాజబాబు తెలిపారు.

సమాచారం

శ్రీ వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకం



గోదావరి జలాలను తీసుకువచ్చిన భక్తులు

గోదావరి సిటీ, జనవరి 6: రాజమహేంద్రవరం స్థానిక ఆర్యాపురం శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానంలోఉన్న శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వరస్వామికి శనివారం పంచామృతాభిషేకం వైభవంగా జరిగింది. భక్తులు ఊరేగింపుతో సన్నాయి వాయిద్యాలు పుష్కర ఘాట్ నుంచి 108 బిందెలతో గోదావరి జలాలను తీసుకువచ్చి ఈ అభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రతిశనివారం జరిగే అన్నదాన కార్యక్రమం దేవస్థానం ఆవరణలో నిర్వహించారు. సాయంత్రం 5.30గంటల నుంచి మహిళా భక్తులు శ్రీ వేంకటేశ్వర పారాయణం చేశారు. అనంతరం ప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యనిర్వాహణాధికారి ఆర్‌వీ చందన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

సింహాచలనగర్‌లో పట్టాలివ్వండి



ఎమ్మెల్సీ ఆదిరెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న మాసా రామ్‌జోగ్

రాజమహేంద్రవరం సిటీ, జనవరి 6: 49వ డివిజన్‌లో సింహాచలనగర్‌వాసులకు పట్టాలివ్వాలని వైసీపీ ఎస్సీ సెల్ రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ మాసా రామ్‌జోగ్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన జన్మభూమి-మా ఊరు సభలో నిరసన వ్యక్తం చేశారు. స్థానిక 49వ డివిజన్ సుబ్బారావు నగర్‌లో జన్మభూమి-మా ఊరు సభ జరుగుతుండగా సింహాచలనగర్ వాసులకు అందిరికీ ఇళ్ల పట్టాలివ్వాలని, ఇళ్లు లేని వారికి స్థలాలు కేటాయించాలని, ఇళ్ల స్థలాలను కొంతమంది అక్రమంగా అమ్మివేస్తున్న ఘటనపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకి, అర్బన్ తహసీల్దార్ రాజేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

గడ్డి ట్రాక్టర్ దగ్ధం

రాజానగరం, జనవరి 6: విద్యుదాఘాతంతో మండలంలో సీతారాంపురంలో శనివారం గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. గ్రామానికి చెందిన కూరాకుల తాతారావు అనే రైతు కోరుకొండ మండలం నర్సాపురం నుంచి ఎండు గడ్డిని ట్రాక్టర్‌పై వేసుకుని తీసుకొస్తున్నారు. ఈనేపథ్యంలో సీతారాంపురం వచ్చే సరికి కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు ట్రాక్టర్‌లో గడ్డికి తగిలి మండలు వ్యాపించాయి.

ప్రజల వద్దకే పాలన దిశగా 'జన్మభూమి'



వేమగిరి జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, జనవరి 6: ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చే విధంగా టీడీపీ ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు. శనివారం వేమగిరిలో సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. బీసీ, కాపు,ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేయడం, ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో ఇళ్ల నిర్మాణానికి రూ.లక్షా 5వేల సొమ్ములు అందజేస్తున్నారన్నారు. తెలుగుదేశం పాలనలోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని, నియోజకవర్గంలో అర్హులందరికీ ఇళ్లు ఇచ్చేలా భారీ ప్రాజెక్టుకు ప్రణాళికలు చేస్తామని తెలిపారు. పుష్కరాల్లో వంద కోట్ల నిధులకుపైగా తీసుకువచ్చి మౌలిక వసతులు, సీసీ రోడ్లు, ఆర్అండ్‌బీ రహదారులు నిర్మాణం చేపట్టి నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దామన్నారు. నియోజకవర్గంలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేశామన్నారు. మరికొంత మంది అర్హులైన వారందరికీ మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు ఎమ్మెల్యే గోరంట్ల పలు ప్రభుత్వ పథకాలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్, ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, ఎంపీటీసీలు వాసంశెట్టి నాగబాబు, అప్పారి అన్నవరం, కుంచే శశిరేఖ, అల్లంపల్లి సురేష్, దేవస్థానం చైర్మన్ ఈడుపుగంటి అబ్బాస్, ఏఎంసీ డైరెక్టర్ కాండ్రేగుల సత్తిబాబు, జన్మభూమి కమిటీ వరగోగుల రుద్రయ్య, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, ప్రత్యేకాధికారి అనంతశేఖర్, డీఎస్పీ నారాయణరావు, ప్రత్యేకాధికారి సీహెచ్ కాశీవిశ్వనాథ్‌చౌదరి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె.రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ పాలనలోనే రాష్ట్రాభివృద్ధి

ఎంపీపీ మార్గాని లక్ష్మి సత్యనారాయణ

విభజన జరిగి రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడు పాలనసాగిస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి విశేషంగా కృషి చేస్తున్నారని ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ అన్నారు. శనివారం మధ్యాహ్నం వీరవరంలో సర్పంచ్ పడమటి భాగ్యవతి అధ్యక్షతన నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. కోట్ల రూపాయలు ఆర్థికలోటు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబునాయుడు మహిళా సంఘాలకు, రైతులకు రుణ మాఫీ వర్తింప చేసి వారి పక్షాన నిలిచారన్నారు. అనువజ్ఞులైన శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి తనకున్న అపార అనుభవంతో నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి ఎంతో అభివృద్ధి పరిచారన్నారు. ప్రతీ ఒక్కరికీ సొంతింటి కల నెరవేరే విధంగా ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం క్రింద రూ.లక్షా 50వేలు సొమ్ములు అందిస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. ప్రతీ అర్హునికి ఇల్లు ఇచ్చే విధంగా ప్రతిపాదనలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చంద్రన్నసంక్రాంతి కానుకలు అందచేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పడమటి బాగ్యవతి, పడమటి పట్టాభి, ఎంపీటీసీ తోట పాప, ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు దొంతంశెట్టి వీరభద్రయ్య, మాజీ సర్పంచ్ రేమెళ్ళ సూరన్న, బత్తుల రాము, అన్నందేవుల కోదండరాముడు, రేమెళ్ళ ప్రసాదు, గోరు వీరనాగేశ్వరరావు, దొంతంశెట్టి చిన వీర్రాజు, కొత్లపల్లి లక్ష్మణరావు, సర్పంచ్‌లు గుర్రపు సత్యనారాయణ, గుత్తుల హరిప్రసాద్, ప్రత్యేకాధికారి సీహెచ్ కాశీవిశ్వనాద్ చౌదరి, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె.రత్నకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



వీరవరం జన్మభూమి కార్యక్రమంలో చంద్రన్నసంక్రాంతి కానుకలు అందచేస్తున్న దృశ్యం

గ్రామాభివృద్ధి సహకారం మరువలేనిది

సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు హరిప్రసాద్

తన నాలుగున్నరేళ్ల సర్పంచ్ పదవీ కాలంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి గ్రామాభివృద్ధికి అందించిన సహకారం ఎంతో ఉందని సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు, వేమగిరి సర్పంచ్ గుత్తుల హరిప్రసాద్ అన్నారు. శనివారం వేమగిరిలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిని, ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ దంపతులను, వైస్ ఎంపీపీ వెలుగుబంటి రఘురామ్‌ని, పంచాయతీ పాలకమండలి సభ్యులను, ప్రత్యేకాధికారి సీహెచ్ కాశీవిశ్వనాథ్‌చౌదరిని, తహసీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కె.రత్నకుమారి, మండల స్థాయిలో వివిద శాఖల అధికారులను సర్పంచ్ హరిప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే గోరంట్లను పూలకిరీటంతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, పంచాయతీ పాలకమండలి సభ్యులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

షిర్డిసాయిలో సంక్రాంతి సంబరాలు





షిర్డిసాయిలో గంగిరెద్దుల వేషధారణలో విద్యార్థులు, ముందస్తు భోగి మంట

కడియం, జనవరి 6: షిర్డిసాయి విద్యానికేతన్, డేఫ్నీ ఏసియాటిక్ స్కూల్‌లో శనివారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం అంతా పల్లెటూరి శోభను సంతరించుకుంది. చిన్నారులు వస్త్ర అలంకరణ, మనకు ఆహారాన్ని అందించే రైతన్న, రెండెడ్ల బండిపై పల్లె పడుచులు వెళ్లే దృశ్యం, డూడూ బసవన్నలు, సోది చెప్పే మహిళ, సంక్రాంతి పండుగను ఇంటిల్లపాదీ ఆనందంగా నిర్వహించుకునే సన్నివేశాలు, బోగిపళ్ళు వేయడం, బోగిమంటలు, తదితర అంశాలు ఆద్యంతం అలరించాయి. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థుల తల్లులకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేసారు. ముఖ్య అతిథిగా ధవళేశ్వరం ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తి మాట్లాడుతూ షిర్డిసాయి యాజమాన్యం మన సంస్కృతి సంప్రదాయాలను తెలియచేస్తూ ప్రతీ ఏటా సంక్రాంతి సంబరాలను ఘనంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. షిర్డిసాయి విద్యానికేతన్ కరెస్పాండెంట్ తంబాబత్తుల పాలేశ్వరరావు, చైర్మెన్ టి.శ్రీధర్, డైరెక్టర్ టి. శ్రీవిద్యలు మాట్లాడుతూ మన పండుగలు, పల్లెల సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలియ చేసేందుకు ప్రతీ ఏటా ఇలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రమణిమేడం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విచిత్ర వేషధారణలో విద్యార్థులు



సంక్రాంతి సంబరాల్లో బళ్ల పూజ

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రావిపాటికి పితృ వియోగం



కడియం, జనవరి 6: వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావుకు పితృ వియోగం కలిగింది. రామచంద్రరావు తండ్రి సత్యనారాయణప్రభు(90) శనివారం కన్నుమూశారు. పితృవియోగం పొందిన రామచంద్రరావును, ఆయన సోదరుడు వెంకటేశ్వరరావును పలువురు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, వైస్ ఎంపీపీ వెలుగుబంటి నాని, టీడీపీ నాయకులు వెలుగుబంటి ప్రసాదు, వైసీపీ నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, రౌతు సూర్యప్రకాశరావు, కందుల దుర్గేష్, వెలుగుబంటి అచ్యుతరామ్, గట్టి నర్సయ్య, ఆకుల వీర్రాజు, గిరజాల బాబు, నరాల గణపతిరావు, నక్కా రాజబాబు, విప్పర్తి ఫణి, బడుగు చిన్ని తదితరులు పరామర్శించారు. వేమగిరి నుంచి రాజమహేంద్రవరం కైలాసభూమి వరకు జరిగిన సత్యనారాయణప్రభు అంతిమయాత్రలో గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. కైలాసభూమిలో సత్యనారాయణ ప్రభు అంత్యక్రియలు నిర్వహించారు.

వోల్డేజ్ హోమ్ ప్రారంభం



వృద్ధురాలికి చీరను అందిస్తున్న ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరంసిటీ, జనవరి 6: రాజమహేంద్రవరం మల్లయ్యపేట క్వాటర్స్ గేటు సమీపంలో ఏర్పాటు చేసిన కొల్లిస్ వోల్డేజ్‌హోమ్‌ను టీడీపీ యువ నాయకుడు ఆదిరెడ్డి వాసు శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నిరాధరణకు గురైన వృద్ధులను ఆదరించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని, వోల్డేజ్ హోమ్‌ను నిర్వహించేందుకు ముందుకు వచ్చిన కేవిఆర్ నాయుడును ఆయన అభినందించారు. యువత సేవాభావంతో నడుచుకుంటే సమాజంలో మార్పు వస్తుందన్నారు. వృద్ధులకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు మళ్ళా వెంకట్రాజు, కడితి జోగారావు, మోతా పండు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా ఉద్యోగులకు సన్మానం

అంతర్వేది, జనవరి 6: సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రతి మండలానికి చెందిన ఒక మహిళా ఉద్యోగిని సన్మానిస్తున్నట్టు మండల బీసీ ఉద్యోగసంఘ అధ్యక్షుడు బీవీ రమణ తెలిపారు. డివిజన్ స్థాయిలో మండలానికి సంబంధించిన బీసీ మహిళా ఉద్యోగులలో సఖినేటిపల్లి మండలానికి చెందిన ఆశ్రమ హైస్కూల్ ఉద్యోగిని కాండ్రేగుల కనకదుర్గను సన్మానిస్తునట్టు తెలిపారు. అమలాపురంలో జరిగే ఈ నాన్మన సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఆయన కోరారు.

సంక్షిప్తం..

లక్ష చామంతి పూజ



మలికిపురం, జనవరి 6: లక్కవరం శ్రీకోదండరామస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా లక్ష చామంతితోపాటు అభిషేకాలు నిర్వహించారు. వాడపల్లి బుచ్చిబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళా హోమ్‌కు తరలింపు

రాజోలు, జనవరి 6: కొంతకాలంగా మతిస్థిమితం లేకుండా రాజోలు సాయిబాబా గుడి సమీపంలో ఉంటున్న మహిళను హోమ్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఎస్‌వీఎస్ శైలజ శనివారం తెలిపారు. రాజోలులో ఐసీడీఎస్ కార్యాలయంలో ఆమె 28 సంవత్సరాల వయస్సుగల అరుణ చిన్నపిల్లవాడితో సాయిబాబాగుడి సమీపంలో ఉంటుందని, స్త్రీ,శిశుసంక్షేమశాఖ అధికారులు ఆమెను గుంటూరులో జిల్లాలో పొన్నూరులో గల మానసిక సంక్షేమవసతి గృహంలో చేర్పించాలని ఆదేశించినట్టు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఎవరైనా ఉంటే సోమవారం సాయంత్రంలోగా ఐసీడీఎస్ కార్యాలయంలో సంప్రదించాలని శైలజ కోరారు.

'శ్రీనంద్'కు బంగారు పతకాలు

మలికిపురం, జనవరి 6: కోనసీమ చిత్రకళాపరిషత్ నిర్వహించిన పోటీల్లో మలికిపురం శ్రీనంద్ విద్యాసంస్థల విద్యార్థులు అబ్దుల్‌ఖాదర్, ముత్యాల రామగణేష్ బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ దుర్గ విద్యార్థులను అభినందించారు.

చిత్రపటం అందజేత

అంతర్వేది, జనవరి 6: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారికి శ్రీభవానీ విశ్వేశ్వరస్వామివారి దేవాలయం తరపున స్వామివారి చిత్రపటాన్ని తుంగతర్తి జిల్లా వెలుగుపల్లికి చెందిన సూర్యాపేట స్థానికులు ఆలయ అధికారులకు శనివారం అందించారు.

బీజేపీ కోర్ కమిటీ సమావేశం

అంతర్వేది: రాజోలు నియోజకవర్గ బీజేపీ కోర్ కమిటీ సమావేశం ఉయ్యూరివారి మెరకలో మండలాధ్యక్షుడు శివరామకృష్ణంరాజు ఇంటి వద్ద శనివారం జరిగింది. జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాసనగేష్ మాట్లాడుతూ ఎన్నికల నాటికి బీజేపీని ప్రతి ఇంటికీ విస్తరించే విధంగా కృషిచేయాలని చెప్పారు.

● సినిమా గైడ్

మలికిపురం:	
వెంకటనారాయణ	**ఎంసీఏ**
శంకర్	----------------
పద్మజ	**హలో**
సత్యజ్యోతి	**గృహం**
లక్కవరం:	
వేణుగోపాల	**ఎంసీఏ**

దాళ్వా సాగుకు రైతులు సిద్ధం

అంతర్వేది, జనవరి 6: సఖినేటిపల్లి మండలంలో దాళ్వాసాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ముందుగా వేసిన నారుమళ్లతో ఓ పక్క ఊడ్పులు ఊడ్చుకుంటూ మరోపక్క రైతులు వరిచేలను దుక్కుదున్నించుకుంటున్నారు. అంతర్వేది తీరప్రాంతంలో సార్వాసాగు లేక విలవిలలాడిన రైతులు ఇప్పుడు శరవేగంగా పనులు చేస్తున్నారు. సక్రమంగా సాగు నీరు అందడంలేదని, అధికారులు పట్టించుకుని పూర్తిస్థాయిలో నీరు అందించాలని అంతర్వేది గ్రామ రైతు చొప్పల బాబూరావు అధికారులను కోరుతున్నారు. అంతర్వేది స్లూయిస్‌ల ద్వారా ఉప్పునీరు వరిచేలకు చేరకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దాళ్వాసాగుకు సంబంధించిన ఎరువులను ప్రభుత్వం ద్వారా సబ్సిడీతో తమకు అందించాలని అంతర్వేది రైతులు కోరుతున్నారు.



అంతర్వేదిలో దుక్కిదున్నుతున్న వరిచేలు

టీడీపీ హయాంలోనే గ్రామాభివృద్ధి: ఎమ్మెల్యే

రాజోలు, జనవరి 6: టీడీపీ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ములికిపల్లిలో ఆర్‌అండ్‌బీ నిధులు రూ.1.44 కోట్లతో నూతనంగా నిర్మించనున్న కూనవరం-ములికిపల్లి బ్రిడ్జికి శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఎంపీపీ అనచూరి సునీత, సర్పంచ్‌లు అనచూరి రామపురుషోత్తం, కలిగితి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, కాండ్రేగుల రామకృష్ణ, ఆదినారాయణ పాల్గొన్నారు.



ములికిపల్లిలో బ్రిడ్జికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

పేదల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే గొల్లపల్లి

రాజోలు, జనవరి 6: రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో కృషిచేస్తున్నారని రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. చింతలపల్లి, కూనవరం గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు పిప్పళ్ల లక్ష్మీసత్యకనకదుర్గ, కలిగితి వెంకటేశ్వరరావుల అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్ర సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైనవారికి చేరేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జన్మభూమి కార్యక్రమాల వలన పేదలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. పేదరికం, ఆర్థిక అసమానతలు లేని సమాజమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వివరించారు. అనంతరం చంద్రన్నబీమా, పెన్షన్లు, రేషన్‌కార్డులు లబ్ధిదారులకు ఆయన అందించారు. మెరకపాలెం, ములికిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు అయినవిల్లి విజయలక్ష్మి, అనచూరి రామపురుషోత్తం అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం జరిగింది. జన్మభూమి కార్యక్రమంలో రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు విద్యాపథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల ప్రజాపరిషత్, జిల్లాప్రజాపరిషత్, ఉన్నత పాఠశాలల విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ అల్లూరి వెంకట సూర్యనారాయణ రాజు, దంతులూరి రామకృష్ణ రాజు, గోదావరి డెల్టా ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఎంపీపీ అనచూరి సునీత, ఏఎంసీ ఛైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణమూర్తి, మాజీ ఎంపీపీ పిల్లి శ్రీరామమూర్తి,మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి కట్టా సూరిబాబు, సర్పంచ్‌లు రాయుడు భాగ్యలక్ష్మి, రాయుడు రమాశంకరరావు, కాండ్రేగుల రామకృష్ణ, గ్రామ శాఖ టీడీపీ అధ్యక్షుడు సోమిశెట్టి ఆదినారాయణ, తహసీల్దార్ జి.లక్ష్మీపతి, ఎంపీడీవో ఎల్‌వీ ప్రసాద్, పాల్గొన్నారు.



గూడపల్లిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

జన్మభూమి గ్రామాలకు పండుగ

మలికిపురం: జన్మభూమి గ్రామాలకు ఒక పండుగ అని ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు అన్నారు. గూడపల్లిలో జరిగిన జన్మభూమిసభలో పాల్గొన్న ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తీరప్రాంత గ్రామాలు టీడీపీ హయాంలోనే అభివృద్ధి చెందాయన్నారు. గూడపల్లి పల్లిపాలెం, గుబ్బలపాలెం, ఇరుసుమండ గ్రామాలకు చెందిన జన్మభూమి సభల్లో సర్పంచ్‌లు సుందర కొండబాబు, కేవీవీ సత్యనారాయణ, జి.వీరలక్ష్మి, వి.అన్నపూర్ణ, ఎంపీపీ గంగాభవాని, సెంట్రల్ డెల్టా ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, ఎంపీటీసీలు కటికిరెడ్డి గోపాలకృష్ణ, వై.కృష్ణమూర్తి, బి.ఏసు, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ శేషగిరిరావు పాల్గొన్నారు.

జన్మభూమి- మా ఊరు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో మోరిపోడు, గొంది, అప్పనరామునిలంక, గుడిమూల గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎంపీడీవో త్రిశూలపాణి, తహసీల్దార్ సుధాకర్‌రాజు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. చంద్రన్న కానుకలు అందించారు. గ్రామసమస్యలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా వివిధ శాఖల అధికారులు రివ్యూ నిర్వహించారు. కొత్తగా ఇళ్లమంజూరు, పెన్షన్లు, ఇళ్లస్థలాలు కోసం పలు దరఖాస్తులు అందాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దొండపాటి అర్జునరావు, చింతా వెంకటరమణి, కె.సూర్యప్రకాశరావు, బర్రే శ్రీను, ఎంపీపీ పప్పుల లక్ష్మీసరస్వతి, జడ్పీటీసీ రావి అలేంద్రమణి, కార్యదర్శి ఎన్‌ఆర్‌కే రాజు, వీఆర్‌వో సత్యనారాయణ, ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షుడు ఆకన బాబ్జినాయుడు పాల్గొన్నారు.

మండల స్థాయి ఆటల పోటీలు



సూచనలు ఇస్తున్న అధికారి వెంకటేశ్వరరావు

అంతర్వేది, జనవరి 6: సఖినేటిపల్లి మండలస్థాయి బాలికల ఆటలపోటీలు కేశవదాసుపాలెం హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈపోటీల్లో కబడ్డీ విన్నర్స్‌గా కేశవదాసుపాలెం హైస్కూల్ విద్యార్థులు, రన్నర్స్‌గా మోరి హైస్కూల్ విద్యార్థులు నిలిచారు. వాలీబాల్‌లో అంతర్వేదికర విన్నర్స్‌గా, టేకిశెట్టిపాలెం రన్నర్స్‌గా నిలిచారు. షార్ట్‌పుట్‌లో అంతర్వేదికర మొదటిస్థానం, సఖినేటిపల్లి గీతామందిరం ద్వితీయస్థానం, కేశవదాసుపాలెం తృతీయస్థానంలో నిలిచాయి. లాంగ్‌జంప్‌లో మోరి ప్రథమ, సఖినేటిపల్లిలంక ద్వితీయ, అంతర్వేదికర తృతీయస్థానాలు పొందాయి. 100 మీటర్ల రన్నింగ్‌లో సఖినేటిపల్లి ప్రథమ, మోరి ద్వితీయ, కేశవదాసుపాలెం తృతీయస్థానాలు పొందారు. కోకోలో సఖినేటిపల్లి విద్యార్థులు గెలుపొందారని ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు.

అడ్డుకట్ట పనులు ప్రారంభం

ఆనందంలో రైతులు

అంతర్వేది, జనవరి 6: సఖినేటిపల్లి మండలంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నెవ, నేరేళ్లచేడు కాల్వల స్లూయిజ్‌ల నిర్మాణానికి అడ్డుకట్ట పనులు ప్రారంభించారు. వేల ఎకరాలు ఆనుకుని ఈరెండు మురుగుకాల్వల స్లూయిజ్‌లను నూతనంగా నిర్మించేందుకు సిద్ధం చేస్తున్న పనులపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్లూయిజ్‌ల నిర్మాణం చేపట్టడానికి కృషిచేసిన ప్రజాప్రతినిధులు, అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. స్లూయిజ్‌ల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు. అంతర్వేదిలో మూడోది రాళ్లకాల్వ స్లూయిజ్‌ల నిర్మాణం కూడా చేపడితే అంతర్వేది తీరప్రాంత వ్యవసాయభూములన్నీ సస్యశ్యామలమవుతాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే చేలనిండా ఉప్పునీరు చేరి మురుగు కూపంతో మద్దుబారిపోయాయని, ఇకనైనా రైతులు స్లూయిజ్‌ల నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నారు.

కడలిలో క్రీడాసామగ్రి అందజేత



రాజోలు, జనవరి 6: కడలి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన కాశీవిశ్వనాధం జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కంచర్ల బాబి రూ.20వేల విలువైన క్రీడాసామగ్రిని ప్రధానోపాధ్యాయుడు రాయుడు ఉదయభాస్కరరావుకు శనివారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాలకు క్రీడాసామగ్రిని అందజేసిన బాబిని ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ మట్టా శ్రీధర్, పి.సుచిత్ర, వై.సత్యనారాయణ, అడబాల ప్రసాద్, ఎ.నాగేంద్ర, రాఘవులు, జి.శ్రీనివాసరావు, కనకదుర్గ, శ్రీలక్ష్మి, దుర్గామాధవి పాల్గొన్నారు.

చిన్నారి అఖిల్‌కు ఆర్థికసాయం



అంతర్వేది, జనవరి 6: గొంది గ్రామంలో 6వ తరగతి చదువుతున్న ముత్యాల అఖిల్ కుటుంబానికి గొంది గ్రామస్తులు రూ.7,500 ఆర్థిక సాయం అందించారు. అఖిల్ నాన్నమ్మ, తాతయ్య వద్ద జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల అఖిల్ తాతయ్య మరణించడంతో కుటుంబ భారమంతా నాన్నమ్మ పెన్షన్ డబ్బులమీదే ఆధారపడి జీవిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన గ్రామయువకులు రూ.7,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యెనుముల సతీష్, ముత్యాల నాగేశ్వరరావు, బళ్ల చరణ్, ముత్యాల సతీష్, యెనుముల రవి, మణి, ప్రసాద్ పాల్గొన్నారు.

యువజనోత్సవాల్లో 'సత్యదేవా' విద్యార్థుల ప్రతిభ

అన్నవరం, జనవరి 6: జాతీయసేవా పథకం యువజనోత్సవాల సాంస్కృతిక కార్యక్రమాల్లో జరిగిన గ్రూప్ డ్యాన్స్ పోటీల్లో అన్నవరం సత్యదేవా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం దక్కించుకున్నారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దాసరి త్రిమూర్తులు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ మూర్తి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఆర్ వెంకటరమణ ఇతర అధ్యాపకులు అభినందించారు.



సంక్షిప్తంగా

నేడు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో అహోరాత్ర శ్రీరామరక్ష పారాయణ

• 650 వారాలు పూర్తిచేసుకున్న పారాయణ బృందం

అన్నవరం, జనవరి 6: అన్నవరం దేవస్థానంలో పనిచేస్తున్న పలువురు అర్చకులు వ్రతపురోహితులు ఒక బృందంగా ఏర్పడి చేపడుతున్న శ్రీరామరక్షస్తోత్ర పారాయణ 650 వారాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పురస్క రించుకుని నేడు సుబ్రహ్మణ్యేశ్వర ఆలయంలో అహోరాత్ర శ్రీరామరక్షస్తోత్ర పారాయణ నిర్వహిస్తున్నట్లు బృంద సభ్యులు తెలిపారు. నేడు ఉదయం 5గంటలకు సంకల్పం విఘ్నేశ్వ రపూజ, పుణ్యాహవచనం అనంతరం 6గంట లకు అహోరాత్ర పారాయణ ప్రారంభమవు తుందన్నారు. 24 గంటలపాటు సీతారా మనామ జపంతో ఈపారాయణ నిర్వారా మంగా జరగనుంది. ఈసందర్భంగా సీతారా ముల విగ్రహా లకు పంచామృతాభిషేకములు, సహస్ర నామకుంకుమార్చన, ఊరేగింపు, కోలాటం తదితర కార్యక్రమాలు చేపట్టను న్నట్లు సభ్యులు పేర్కొన్నారు. ఎటువంటి ద్రవ్యము ఆశించకుండా వారం వారం ఒక్కో ఇంటికి వెళ్ళి ఈ బృందం శ్రీరామరక్ష పారాయణ చేపడుతున్నారు. 10ఏళ్లక్రితం అన్నవరం సాక్షి గణపతి ఆలయంలో ప్రారంభించిన ఈకార్యక్రమం నిర్విరామంగా జరుగుతుంది. హిందూ ధర్మప్రచారంలో ఇదీ ఒక భాగంగా దేవస్థానం వైదిక బృందంలో కొందరు సభ్యులుగా దీనిని చేపడుతుండడం విశేషం.

• కూరగాయల ధరలు

ఉల్లి	30-40
అల్లం	45
బంగాళాదుంప	15
వంకాయలు	24
బెండకాయ	40
బీరకాయ	40
దొండకాయ	30
కాకరకాయ	40
చిక్కుళ్లు	40
బొబ్బర్లు	40
గోరుచిక్కుళ్లు	60
దోస	20
క్యారెట్	60
బీట్‌రూట్	60
కంద	30
చేమ	40
క్యాబేజి	40
టమాటా	30
అనబ (ఒకటి)	20
అరటి (ఒకటి)	5
మిర్చి	32
క్యాప్సికమ్	80

• సినిమా గైడ్

తుని:

శ్రీరామ	---
వీర్రాజు	2కంట్రీస్
శ్రీనివాస	ఎంసీఏ

పాయకరావుపేట:

గౌతమ్	2కంట్రీస్
చిత్రమందిర్	
సాయిమహల్	హలో
సూర్యమహల్	ఒక్కక్షణం
శ్రీ శ్రీలక్ష్మి	ఎంసీఏ

ముమ్మరంగా వరి నూర్పులు

కోటనందూరు, జనవరి 6: ఖరీఫ్ సీజన్ పూర్తి కావడంతో రైతులు వరి పంట నూర్పులపై పడ్డారు. మండలంలో వరి పంట మొత్తం అంతా ఒకేసారి రావడంతో కూలీలు దొరకక నానా తంటాలు పడుతున్నారు. ఒకవైపు వాతావరణంలో మార్పులు వస్తున్నడంతో రైతులు ముమ్మరంగా నూర్పులు నూరుస్తున్నారు. మండలంలోని కోటనందూరు, కాకరాపల్లి, జగన్నాథపురం, అల్లిపూడి, కేఈ చిన్నయ్యపాలెం, ఎస్ఆర్‌పేట, భీమవరపుకోట, ఇండుగపల్లి, బిళ్లనందూరు, బొద్దవరం గ్రామంలో ముమ్మరంగా నూర్పులు నూరుస్తున్నారు. దీంతో కూలీలు దొరకక రైతులు నానా తంటాలు పడే పరిస్థితి నెలకొంది. ఒకవైపు సంక్రాంతి పండుగ సీజన్ మొదలు కావడంతో ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నారు. కూలీలు దొరకక నానా తంటాలు పడేపరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఇంకా ఉపాధి పనులు మొదలు కాకపోవడంతో కొంతమేర ఇబ్బందులు నుంచి గట్టెక్కామని రైతులంటున్నారు.



కోటనందూరులో వరి పంట నూర్చుతున్న దృశ్యం

సత్యదేవుడికి జన్మనక్షత్ర పూజలు



ఆయుష్షహోమ పూర్ణాహుతిలో పాల్గొన్న ఈవో దంపతులు

అన్నవరం, జనవరి 6: రత్నగిరివాసుడైన సత్యదేవుని జన్మనక్షత్రం మఖ సందర్భంగా శనివారం స్వామివారి ఆలయంలో మూలవరులకు పంచామృతాభిషేకములు విశేష అర్చనలు జరిగాయి. వేకువ జామున రెండు గంటలకు స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అభ్యంగన స్నానమాచరింపచేశారు. అనంతరం పంచామృతాలతో మూలవరులకు అభిషేకం నిర్వహించారు. నూతన పట్టువస్త్రధారణ గావించారు. ఈసందర్భంగా ప్రధానాలయాన్ని వివిధ సుగంధ భరిత పుష్పమాలికలతో సర్వాంగ సుందరంగా అలంకరింపచేశారు. ఉదయం 11గంటలకు దర్బారు మండపంలో ఆయుష్షహోమ పూర్ణాహుతి శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానార్చకులు గాడేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో వ్రతపురోహిత ముఖ్యులు ముత్యసత్యనారాయణ, చక్రపిళ్ళ ప్రసాద్‌శర్మ తదితరులు నిర్వహించారు.కార్యక్రమంలో ఈవో జితేంద్ర దంపతులు ఏఈవో వైఎస్వార్‌మూర్తి, సూపరింటెండెంట్ బలువు సత్యశ్రీనివాస్ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ పోల్నాటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'రైతు సొసైటీలను బలపర్చండి'

కోటనందూరు, జనవరి 6: రైతు సొసైటీలను మరింత బలోపేతం చేయడానికి రైతులు కృషి చేయాలని డీపీఎం శ్రీనివాస్ అన్నారు. శనివారం కోటనందూరులో వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను ప్రోత్సాహించే లక్ష్యంతో రైతు సొసైటీలు ఏర్పాటు చేసిందన్నారు. ఈసొసైటీల ద్వారా రైతులకు కావలసిన ఎరువులు, పురుగు మందులు, మొక్కలు వంటివి అందిస్తున్నారన్నారు. రైతులందరూ వీటిని సొసైటీల ద్వారా సద్వినియోగపర్చు కోవాలన్నారు. అలాగే మండలంలో 104 గ్రూపులు ద్వారా 1300 మంది సభ్యులు ఉన్నారన్నారు. సొసైటీని అభివృద్ధి పర్చేందుకు రూ16లక్షల ఉన్నాయన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌డీసీసీ దేవుడుబాబు, వీరబాబు, ఇ.రమణమూర్తి, జి.వెంకటేష్, ఇ. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కోటనందూరులో రైతు సమావేశం

'బడి రుణం తీర్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత'



కేవీ మల్లవరంలో డిజిటల్ క్లాసును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాబాబు

కోటనందూరు, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్ఎంపీపీ గాడి రాజబాబు అన్నారు. మండలంలోని కేవీ మల్లవరం, యూపీ స్కూల్లో ఎన్ఆర్‌ఐ లెక్కల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుని, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గంలోని పాఠశాలలకు ఎన్ఆర్‌ఐ లెక్కల వెంకటేశ్వరరావు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. బడిరుణం తీర్చుకొనేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా డిజిటల్ పాఠాలు బోధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వెంకటేశ్వరరావు తల్లిదండ్రులనైనా సన్యాసినా యుడు, సుబ్బలక్ష్మీ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గాడి శైలజ, తెలుగుయువత అధ్యక్షుడు లెక్కల భాస్కరరావు, పల్లి నాగేశ్వరరావు, గుడివాడ రాజు, వై. సత్యవరహాలబాబు, హెచ్ఎం మాతిరెడ్డి ఎర్రాపాత్రుడు, గుడివాడ నానాజీ పాల్గొన్నారు.

'కనీస వేతనం ఇప్పించండి'



కోటనందూరు, జనవరి 6: కార్మికులకు కనీస వేతనం కల్పించే వరకు పోరాటం చేస్తామని ఆల్ ఇండియా సీఐటీయూ నాయకురాలు బేబిరాణి, అన్నారు. శనివారం కోటనందూరులో కార్మికులతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనం ఇవ్వకుండా నిరుగారుస్తుం దన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులు మధ్యాహ్న భోజన నిర్వాహ కులకు తగిన భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 23న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహిస్తామన్నారు. విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ సభ్యులు వైదనలక్ష్మి, షేక్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యం



కోటనందూరు, జనవరి 6: పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యమని సీనియర్ సూపర్‌వైజర్ జి.శ్రీనుబాబు అన్నారు. శనివారం మండలంలోని ఎల్‌డీ పేట, కేఈఎస్ కొత్తూరు, తిమ్మరాజుపేట గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకుని రైతులకు బోనస్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచే ఉద్దేశ్యంతో విశాఖ డెయిరీ సబ్సిడీ రుణాలను ప్రతి రైతు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు. రైతులకోసం రూ.లక్షలు బోనస్‌ను పంపిణీ చేశారన్నారు. అలాగే అన్ని డెయిరీల కంటే విశాఖ డెయిరీ రైతులకు ఆర్థికంగా చేయూత నిస్తుందన్నారు. ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దేశం నేత పెనుముచ్చు ఆనందరావు, చింతల మల్లేశ్వరరావు, పి.నానాజీ, బర్ల కృష్ణమూర్తి, కీర్తి కాశీవిశ్వేశ్వరరావు, వాసం వెంకటరమణ, డైరీ డాక్టర్ జి.దేవుడు తదితరులు పాల్గొన్నారు.

ఘంటశాల వెంకట్‌కు ఉత్తమ సేవా పురస్కారం



అన్నవరం,జనవరి 6: జిల్లా యువజన సంక్షేమశాఖ (సెట్రాజ్) యువజన మహోత్సవాలు 2018లో భాగంగా వివిధ రంగాల్లో వారికి అందించే ఉత్తమ సేవా పురస్కారం సత్యదేవా జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఘంటశాల వెంకట్‌ను వరించింది. ఈమేరకు కాకినాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సెట్రాజ్ అసిస్టెంట్ డైరెక్టర్ పీవీ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఎన్ఎస్ఎస్ విభాగంలో చేసే సేవలకు నన్నయ్య యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ముత్యాల నాయుడు ఆయనను ఎంపిక చేశారు. ఈసందర్భంగా వెంకట్‌ను కళాశాల ప్రిన్సిపాల్ దొంకాడగిరి ఇతర అధ్యాపకులు ఆయనకు అభినందించారు.

మెట్టసీమ

తుని, తుని రూరల్, తొండంగి రూరల్, అర్బన్, అన్నవరం, కోటనందూరు

ఆంధ్రజ్యోతి 5

తూర్పుగోదావరి • ఆదివారం
7 జనవరి 2018

www.andhrajyothy.com

ఘనంగా గోదాదేవి శ్రీనివాస కల్యాణం

తుని, జనవరి 6: హేమసాయిరామ్ అన్నపూర్ణ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం గోదాదేవి, శ్రీనివాస కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా సైకిల్ స్వామి ఆధ్వర్యంలో గోదాదేవికి సామూహిక అభిషేకం చేశారు. అలాగే స్వామి అమ్మవార్ల కల్యాణం వేదపండితుల మంత్రోచ్ఛరణతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని భక్తులంత తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ కుక్కడపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



సమాచారం

14 నుంచి 16వరకు వాలీబాల్ పోటీలు

తొండంగి అర్బన్: ఈనెల 14నుంచి 16వరకు తుని నియోజవర్గ పరిధిలో వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు యనమల ఫౌండేషను కోశాధికారి యనమల నాగేశ్వరరావు తెలిపారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏవీ నగరం గ్రామంలో ఏర్పాటు చేయనున్న పోటీలకు కేవలం తుని నియోజకవర్గానికి చెందిన క్రీడాకారులే అర్హులన్నారు. ప్రథమ బహుమతిగా 15వేలు, ద్వితీయ బహుమతిగా 10వేలు, తృతీయ బహుమతిగా రూ.5వేల నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు చిరునామా ధృవీకరణ పత్రం, 12వ తేదీలోపు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. అదేరోజు డ్రా తీస్తామన్నారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోటీలు జరుగుతాయన్నారు. ఉదయం పాల్గొనే క్రీడాకారులకు భోజనవసతి, సాయంత్రం పాల్గొనే వారికి అల్పాహారం ఏర్పాటు చేయనున్నామన్నారు. బహుమతులను రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి యనమల రామకృష్ణుడు అందజేస్తారన్నారు.

సంక్రాంతికి హైదరాబాద్ నుంచి తునికి ప్రత్యేక బస్సులు



తుని, జనవరి 6: సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్ నుంచి తునికి వచ్చే ప్రయాణికులకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ వి.సుధాకరన్ తెలిపారు. ఈనెలలో హైదరాబాద్‌లో బస్సుల్లో 10, 11,12,13 తేదీల్లో బయల్దేరతాయన్నారు. 10న 2బస్సులు, 11న 4బస్సులు, 12న 6బస్సులు, 13న 3బస్సులు బయల్దేరతాయన్నారు. అలాగే ఈబస్సులు కాకుండా ప్రయాణికులు రద్దీగా ఉన్నట్లయితే మరిన్ని బస్సులు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

అన్నవరం రైల్వేస్టేషనులో నూతనంగా క్యాంటీన్ సేవలు

తొండంగి అర్బన్, జనవరి 6: అన్నవరం రైల్వేస్టేషనులో నూతనంగా క్యాంటీన్ సేవలు ప్రారంభమయ్యాయి. దాదాపు ఏడాది కాలంగా స్టేషను ప్రాంగణంలో క్యాంటీన్ సేవలందక సత్యదేవుని దర్శనానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో క్యాంటీన్ సేవలకు ప్రాధాన్యమేర్పడింది. ఎట్టకేలకు రైల్వేశాఖ క్యాంటీన్‌కు అనుమతించడంతో గుత్తేదారులు క్యాంటీన్‌ను ఏర్పాటు చేశారు. దీన్ని అన్నవరం ట్రస్టుబోర్డు సభ్యులు యడ్ల బేతాళుడు ప్రారంభించారు. కార్యక్రమంలో చీకట్ల చక్రరావు, కామిరెడ్డి సింహాద్రి, కోట్ని నాగేశ్వర రావు, గాది వెంకటగిరి, బంటుపల్లి అన్వేష్, మురాలశెట్టి సత్యనారాయణ, దూలం బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు పథకాలు అందించేందుకు జన్మభూమి దోహదం

● మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

తుని: ప్రతీ సంక్షేమ పథకం అర్హులైన పేదలకు సక్రమంగా అందేందుకు జన్మభూమి మా ఊరు దోహదపడుతుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ అన్నారు. స్థానిక 19,20, 21,22,23 వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో శనివారం ఆయన హాజరై మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నందున పనిచేసే ప్రభుత్వానికి అందరూ సహకారం అందించాలన్నారు. కార్యక్రమానికి ముందుగా జన్మభూమి ప్రతిజ్ఞను అధికారులు, కౌన్సిలర్లతో సామూహికంగా నిర్వహించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రసంగాన్ని ప్రజల సౌకర్యార్థం గ్రామ సభలో చదివి వినిపించారు. అనంతరం పలు శాఖల అధికారులు వారు చేపట్టిన పనులను ప్రజలకు ఉపయోగపడే పథకాలను వివరించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎ.వెంకట్రావు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.



జన్మభూమిలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ

సీఎం పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

ముమ్మిడివరం, జనవరి 6: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముమ్మిడివరం మండలం సీహెచ్‌గున్నేపల్లి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, జేసీ-2 జె.రాధాకృష్ణమూర్తి శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. చంద్రబాబునాయుడు కాకినాడ పర్యటన అనంతరం ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లి గ్రామంలోని ఓఎన్జీసీ సైటుకు మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారన్నారు. అక్కడినుంచి నేరుగా సభా ప్రాంగణానికి వెళ్తారని, సభా ప్రాంగణానికి వెళ్లే దారిలో డీఆర్‌డీఏకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని, స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సీమంతాలు, ముఖ్యమంత్రి తిలకించి అక్కడనుంచి సత్తెమ్మతల్లి అమ్మవారిని దర్శించుకుంటారన్నారు.

'జన్మభూమి'లో అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు



సాంస్కృతిక ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

